fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 | Issue 5 | మే 2025

తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో,
వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. రోమా 8:29

# పరిశుద్ధత




Hyssop Flowers



# ప్రథమ పంక్తి

## మీ తివాచీ కింద ఏముంది?

ప్రతీ క్రైస్తవుని యొక్క అతి ముఖ్య లక్ష్యం- అనుదినం పరిశుద్ధ జీవితం జీవిస్తూ క్రీస్తు వలె మరింతగా మారుతూ ఉండటమే. హొరేషియస్ బోనార్ గారు, పరిశుద్ధత- "వ్యక్తిలోని ప్రతి అవయవానికీ విస్తరిస్తుంది, ఉనికినంతటినీ నింపుతుంది, జీవనమంతటికీ విస్తరిస్తుంది, మనం ఏమైయున్నామో దానినంతటినీ ప్రభావితం చేస్తుంది, అలాగే మనం ఏం చేస్తామో, ఏం ఆలోచిస్తామో, ఏం మాట్లాడతామో, ఏం ప్రణాళీకరిస్తామో, చిన్నదో-పెద్దదో, బహిర్గతంగానో-అంతర్గతంగానో, అనుకూలంగానో-ప్రతికూలంగానో, మనం ప్రేమించే వాటిని-ద్వేషించే వాటిని, మన బాధలు-సంతోషాలు, మన ఆహ్లాదాలు-మనోరంజకాలు, మన వ్యాపారాలు, మన స్నేహాలు, మన బంధాలు, మన మౌనం, మన మాట, మనం చదివే వాటిని-వ్రాసే వాటిని, మనం బయటికి వెళ్తున్నా-వస్తున్నా, మన సంపూర్ణ మానవీయతలో, మన ఆత్మలోని ప్రతీ కదలికలోనూ, ప్రాణంలోనూ, శరీరంలోనూ విస్తరించి ఉంటుంది" అని అన్నారు.

ఒకనాటి బలమైన వృక్షం అనుకోకుండా విరిగిపడటం, లోపల నుండి చెదలు దానిని తిని వేయడాన్ని బహిరంగపరుస్తుంది. ఆ వృక్షం బయటికి ఎంతో దృఢంగా కనబడుతున్నప్పటికీ సమయం గడిచే కొద్ది చెదలు తిని వేయడం కారణంగా లోపల అంతా డొల్లమయమైపోయింది. మన ఆత్మీయ జీవితాలకు ఇది ఒక శక్తివంతమైన ఉపమానంగా పనిచేస్తుంది. ఆత్మీయంగా మనం బలవంతులుగా కనబడవచ్చు, అయితే ఆత్మీయ పరాన్న జీవులు అనే కనబడని పాపాలు మనల్ని క్రమంగా బలహీనుల్ని చేస్తాయి. దేవుని పిల్లలమైన మనం, పరిశుద్ధంగా మరియు ప్రత్యేకంగా ఉంటూ ఆయన ఉద్దేశ్యాలు నెరవేర్చడానికి పిలవబడ్డాం. అయితే మనం రహస్యంగా మనలోని పాతస్వభావాన్ని దాచుకుంటూ ఉంటాం. అది ఆత్మీయ నాశనానికి మనల్ని తీసుకువెళుతుందని తెలిసి కూడా దాన్నే పట్టుకుని వేలాడుతుంటాం. తరచుగా మనం మన పాత జీవితానికి చెందిన అవశేషాలను అంటిపెట్టుకొని ఉంటూ, అరకొర విశ్వాస జీవితాన్ని జీవిస్తూ ఉంటాం. మనం దేవునితో- "నా జీవితం మొత్తాన్ని నీవు కలిగి ఉండవచ్చు కానీ, ఈ చిన్న విషయాన్ని మాత్రం వదిలేయ్" అని అంటూ ఉంటాం. మనం వాటిని చూసీ చూడనట్లు వదిలేయకూడదు! ఎందుకంటే, మనం వాటిని క్రీస్తు వెలుగులో బహిరంగపరిచి ఒప్పుకోనంతవరకూ అవి మనల్ని ఎన్నడూ విడిచిపోవు. ఆ చిన్న చిన్న విషయాలను విస్మరించడం వలన, అవి మనల్ని సజీవంగా తినేస్తూ మనల్ని డొల్ల విశ్వాసంలోకి మెల్లగా నడిపించి, మన ఆత్మీయ మృతికి ముద్ర వేస్తాయి. మనందరి హృదయాల్లో పరిశుద్ధాత్మ దేవుడు చేయవలసిన క్రియలు ఇంకా కొన్ని ఉన్నాయి!! మనం ఇంకా వదలని, వదిలించుకోలేని పాత జీవితపు తాలూకు చిన్నచిన్న అంశాలు మనందరిలో ఉండే ఉంటాయి. అయితే ఈ విషయం బయటి వారికి తెలియదు. బయటకు చూడ్డానికి మనందరం ఆత్మీయ ఆరోగ్యాన్ని కలిగి బలంగానే కనపడతాం, అయితే లోలోపల దృఢ ఆత్మీయ జీవితం జీవించడానికి పెనుగులాడుతూ, ఆ చిన్న విషయాల్ని మన ఆత్మీయ తివాచీల కిందకు ఊడ్చి వేస్తూ ఉంటాం. అయితే పరిశుద్ధతకై మనల్ని మనం సంపూర్ణంగా సమర్పించుకోవాల్సి ఉంటుంది. దాచివేస్తూ, పెనుగులాడే అనేక విషయాల్ని చూసీ చూడనట్లు వదిలేసినప్పుడు, ఆత్మీయ పుచ్చు ఏర్పడుతుంది.

దీన్ని నివారించడానికి రెండు విషయాలు తప్పనిసరిగా జరగాలి:

1. పాపాన్ని బహిరంగపరచటం - దేవుని సన్నిధిలో పాపాన్ని సంపూర్ణంగా ఒప్పుకోవాలి. అంటే దేనినీ దాచక సమస్తాన్నీ వెలుగులోనికి తీసుకురావాలి అన్నమాట. నిజమైన ఆత్మీయ పరిపక్వత, మన లోతైన పాపాల్ని గుర్తించి వాటిని ఒప్పుకున్నప్పుడు మాత్రమే ప్రారంభమవుతుంది.

2. సంపూర్ణ సమర్పణ: ఒకసారి దేవుని ముందు సమస్త పాపాల్ని బహిరంగపరుచుకున్నప్పుడు, వాటిని క్రీస్తుకు అప్పగించి సంపూర్ణంగా వదిలేయాలి. సంపూర్ణ సమర్పణ జరిగినప్పుడే వృద్ధి, సంపూర్ణ పునర్నవీకరణలు సాధ్యపడతాయి.

ఆ మహా వృక్షం అలా కూలిపోవలసిన అవసరం లేదు, అలాగే మన ఆత్మీయ జీవితం కూడా. ఎప్పుడైతే మనం మన శోధనల పోరాటాలను బహిరంగపరచి సంపూర్ణంగా సమర్పించుకుంటామో, అప్పుడు స్వస్థత ప్రారంభమవుతుంది, తద్వారా క్రీస్తు మూర్తిమత్వంలోనికి ఎదగగలుగుతాం. వ్యక్తిగతంగా విజయాలు సాధించనప్పుడు బహిరంగ విజయాలూ సాధ్యపడవు - శ్రీ జాన్ శామ్యూల్ అధ్యక్షులు ఎఫ్ఎంపిబి.

వ్యక్తిగత జీవితంలో విజయాలు సాధిస్తూ, ఇతరులను సైతం విజయ పరంపరలోనికి నడుపుదాం.

**- మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము. 2 కొరింథీ 7:1

దేవుని పరిశుద్ధతను అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే మనం మన పాప అగాధాన్ని అర్థం చేసుకోగలం.
- బిల్లీ గ్రాహం.

అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండ ఎవడును ప్రభువును చూడడు.
హెబ్రీ 12:14

పరిశుద్ధత అంటే , యేసుని ప్రేమించి నీకు ఏది ఇష్టమైతే అది చేయడం కాదు. పరిశుద్ధత అంటే, దేవుని ప్రేమించి ఆయనకు ఇష్టమైంది చేయడం.
- సి. వాగ్నర్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur, Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



ప్రధాన కార్యదర్శి కలం నుండి

ప్రియ ప్రార్థన భాగస్వాములారా

కొద్దికాలం క్రితం, నా వ్యక్తిగత శ్రమల ధ్యాన సమయంలో లూకా 19:31 లోని - "ఇది ప్రభువునకు కావలసియున్నది" అనే వాక్యభాగం నన్ను ఎంతో లోతుగా స్పృశించింది. గ్రామంలోకి వెళ్లండి, అక్కడ ఒక గాడిద పిల్ల కనబడుతుంది, దానిని విప్పండి, ఎవరైనా అడిగితే "ఇది ప్రభువుకు కావలసి ఉంది", అనే నాలుగు పదాలు చెప్పండి అన్నదే క్లుప్తంగా ఈ సంఘటన. ఈ నాలుగు పదాలు నా హృదయంలో నిరంతరం ప్రతిధ్వనించసాగాయి. వాక్యంలోని కొన్ని భాగాలు ఉరుము వంటి శక్తి గలవి, మరికొన్ని గుసగుసలాడుతున్నట్లుగా ఉంటాయి. మనం అనుమతిస్తే, ఈ రెండూ మనల్ని ఎంతో మార్చివేస్తాయి. దేవుడు తన కార్యాల్ని బలవంతంగానో లేక వైభవోపేతంగానో చేయరు గానీ, మన దీనత్వం, సంపూర్ణ విధేయత ద్వారా మాత్రమే చేస్తారనే విషయాన్ని ఈ సంఘటన మనకు గుర్తు చేస్తుంది. సృష్టికర్తయైన దేవుడు అతి సాధారణ ప్రజల్ని, అతి సాధారణ వనరుల్ని, మహోన్నత కార్యాలు చేయడానికై దీనత్వంతో పిలవడాన్ని ఇక్కడ మనం గమనించగలం. ఆయన వద్ద కొరత ఉంది కాబట్టి మన భాగస్వామాన్ని ఆయన కోరుకోవడం లేదు. మన అవసరత ఏమాత్రం లేని ఆయన వద్ద పరిచర్య చేయటం ఎంత గొప్ప పరిశుద్ధ ఆధిక్యతయో కదా! తన అసాధారణ మిషన్ పరిచర్యలో అతి సాధారణ వ్యక్తులమైన మనల్ని, అతి సాధారణ వనరుల వినిమయం ద్వారా తన అసాధారణ మిషన్‌లో భాగస్వామ్యులను చేస్తున్నారు.

**అందుబాటులో ఉండడం యొక్క శక్తి:** యెరూషలేములోనికి యేసుని తీసుకెళ్లడానికి ఉపయోగించబడిన గాడిదపిల్ల, దాని శక్తి సామర్థ్యాల వలన ఎన్నుకోబడలేదు. అందుకు అది సిద్ధపరచబడలేదు మరియు శుభ్రపరచబడలేదు. అది అంతకుముందు ఎప్పుడూ ఎవర్నీ తనపై ఎక్కించుకోలేదు - సరళంగా చెప్పాలంటే అది అందుబాటులో ఉంది. శతాబ్దాల నాటి పాత ప్రవచనమైన జెకర్యా 9:9 ని నెరవేరుస్తూ, రాజుల రాజు ఆ గాడిద పిల్లని ఎక్కి యెరూషలేములోనికి ప్రవేశించాడు, తద్వారా దేవుని రక్షణ ప్రణాళికలోని చివరి అంకంలోనికి ప్రవేశించాడు. పేరు తెలియని దాని యజమాని దాన్ని సమర్పించాడు, దేవుడు ఆ చిన్న విధేయతా సమర్పణని ఉపయోగించుకుని, రక్షణ ప్రణాళికని మరియు ప్రవచన నెరవేర్పుకీ దాన్ని వినియోగించుకున్నారు.

**మిషన్‌ల సారం కూడా ఇదే:** సాధారణ ప్రజలు తమ వద్ద ఉన్న వాటిని దేవునికి సమర్పిస్తే, దేవుడు అసాధారణ కార్యాలు చేస్తారు. ఒకసారి చరిత్రలోకి చూస్తే, మిషనరీలు-మిషన్ భాగస్వామ్యులు చేసిన ఇదే క్రియ మనకు చరిత్ర అంతటిలో ప్రతిధ్వనిస్తూ కనపడుతుంది. దేవుడు సుసంపూర్ణత కోసం ఎదురుచూస్తూ ఉండడు, ఆయన సంపూర్ణ సమర్పణను కోరుకుంటాడు. సన్నద్ధులై ఉన్న వారిని ఆయన పిలవడు, ఆయనే సన్నద్ధం చేస్తాడు. మీ దగ్గర ఉన్న గాడిద పిల్ల ఏమైయున్నది- నీ సమయమా, నీ తలాంతులా, నీ పిలుపా లేక కేవలం నీ లభ్యతయా? అది ఏమైనప్పటికీ, "ఇది ప్రభువుకు కావలసియున్నది" అనే మృదువైన ప్రభు పిలుపును విను.

**లోతైన సమర్పణా పిలుపు:** దేవునికి నీ శక్తి సామర్థ్యాల అవసరత లేదు, ఆయన వద్ద అది ఎంతో ఉంది. ఆయనకు నీ బలహీనత కావాలి, అది ఆయన వద్ద లేదు" అని చార్లెస్ స్పర్జన్ గారు అన్నారు. దేవుడు అత్యంత ప్రావీణ్యత గల వారిని, విద్యాధికులను లేక గొప్ప వనరులు గల వారిని కోరుకోవడం లేదు కానీ, "దేవా, నా వద్ద ఉన్న వాటిని నీకు ఇస్తున్నాను. అది బలవంతంగా కాదు, నీ మీద ప్రేమతో" అంటూ, సంపూర్ణంగా లోబడే వారిని కోరుకుంటున్నారు. నేటి భారతదేశ మిషను పరిచర్యలో ఇటువంటి లోబడే హృదయం కలవారి అవసరత ఎంతో ఉంది. వ్యూహరచనలు, వనరులు అవసరమే కానీ అవి విధేయత-ప్రేమలపై ఆధారపడి ఉండాలి. గాడిద పిల్ల యజమానికి తమ క్రియ తరతరాలు పాటు గుర్తుండిపోతుంది అనే ఆలోచన లేదు. అయితే ఈ విషయాన్ని పరలోకం గుర్తుంచుకుంది. నీ సమర్పణ ఎంత చిన్నదైనప్పటికీ, అది క్రీస్తు పేరు కూడా తెలియని అనేక ప్రదేశాల్లోకి దేవుని ఉనికిని తీసుకు వెళ్ళగలదు. కాబట్టి

మరింతగా ప్రార్థిద్దాం,మరింతగా ఇద్దాం. మన వద్ద ఏదీ దాచుకోక ఆయన్ని మరింతగా సేవిద్దాం. మన చేతుల్లో దేవుడు ఏమి పెట్టినా, దాన్ని స్వచ్ఛందంగా ఆయనకి సమర్పిద్దాం. ఎందుకంటే, దేవునికి అది కావాలి, దాని ప్రభావాన్ని పరలోకం తప్పక బహిరంగపరుస్తుంది.

**పావన మైలురాయి:** కృపా గడియ: దేవుని కృపలో, 2025 ఏప్రిల్ 1వ తారీఖున చెన్నై, వెపరీ లోని ఇమ్మానుయేల్ మెథడిస్ట్ చర్చి నందు ఎఫ్ఎంపిబి నూతన ప్రధాన కార్యదర్శి గారి ప్రతిష్టాపనా కూడిక నిర్వహించబడింది. ఇది ఒక వేడుకగా కంటే మిన్నగా – ఆత్మీయ ఐశ్వర్యం, చారిత్రిక ఘటన, ఐక్యతకు చిహ్నరూపకతల సంఘటనగా నిలిచింది. సువార్త చేరని భారతీయులకు సువార్త అందించే మిషనులో భాగస్వాములైన నాయకులు, సహభాగస్వాములు, మిషనరీలందరూ ఒకేచోట చేరి, తమ ఐక్య దర్శనాన్ని చాటి చూపారు. వివిధ డినామినేషన్‌ల నుండి వచ్చిన- అనుభవజ్ఞ సంఘ నాయకులు, మిషను పెద్దలు, భాగస్వాములు మరియు ప్రతినిధుల రాక మమ్మల్ని ఎంతో సంతోషపరిచింది. మీ ప్రార్థన, హాజరు, పాలుపంపులను బట్టి మీకూ మరియు తమ వేదిక, అతిథి సత్కారాలతో సహాయ సహకారాలు అందించిన ఇమ్మాన్యుయల్ మెథడిస్ట్ చర్చి వారికి మా హృదయపూర్వక వందనాలు తెలియజేస్తున్నాం.

**ఆజ్ఞాపూర్వక ఆత్మ నడిపింపు:** ఈ కూడిక, ప్రార్థనాపూర్వక ప్రవచనాలు- లోతైన దేవుని నడిపింపులతో కలిపి నిర్వహించబడింది. నాయకత్వ దండాన్ని పొందుకున్న నేను, పదోన్నతి తూర్పు పడమరలు లేక ఉత్తర దక్షిణాల నుండి రాదు గానీ ఎక్కించువాడు దించువాడును-యైన దేవుని వద్ద నుండి మాత్రమే వస్తుందని తెలి-యజేయబడ్డాను (కీర్తన 75:6-7). ఆయన హస్తమే నియమిస్తుంది, సన్నద్ధం చేస్తుంది, నిలిపి ఉంచుతుంది. ఎందుకంటే ఇది అంతం కాదు, సరికొత్త ఆరంభం. లోతైన విశ్వాస్యత, బలమైన భాగస్వామ్యం, సామూహిక దర్శనాలు కలిగి నేటికీ సువార్త వినని వారికి దాన్ని అందించుటకై మనం ముందుకుసాగి వెళుతున్నాం. అందుకు కారణం, కోతెంతో విస్తారంగా ఉంది, మన ప్రభువు అన్నిటికంటే అందరికంటే సమర్థుడు.

**గోధుమ గింజ:** హృదయ వేదనతో మన ప్రియ మిషనరీ శ్రీమతి జయంతి కార్తికేయన్ (42) యొక్క గంభీర అంతిమ యాత్రలో పాల్గొనే ఆధిక్యత నాకు కలిగింది. హర్యాణా మిషను క్షేత్రంలో, మోటార్ సైకిల్ పై రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం జరగడం వలన సహెూ. శ్రీమతి జయంతి కార్తికేయన్ గారు మృతి చెందారు అని తెలియజేయడానికి ఎంతో చింతిస్తున్నాం. ఆమె ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన దైవ సేవకురాలు మరియు ఎంతో ప్రేమ దయలతో అసంఖ్యాకుల జీవితాలను స్పృశించి ఎఫ్ఎంపిబి కుటుంబంలో మా-యని గుర్తులా మిగిలిపోయారు. 2025 ఏప్రిల్ 16వ తారీఖున రతీయ చర్చిలు ప్రార్థన కూడిక నిర్వహించిన తర్వాత ఫతేహాబాద్ క్రైస్తవ సమాధి తోటలో భూస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ప్రార్థనా కూడికకు తోటి విశ్వాసులు, మిషనరీలు, పాస్టర్లు హాజరై ఆమె పరిచర్యని గౌరవిస్తూ, ఆమెకు అంజలి ఘటించారు. దు:ఖ సాగరంలో మునిగి ఉన్న ఆమె భర్త శ్రీ కార్తికేయన్ గారికి, వారి కుమార్తెలైన ఇవాంజిలిన్ (21) జాస్మిన్ (19)లకు మా హృదయపూర్వక సంతాపాన్ని ప్రకటిస్తున్నాం. సోదరి జయంతిగారి సేవలను ప్రస్తుతిస్తూ, అనేక సవాళ్లతో నిండిన మిషను ఫీల్డ్‌లలో పరిచర్య చేస్తున్న మన మిషనరీల భద్రత కాపుదల కోసం ప్రార్థనా యోధులు, సహకారాలు అందరూ దయతో ప్రార్థిస్తూ ఉండాలని కోరుతున్నాం.

**ఆత్మ నడిపింపుతో సమావేశం – నూతన కార్యాలయ సిబ్బంది పరిచయ కూడిక:** 2025 ఏప్రిల్ 6వ తారీఖున పలాయం కొట్టై లో ఉన్న స్నేహాలయాలో, నూతన కార్యాలయ సిబ్బంది పరిచయ కూడిక నిర్వహించబడింది. ఈ ప్రార్థనా కూడికకి దక్షిణ తమిళనాడులోని వివిధ ప్రాంతాల నుండి ఐక్యంగా, సామూహిక ఐక్య ఉద్దేశంతో విచ్చేసిన 300 మంది నా-యకులు, దాతలు, ప్రార్థనా భాగస్వాములను బట్టి దేవుని స్తుతిస్తున్నాం. మంచి ప్రణాళిక, అతిథి సత్కారాలకై దీక్షతో పని చేసిన నాయకులకు వందనాలు తెలియజేస్తున్నాం, వీరి శ్రమను బట్టియే అక్కడ అర్థవంతమైన సహవాసం, శక్తివంతమైన ప్రార్థనలకు అవకాశం లభించింది. మన అధ్యక్షులైన శ్రీ జాన్ శామ్యూల్ గారు, ఉపాధ్యక్షులైన శ్రీ శ్యామ్ పొన్నయ్య గారు, కోశాధికారి శ్రీ సి ఏ నెల్సన్ ఎల్ గారు, నూతన ప్రధాన కార్యదర్శినైన నేను ఎఫ్ఎంపిబి యొక్క నవీనీకరించబడిన దర్శనం, లోతైన విశ్వాసం, విశాలమైన దయాళుత్వం మరియు సరికొత్త నిబద్ధతలతో సువార్త చేరని వారికి సువార్త అందించాలని ఈ కూడికలో ఉద్దేశించాం. ప్రోత్సాహం, ప్రేరణ, పున సమర్పణలతో కూడిన దైవపిలుపుకు సమయంగా ఇది నిలిచింది.

**చర్చి- మిషనుల బంధాలు, భాగస్వామ్యాలు:** 2025 ఏప్రిల్ 5వ తారీఖున తిరునల్వేలి సి.ఎస్.ఐ డయోసిస్

బిషప్ గారైన ఘన రెవ బర్నబాస్ గారు, మమ్మల్ని ఎంతో సాదరంగా ఆహ్వానించి, మాతో సమావేశాన్ని కలిగి ఉన్నారు. దేవుని గొప్ప ఆజ్ఞయైన సువార్తకు విధే-యత చూపుతూ ఎఫ్ఎంపిబి వంటి మిషను సంస్థలు-చర్చిలు సమ్మేళితంగా ఎలా పరిచర్య చేయగలవో గుర్తు చేసుకుంటూ ముందుకు సాగిన పవిత్ర క్షణాలుగా ఈ సమావేశం మిగిలిపోయింది.

సంఘం ఎల్లప్పుడూ మిషనులకు గర్భాశయంగా ఉంటూ, దేవుని ఆజ్ఞ ప్రకారం విశ్వాస్యతతో ఆత్మీయ పంటను కోస్తున్న వారికి అవసరమైన పోషణను అందిస్తూ ఉంది. దైవరాజ్య విస్తరణని మరింతగా చేసే ఉద్దేశంతో సంఘాలు-మిషన్లు కలిసి సమిష్టి ప్రార్థనలు, యవ్వనస్తులకు ప్రేరణ-ను, నాయకత్వ శిక్షణను ఇస్తూ మిషను స్పృహని కలిగి , సువార్త కై క్రొంగొత్త ప్రదేశాలను కలిసి అన్వేషించాలి. దేవుని విమోచనా కార్యంలో ప్రతీ విశ్వాసి, ప్రతీ సంఘం చురుకుగా భాగస్వామ్యం కలిగి ఉండేందుకై మన సరి కొత్త సామూహిక నిబద్ధతను అందరితో పంచుకుంటూ ఉంటాం. ఇటువంటి ప్రోత్సాహక విధివిధానాలతో మనం ముందుకు అడుగులు వేస్తూ ఉండగా, మీ నిరంతర ప్రార్థనలను కొనసాగించగలరు. ఈ సరికొత్త భాగస్వామ్యాలు, దేవుని మహిమార్థం ఫలించును గాక!

**మిషనరీలకై బాకా సునాద పిలుపు:** పల్లెటూర్ల నుండి పట్టణాల వరకూ భారతదేశంలో అత్యవసర మార్పుకై అవసరత ఉంది. అది మామూలు మార్పు కాదు, క్రీస్తు వెల ఎగుకైన మార్పు. దేవుని ప్రేమను, సత్యాన్ని మోసుకుంటూ ఎవ్వరు వెళ్ళగలరు? అన్నదే స్పష్టమైన మిషను పిలుపు. మిషనులకైన ఈ పిలుపు సుదూరం నుండి ధ్వనిస్తున్న ప్రతిధ్వని కాదు. అది భూ హృదయాంతరాలలో నుండి వస్తున్న దైవిక ఆజ్ఞాపిలుపు. సౌఖ్యాలకంటే విధేయతకు, భద్రత కంటే బలియాగానికి - సరే, అని చెప్తూ తల వంచే నవీన తరాన్ని దేవుడు లేపుకుంటున్నారు. సువార్తకై జీవించే- ఉపాధ్యాయుల, సువార్తికుల, నర్సుల, పాస్టర్ల, ప్రార్థనా యోధుల, అనుదిన విశ్వాసుల అవసరత మనకు ఎంతో ఉంది! అలా వెళ్లేందుకు నీవు సిద్ధంగా ఉన్నావా? నీ కుటుంబంలో నుండి, నీ సంఘంలో నుండి, నీ వీధిలో నుండి, నీ గ్రామంలో నుండి ఎవరినైనా పంపడానికి నీవు సిద్ధంగా ఉన్నావా?

**ఉపాధ్యాయులుగా పరిచర్య చేయడానికై పిలుపు:** గుజరాత్‌లోని చాప్డాలో ఉన్న అనేక తెగల గ్రామాలలోనూ, జార్ఖండ్ లోని పందేణిలోనూ ఉన్న మిషను పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల జీవితాల్లో విద్య ద్వారా నిరీక్షణను తీసుకురావడానికి ఉపాధ్యాయుల అవసరం ఉంది. ఈ పాఠశాలలో విద్యకు మించినవైన- గౌరవ మర్యాదలు, కలల సాకారత, చిన్నారులు ఎదుర్కొంటున్న సాంఘిక ఆర్థిక అసమానతల తీసివేత వంటి వాటిని అందిస్తాయి. అవి పొందేందుకు ఈ చిరు జీవితాలకు కేవలం విద్యను మాత్రమే కాక సేవా హృదయం కలిగిన క్రైస్తవ ఉపాధ్యా-యులు, శిక్షకుడు నిర్దేశకుల అవసరత ఎంతో ఉంది. ఇది కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదు, ఇది చిన్నారుల శక్తిసామర్థ్యాలను బలపరుస్తూ వారికి ప్రేరణ, ఉద్ధరణ కలిగించే దైవ సేవా పరిచర్య. ఇందుకై తక్షణ అవసరత ఎంతో ఉంది! ఈ పిలుపుకు నీవు ప్రతిస్పందిస్తావా?


**ప్రార్థనకై పిలుపు:** నిర్వహించబోతున్న మిషను సమావేశాలు: ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో సువార్త అందించే కీల క మాసాల తరుణంలో, రాష్ట్ర మరియు ప్రాదేశిక మిషన్ల ప్రార్థనా సమావేశాలను కలిగి ఉండబోతున్నాం.

ఈ సమావేశాలు కేవలం ప్రార్థనా కార్యక్రమాలు కావు. ఇవి ఆత్మ నడిపింపుతో కూడిన ఆరాధన, మొబిలైజేషన్, దర్శన తరణాలు. వీటి ద్వారా అనేకుల జీవితాలు రూపాంతరం చెందుటకు, మిషనరీలు లేచుటకు, పట్టుదలతో కూడిన మీ హృదయపూర్వక ప్రార్థనలను ఆశిస్తున్నాం. ఈ కూడికల ను మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకుంటూ దేవుని గొప్ప కార్యాలకై విశ్వాసంతో ఎదురుచూద్దాం.

**కార్యనిర్వాహక కమిటీ వారి సమావేశం:** 2025 మే 3,4 తారీకులలో కార్యనిర్వాహక కమిటీ వారి ప్రార్థనా సదస్సుకై ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ప్రణాళిక, నిర్ణయాత్మక సమయాన్ని కలిగి ఉండవలసిన ఈ సదస్సుల కొరకు మీ ఎడతెగని ప్రార్థనలు, పాలు పంపుల ను కోరుతున్నాం.

మీ నిరంతర భాగస్వామ్యాన్ని బట్టి మీకు వందనాలు తెలియజేస్తున్నాను. మీ ప్రార్థనలు ఇతర సహాయ సహకారాలు దైవరాజ్య విస్తరణకై మమ్మల్ని బలోపేతం చేస్తున్నాయి. దేవుడు మన ముందు నడుస్తున్నారనీ, శ్రేష్టమైన ఫలాలు ఇంకా రావలసి ఉన్నవనే విశ్వాసంతో కలసి ముందుకు కొనసాగుదాం.

ప్రభు సేవా విధేయుడు



**విజయ్ ప్రసన్న ఐజక్**



# మరింత పరిశుద్ధంగా

**నేను పరిశుద్ధుడైయున్న ప్రకారముగా మీరును పరిశుద్ధులై యుండుడి. - 1 పేతురు 1:16**

ఎర్మైన్ అనే చిన్న జంతువు, కేవలం 4-7 సంవత్సరాల వరకు జీవిస్తుంది. ఈ తెల్లని జీవి 13 నుండి 29 సెంటీమీటర్ల పొడవు వరకు పెరిగి, సుమారు 300 గ్రాముల బరువు ఉంటుంది. పూర్వ కాలంలో ఎర్మైన్ స్వచ్ఛతకు చిహ్నంగా పరిగణించబడేది. దీని తెల్లని రోమభరిత చర్మం కోసం దీనిని వేటాడతారు. వేటగాళ్లు దీన్ని చంపి పట్టుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఇది తన స్వచ్ఛమైన తెల్లని ఉన్ని, మైలు పడకడానికి ముందే చావడానికై సిద్ధమవుతుంది. దేవుని స్వరూపంలో సృష్టించబడిన మనం, ఏవిధమ్మైన పరిశుద్ధ జీవితం జీవించాలో గుర్తుంచుకునేందుకు, ఈ శక్తివంతమైన పవిత్ర ఆత్మ సమర్పణా ఉపమానాన్ని పరిగణలోకి తీసుకోవాలి.

## పరిశుద్ధత అంటే ఏమిటి?

పరిశుద్ధత అంటే వేరు పరచుకోవడం - ఈ లోక పాప క్రియలకు దూరంగా మన జీవితాన్ని ఉంచుకోవడం. నిబంధనా మందసంలో ఉంచబడిన వస్తువులన్నీ సాధారణంగా ఉపయోగించేవే, అయితే వాటిని వేరు చేసి మందసంలో ఉంచిన్నప్పుడు అవి పవిత్రం, పరిశుద్ధం అయ్యాయి ( హెబ్రీ 9:4 ). హెబ్రీ 12:14, "పరిశుద్ధత లేకుండా ప్రభువును చూడలేము" అని మనకి జ్ఞాపకం చేస్తుంది. పరిశుద్ధత, దేవుని గుణలక్షణం; యేసుక్రీస్తు మాటలు ద్వారా వాటిని బయలుపరిచారు. క్రీస్తు నందు విశ్వాసం ఉంచి, పాపాలను ఒప్పుకుని ఆయన రక్తం ద్వారా పాపక్షమాపణ పొందినప్పుడే ఈ లోకంలో ఆయనకు సాక్షులుగా, ఆయన పరిశుద్ధతకు అనుకూలంగా, ఆయన స్వరూపంలోనికి మారేవారిగా ఉండటానికై మనం పిలవబడ్డాం.

## పరిశుద్ధత ఎందుకు అవసరం?

పరిశుద్ధత మన జీవితంలోని ప్రతి భాగాన్నీ- మన దుస్తులను ( నిర్గమ 40:13-15) కళ్ళను (యోబు 31:1; మత్తయి 5: 28) మాటలను, ఆలోచనలను (కీర్తనలు 66:18) మన యెదుట ఉన్న స్త్రీ, పురుషులను (1 కొరింథీ 3: 17, 6:19; 1 పేతురు 1: 14; రోమా 6:19, 12:1) తప్పక స్పృశించాలి. అన్ని విషయాలలోనూ పరిశుద్ధతను కలిగి ఉంటూ మాదిరిగా జీవించడానికే మనం పిలవబడ్డాం. యోహాను 8:36లో యేసు - "కుమారుడు స్వతంత్రులుగా చేసినప్పుడు మీరు నిజముగా స్వతంత్రులై ఉందురు" అని అన్నారు. దైవ కృప వలన మనం పాపం నుండి స్వతంత్రులమయ్యాం, పరిశుద్ధ జీవితం జీవించడానికి పవిత్రపరచబడ్డాం.

## పరిశుద్ధతలో ఎదగడం ఎలా?

"ప్రార్థించడం నేర్చుకున్న వ్యక్తి పరిశుద్ధ జీవితం జీవించడానికి అవసరమైన రహస్య అనుభవాన్ని తెలుసుకుని ఉంటాడు" అని విలియం షా అన్నారు. యేసు ఒంటరిగాను (మత్తయి 1:35) ఇతరులతో కలిసి ఉన్నప్పుడు (లూకా 21-36) లాజరు సమాధి వద్ద (యోహాను 11:41- 44), అన్ని పరిస్థితుల్లోనూ మాదిరి గల ప్రార్థనా జీవితాన్ని కలిగి ఉన్నారు.

పరిశుద్ధ జీవితం జీవించడానికి వ్యక్తిగత, కుటుంబ లేక బృంద ప్రార్థనా జీవితం ఎంతో కీలకమైంది. దేవుని పిల్లలకు అది శ్వాసయై ఉంటుంది. ప్రార్థన లోతైన పరిశుద్ధతను ఇస్తుంది, దేవుని హృదయాన్ని కూడా కదిలిస్తుంది. "తరచుగా ప్రార్థించు, ప్రార్థన మీ ఆత్మకు కేడెముగాను, దేవునికి సజీవయాగం గాను సాతానుకు చెంపపెట్టు గాను ఉంటుంది" అని జాన్ బన్యన్ గారు అన్నారు. లేఖనాల్లోని యోధులైన మోషే, నెహెమ్యా, ఎస్తేరుల వలె మనం కూడా ప్రార్థన ద్వారా కష్టాలను అధిగమించగలం. రాజస్థాన్ రాష్ట్రంలోని వికాస్ అనే వ్యక్తి యొక్క భార్య ఎడతెగని ప్రార్థన ద్వారా, అతని క్రొవ్వి వాచిన గుండె, కాలేయాలకు స్వస్థత లభించింది. ఆమె కన్నీళ్లు దేవుని కదిలించడం, జాన్ వాన్స్ చెప్పిన- "కళ్ళల్లో కన్నీరు లేకపోతే హృదయంలో సప్తవర్ణాలను చూడలేం" అన్న వాక్యాన్ని గుర్తుకు తెస్తుంది.

ఉదయం- రాత్రి, మన వ్యక్తిగత- కుటుంబ జీవితాల్లో ప్రార్థనా సమయాన్ని పెంచుకుంటూ ఉన్నప్పుడు మాత్రమే మనం విజయాల్ని అనుభవించగలం.

## పరిశుద్ధతలో ఎదగడం కొరకు దేవుని వాక్యంలో నిలిచి ఉందాం:

"నాయందు మీరును, మీ యందు నా మాటలను నిలిచి యుండిన యెడల మీకేది ఇష్టమో అడుగుడి అది మీకు

అనుగ్రహింపబడును" (యోహాను 15:7). సాతానుతో తర్కించేందుకు (లూకా 2:46), శోధనను అధిగమించేందుకు (మత్తయి 4:4,7:10 ) యేసు సైతం లేఖనాలపై ఆధారపడ్డాడు. తద్వారా మనం కూడా లేఖనాలను చదవడానికి, పఠించటానికి, ధ్యానించడానికి ప్రోత్సహింపబడుతున్నాం ( కీర్తన 119:7-11).

విచారకరమైన సంగతి ఏమిటంటే, అనేకులు వాక్య శక్తిని అశ్రద్ధ చేస్తారు. లేఖనాలు జీవితాన్ని మార్చుతాయి. నేను భక్తి శ్రద్ధలు గల హైందవ కుటుంబంలో జన్మించాను. అయితే 18 సంవత్సరాల వయస్సులో అనగా 1984లో మా తండ్రిగారి ప్రేరణతో క్రొత్త నిబంధనను చదవడం ప్రారంభించాను. కేవలం 3 నెలల సమయంలోనే నేను దాన్ని 6 సార్లు చదివాను. దేవుడు, వాక్యం ద్వారా నాతో మాట్లాడినప్పుడు యేసుక్రీస్తుని అంగీకరించి బాప్తిస్మం పొంది ఆయనను అనుసరించడం మొదలుపెట్టాను. గత 41 సంవత్సరాల పాటు నేను దేవుని బిడ్డ వలె జీవిస్తూ, 33 సంవత్సరాలు సంపూర్ణ కాల మిషనరీగా ప్రభువు పరిచర్య చేస్తున్నాను.

జ్ఞానాన్ని పెంపొందించడం కోసం మనకు బైబిల్ ఇవ్వబడలేదు గానీ, మన జీవితాలు మార్పు చెందడం కోసం అది ఇవ్వబడింది" అని, డిఎల్ మూడీ గారు అన్నారు.

### దేవుని పిల్లల సహవాసంలో ఎదగడం:

యోహాను 15:12 లో, యేసు తాను మనల్ని త్యాగభరితంగా, షరతులరహితంగా ప్రేమించినట్లు మనం కూడా ఇతరులను ప్రేమించడానికి మనల్ని పిలిచాడు, అని తెలియజేశారు. గుజరాత్ రాష్ట్రంలోని అంబాబని గ్రామంలో క్రొత్తగా యేసును అంగీకరించిన కుటుంబాన్ని ఆ గ్రామ పెద్ద సామూహిక బావిని వినియోగించకుండా నిషేధం విధించాడు. అయితే రంజిత్, దర్శన ప్రకారంగా తన స్థలంలో ఒక బావిని తవ్వుకున్నాడు. ఊర్లోని బావి ఎండిపోయినప్పుడు, వారు తమను వ్యతిరేకించిన వారికి సైతం ఉచితంగా నీటిని పంచడానికి ఇష్టపడ్డారు. ఈ ప్రేమా క్రియ ఆ గ్రామస్థుల హృదయాన్ని మెత్తపరిచింది, తద్వారా 40మంది క్రీస్తు చెంతకై చేరారు. వీరి వలే మనం కూడా మన క్రియల ద్వారా క్రీస్తు ప్రేమను ప్రదర్శించాలి.

### పరిశుద్ధతా ఫలాలు ఫలించేందుకు ఓర్పు అవసరం:

నిరంతరం నిలిచి ఉండే ఫలాలు ఫలించేందుకు( యోహాను 15:16) ఆత్మ ఫలాలు ఫలించేందుకు ( గలతీ 5: 22-23) యేసు మనల్ని ఎంచుకున్నారు. తన జీవితం అంతటిలో ఇటువంటి గొప్ప గుణలక్షణాలను ప్రదర్శించిన యోసేపు మనకు అతిశక్తివంతమైన ఉదాహరణ (ఆది 37:50.)

ఫలాలు ఫలించాలంటే మనం యేసు అనే తీగకు తప్పక జత చేర్చబడి ఉండాలి. అప్పుడు ఆయన మనల్ని పవిత్రీకరిస్తారు, తన మహిమార్థం జీవించేలా పరిశుద్ధపరుస్తారు. క్రీస్తుకు జత చేయబడి జీవితమంటే - క్రీస్తు సువార్తను అందరితో పంచుకోవడం, ప్రార్థనా బృందాలను ఏర్పరచడం, ఎఫ్ఎంపిబి పరిచర్య గురించి అందరికీ తెలియజేయటం, వ్యాధిగ్రస్తులను సందర్శించటం, మనం పని చేసే ప్రదేశాల్లోనూ జీవించే సమాజంలోనూ క్రీస్తు సువార్తను విస్తరించడమే.

మనం పరిశుద్ధులుగా ఎదుగుతూ ఉండగా అనేకులను క్రీస్తు చెంతకు నడిపించే వారిగా ఉందాం. దేవుని కృప మనపై ఉండును గాక! ఆమెన్

**- రెవ. మణిమారన్**

మొబిలైజేషన్ కార్యదర్శి కేంద్ర రీజియన్ తిరుచ్చి.

## అశ్రునివాళి



డాక్టర్ టి క్రీస్తుమణి (85 సం॥ములు) గారు హైదరాబాదు గౌరవ ప్రాదేశిక ప్రమోషన్ కార్యదర్శి అయిన శ్రీ ఉజ్వల్ దాసు గారి భార్య. వీరు మార్చి 15వ తారీఖున ప్రభువు మహిమలోనికి ప్రవేశించారు. వీరు ఎఫ్ఎంబి పరిచర్యకు నిబద్ధతతో కూడిన సహాయకురాలిగా ఉంటూ, ప్రార్థన-మిషనరీ పరిచర్యకు ఎంతో విశ్వసనీయ ప్రోత్సాహకురాలిగా పరిచర్య చేశారు. ప్రేమ దయలకు పేరెన్నిక కలిగిన క్రీస్తుమణి గారు బీదలకు సహాయ సహకారాలు అందిస్తూ క్రీస్తు ప్రేమ సువార్తను పంచేవారు. ఎంతో ప్రభావశీల విశ్వసనీయ సేవా చరిత్ర కలిగిన వీరిని కోల్పోవడం తీరని బాధను మిగిల్చింది. విడవబడిన వీరి కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించగలరు.

**- ఎఫ్ఎంపిబి కుటుంబం, సికింద్రాబాద్**

# అధ్యక్షుల వారి సందేశం



ప్రియా సహోదరీ సహోదరులారా!
“క్రీస్తు అంటే నాకెంతో ప్రేమ. క్రైస్తవులైన మీరు క్రీస్తులా జీవించడం లేదు. బైబిల్ లో చెప్పబడిన క్రీస్తు బోధనల ప్రకారం క్రైస్తవులందరూ నిజంగానే ఉన్నారా? ఆ విధంగా జీవించగలిగితే ఈపాటికే భారతదేశం క్రైస్తవ దేశంగా మారి ఉండేది” అని మహాత్మా గాంధీ గారు స్టాన్లీ జోన్స్ అనే పాత్రికేయునితో గంభీరంగా పలికారు. క్రీస్తు బోధనలకు అనుగుణంగా, క్రీస్తు వలె జీవించడానికి ఆవశ్యకత ఉందని ఈ సంఘటన ఎంతో కఠినంగా మనకు తెలియజేస్తుంది. ఎప్పుడైతే క్రైస్తవులు లేఖన సూత్రాలు, విలువలకు అనుగుణంగా జీవిస్తూ అనేకులను క్రీస్తు చెంతకు నడిపిస్తారో, అప్పుడే వారు ప్రపంచంపై ప్రభావం చూపుతారు. చూపుతున్నారు.

### “మీలో అలా ఉండకూడదు”– నీలోనూ అలా ఉండకూడదు

ప్రాపంచిక విలువలతో దేవుని రాజ్య విలువలను పోల్చినప్పుడు అవి పూర్తి వ్యతిరేకంగా గోచరిస్తాయి. తరచుగా ఈ దైవిక వైరుధ్యాన్ని అర్థం చేసుకోవడం కోసం మనమంతా ఎంతో కష్టపడుతుంటాం. క్రీస్తు మనస్సుకు అనుగుణంగా పనిచేయడం, ఆయన విలువలను హత్తుకోవడం ఎంతో కష్టమవుతుందని కూడా అంటుంటాం. అందుకే యేసు మత్తయి 20: 25-26 లలో తన శిష్యులతో వ్యక్తిగతంగా దైవ రాజ్య విలువల గురించి బోధించారు. ప్రాపంచిక రాజులు, అధికారులు తమ అధికారాన్ని, గర్వాన్ని, ఆధిపత్యాన్ని చూపిస్తూ ఉంటారు . క్రైస్తవ నాయకత్వంలో ఉండటానికి పిలవబడిన వారిగా– “అవి మీలో ఉండకూడదు” అని తెలియజేశారు.
ప్రపంచ విలువలకు విరుద్ధంగా, “మీలో ఎవడు గొప్పవాడైయుండగోరునో వాడు మీ అందరికి పరిచారకుడై యుండవలెను” అని ఆయన అన్నారు. దేవుడు, కీర్తి ప్రతిష్టలు గల వారిని వెతకడం లేదు గానీ ఆయన సేవ నాయకులను వెతుకుతున్నారు. ఎందుకంటే, దైవ రాజ్యంలో సేవ చేసే వారికే గొప్ప విలువ ఉంటుంది. కాబట్టి క్రైస్తవులమైన మనం ప్రేమ సంస్కృతిలో, దయ, ఐక్యతలలోనూ వృద్ధి చెందాలని నేను కోరుకుంటున్నాను. ఈ కొత్త సంస్కృతికైన పిలుపు, మన జీవన విధానాల్లో కొన్ని మార్పులకు పిలుపుగా ఉండబోతుంది.

### 1. “గాడిద విధి” ని చెయ్యి (మత్తయి 21:2)

బోధన, స్వస్థత పరిచర్యలు చేసి వచ్చిన ఇద్దరు శిష్యులకు, ఒక గాడిదపిల్లని తీసుకురమ్మనే ఊహించని పనిని అప్పజెప్పారు యేసు. అది ఎంతో నిమ్నమైన పనిగా కనపడుతున్నప్పటికీ, వారు విసుక్కోకుండా అందుకు విధేయత చూపించారు. దాన్ని నేను “గాడిద విధి” అని పిలుస్తాను. అంటే, మిషన్ కొరకై ఎంతటి చిన్న, హీన పనినైనా చేయడానికి సిద్ధంగా ఉంది. దేవుడు చెప్పిన ఎటువంటి పనైనా, గాడిద విధి ఏదైనా చేసినప్పుడు ఆయన మనకి బాధ్యతనిస్తూ, మనల్ని నమ్ముతారు. ఆయన నమ్మకాన్ని పొందుదామా?
చాలా సంవత్సరాల క్రితం తిరునల్వేలిలోని పాపనాశనంలో నిర్వహించిన విద్యార్థుల శిబిరానికి అనేకమంది కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. అప్పుడు సెయింట్ జేవియర్ కళాశాల ప్రొఫెసర్ గారైన రాజాదురై గారు ఆ శిబిరానికి అవసరమైన కూరగాయలు, సరుకులు తీసుకురావడానికి బాధ్యత స్వీకరించి వాటిని తిరునల్వేలి నుండి పాపనాశం వరకు బస్సులో తీసుకొచ్చారు. కళాశాల ప్రొఫెసరైన ఆయన అతిమామూలైన ఈ పనిని చేయడం చూసి, నా కళ్ళను నేను నమ్మలేకపోయాను. దైవరాజ్య విస్తరణకైన ఆ విద్యార్థి శిబిరం , ఆశీర్వాదకరం అవ్వటం కోసం ఆయన ఈ “గాడిద విధి”ని చేయటానికి సిద్ధపడ్డారు. గృహ దర్శనాలు, బైబిల్ ధ్యానాలు – పఠనాలు నిర్వహించుటకు, విరాళాలు సేకరించేం దుకు ఎఫ్‌పిఐ నాయకులు చాలా దూరాలు నడుచుకుంటూనో లేక సైకిల్ పైనో వెళుతూ ఉంటారనే విషయం నాకు తెలుసు. అది ఎంతో శ్రమతో కూడుకున్న పనియైనప్పటికీ, దైవరాజ్య విస్తరణ కోసం వారు ఈ “గాడిద విధి”ని నిర్వర్తిస్తూ ఉంటారు. అది ఎంతో చిన్న లేక హీనమైన

పని అని అనేకమందికి తోచవచ్చు, కానీ కొన్ని పనులు దైవ రాజ్యం కోసం ఎంతో అవసరం. "నడిచే దైవ వర్తమానికులు" లైన ఈ స్త్రీ పురుషుల నిబద్ధతను దేవుడు తప్పక ఆశీర్వదిస్తారు. ప్రతీ గ్రామం, ప్రతీ పట్టణంలోనూ దేవుని కొరకు ఇటువంటి "గాడిద విధి"ని చేయడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు అవసరత మనకి ఎంతో ఉంది.

## 2. నాయకుడే సేవకుడు; సేవకుడే నాయకుడు

"నాయకుడే సేవకుడు; సేవకుడే నాయకుడు" అనే క్రీస్తు బోధనలు తలకిందులుగా కనపడతాయి. ఇవి సేవలో సరికొత్త సంస్కృతికి చిహ్నంగా ఉంటాయి. ప్రధాన కార్యదర్శి నుండి మిషనరీ వరకు, అధ్యక్షుని నుండి ప్రార్థనా బృంద నాయకుని వరకూ అందరం ప్రేమతో సేవించడానికి పిలవబడ్డాం గాని అధికారంతో శాసించడానికి కాదు. క్రీస్తు బోధనలైన దయ, సహనం, కనికరాలను ఎఫ్ఎంపిబి నాయకత్వం ప్రతిబింబిస్తూ ఉండాలి. స్వలాభ రహిత సేవయే క్రైస్తవ్యానికి ప్రమాణం.

దేశాన్ని నిర్మించాలి, దేశానికి సేవ చేయాలని మనం కోరుకుంటాం కాబట్టి, ఎఫ్ఎంపిబి అంటే ఈ దైవ ప్రేరిత ఉద్యమం భారతదేశంలోని నలుమూలలలో ఉన్న పేద-అణగారిన వర్గాల వారి కోసం శాయశక్తులా కృషి చేస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా మనం, వయోజనవిద్య, విద్యా-వైద్య- ఆరోగ్య వికాసం, చిన్నారుల అభివృద్ధికై పలు కార్యక్రమాలు, స్త్రీల అభివృద్ధి, చర్చి-సంఘాలు అభివృద్ధి, ఆత్మీయాభివృద్ధి కోసం అనేక పథకాలను రూపొందించి, అందుకై సేవ చేస్తున్నాం. సేవా చట్రంలోని అనేక విభాగాలలో సేవలందిస్తున్న ఎఫ్ఎంపిబి కొరకు మీ ప్రార్థనలను అభ్యర్థిస్తున్నాను.

ఈ మధ్యనే నేను, దోహ్నవూరు సహవాసాన్ని, అక్కడి సంతోష విద్యాలయాన్ని సహో. జేమ్స్ ధర్మబాలన్ గారితో కలిసి సందరి ్శంచాను. అక్కడి పాఠశాల బోర్డు ఛైర్మన్ మరియు ప్రిన్సిపాల్ గార్లతో కలిసి మన మిషనరీ పిల్లలతో సగం రోజు గడిపి ఎంతో సంతోషించాను. ఎఫ్ఎంపిబి- ఎన్ఎస్ఎమ్ మిషనరీలకు చెందిన 300 మందికి పైగా చిన్నారులు ఆ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. నేను వారిని కలిసినప్పుడు వారి కళ్ళల్లో తేజస్సు వారి వైఖరిలో మనోభివేశాన్ని గమనించాను.

సమాజంలో గొప్ప విప్లవాత్మక, నిర్ణయాత్మక మార్పు తీసుకురాగల భారతదేశ భవిష్యత్ మిషనరీ డాక్టర్లు, మిషనరీ ఇంజనీర్లు, మిషనరీ సివిల్ అధికారులు, మిషనరీ జడ్జిలు, మిషనరీ శాస్త్రవేత్తలు, మిషనరీ ఉపాధ్యాయులు, సంపూర్ణకాల పరిచారకులు, మిషనరీ రాజకీయ నాయకులుగా నేను వారిని చూసాను. పాఠశాల విద్యకు మించిన బోధనలను ఈ చిన్నారుల జీవితాల్లోకి తీసుకురావడానికి మనం సిద్ధపడాలి. మిషనరీ పిలుపు, వ్యక్తిత్వ వికాసం, జీవనోపాధి, వృత్తి వికాస సంబంధిత అంశాలలోనూ, విశ్వవిద్యాలయ బోధనలలోనూ మనం మన సేవా పెట్టుబడులను పెట్టాలి. ఏవిధంగా అయితే మీరు మిషన్ ఫీల్డ్‌లను సందరి ్శస్తున్నారో, అలాగే సంతోష విద్యాలయను ప్రిన్సిపాల్ గారి అనుమతితో సందర్శించి అక్కడి చిన్నారులను ప్రోత్సహిస్తూ, వారి ని సుశక్తిమంతులుగా చేయగలరు.

దోహ్నవూర్ సహవాసాన్ని నేను సందర్శించినప్పుడు, ఐర్లాండ్ మిషనరీ ఎమి కార్మైకెల్ గారు తనదైనచొరవతో తీసుకున్న వివిధ కార్యక్రమాలను చూసి ఎంతో చలించిపోయాను. అందరూ ఎంతో ప్రేమతో "అమ్మ" అని పిలిచే ఎమి కార్మైకేల్ గారు 1901 లో స్థాపించబడిన ఈ సంస్థ, మొదట్లో రక్షిత చిన్నారుల హోంగా ప్రారంభించబడి, స్వలాభరహిత సంక్షిప్త క్రైస్తవ సారానికి ముద్రగా దోహ్నవూరు సహవాసంగా అభివృద్ధి చెందింది. వీరు బహు దయ ప్రేమలతో, వృద్ధులకు, కడు బీదలకు చేస్తున్న సేవ నన్ను ఎంతగానో కదిలించింది.

సేవక నాయకత్వం అంటే సౌఖ్యాలను విడిచి - కృంగిన అట్టడుగు స్థాయి వారికి సేవ చేయడం. సేవక నాయకత్వం అంటే "వెళ్ళు లేక పంపు". క్రైస్తవ సేవా సూత్రమంతా ఇదే.

## 3. తువ్వాలు నాయకత్వం

ఏ రాజకీయ పదవినీ అధికారాన్నీ చేపట్టని వ్యక్తి, ఎటువంటి సంస్థనీ స్థాపించని వ్యక్తి ఏ సైనిక బృందాన్నీ ముందుండి నడిపించని వ్యక్తి నాయకత్వం విషయంలో ఒక విభిన్నమైన సమూల మార్పులు తీసుకొచ్చారు. అది సమావేశ మందిరంలో కాక - మేడ గదిలో సంభవించింది.

ప్రభురాత్రి భోజనం సహవాస సమయంలో, యేసు తన గమ్యం చేరువయిందని గమనించి తన అధికారమేమిటో తాను తెల ుసుకున్నాని, భోజనము బల్ల నుండి పైకి లేచి, ఒక తువ్వాలను తీసుకుని మోకాళ్ళ పైకి తన శిష్యుల పాదాలని కడగటం మొదల ుపెట్టాడు. ఆయన తనను అప్పగించే వ్యక్తి పాదాలను సైతం కడిగారు. ఆ క్షణంలో ఆయన ప్రేమ నాయకత్వం సాంప్రదాయాల

గురించి ముందున్న తరాలన్నిటికీ సవివరంగా తెలియజేశారు. సర్వసృష్టి పై అధికారం కలిగిన సర్వశక్తిమంతుడు - శక్తిచేత కాక తవ్వాలు కట్టుకుని సేవకునివలె దైవ రాజ్య విలువలను ప్రదర్శించారు. సేవ ద్వారానే నాయకత్వం మొదలవుతుందని నేను స్పష్టం చేస్తున్నాను. అది విబియస్ లేక సండే స్కూల్లోనో లేక ప్రార్థన బృందంలోనో లేక మిషనరీగా మారుమూల ప్రాంతంలో పరిచర్య చేయడం ద్వారా లేక ఎంతో అట్టడుగు స్థాయిలో ఉన్న వారిని ఆదరించడానికి మనం సైతం ఆ స్థాయికి వెళ్లడం ద్వారానో అయి ఉండవచ్చు. బిరుదులను కాక తువాళ్లు కట్టుకునే సాంస్కృతిక మార్పుకు సిద్ధపడడం.
తువ్వాలు నాయకత్వంలోని వ్యక్తులందరి పాదాలను కడిగే సంస్కృతికి నాంది పలుకుతుంది. అది, అధికారం కోసం ప్రాకులాడిన పీఠాల కోసం ఒకరిపై ఒకరు ఎగబ్రాకటాన్ని నిరోధిస్తుంది. ఎప్పుడైతే నాయకులు తువ్వాలు నాయకత్వ స్పృహని కలిగియుంటారో అప్పుడు కుటుంబాలు, సంస్థలు, విశ్వవ్యాప్తంగా ఉన్న సమాజాలన్నీ పురోభివృద్ధిని సాధించగలుగుతాయి.
మీలో అలా ఉండకూడదు- క్రైస్తవ గృహాలలో, భర్త భార్య పైఅధికారి కారాదు, భార్య భర్త పైఅధికారి కారాదు. ఇద్దరూ ఒకరి నొకరు ప్రేమించుకుంటూ, గౌరవించుకుంటూ ఒకరి ఉన్నతికి మరొకరు దోహదపడాలి.

## 4. మీదైన ల్యాంబరిన్‌ని కలిగి ఉండండి

జర్మనీ దేశానికి చెందిన ఆల్బర్ట్ ష్వైట్జర్ మంచి డాక్టర్‌గా అనేకమందికి తెలుసు. అయితే ఆయన జీవితం అంతకు మించినది. ఆయన వేదాంత, తర్క -హేతువాత విద్యలలో పండితులు మరియు సంగీత నిష్ణాతుడు కూడా.
1914 లోనే మెడికల్ డిగ్రీ ని పొంది, ఇన్ని విజయాలు సాధించాడు. దేవుడు పిలిచినప్పుడు ఆయన తనని తాను సేవకునిగా తగ్గించుకుని ఆఫ్రికాలోని గాబాన్ సాధించాడు, మెడికల్ మిషనరీగా వెళ్లారు. నర్సయైన తన భార్యను ఆయన తీసుకుని ఆఫ్రికా అడవుల్లోకి వందలాది మందికి వైద్య సేవ చేశారు. ప్రపంచంలోని వేలాదిమంది జీవితాలను వెళ్లి స్పృశించారు.
ఆయన చేసిన "అవిశ్రాంతికర సేవ" లకై ఆయన్ని 1952లో, నోబెల్ శాంతి బహుమతితో గౌరవించడం జరిగింది. టైం మ్యాగజైన్ వారు, "ప్రపంచమంతటిలోనే గొప్ప వ్యక్తి" అని పొగుడుతూ తమ మాసపత్రిక ముఖచిత్రంగా ఆయన ఫోటోను ముద్రించారు.
ష్వైట్జర్ గారు- "నేను ఒక సాధారణ వ్యక్తిగా ఉండిపోవాలనుకోవటం లేదు, నేను ప్రపంచ మిషనరీని అవ్వాలనుకుంటున్నాను" అని ఒక సందర్భంలో అన్నారు. ఆయన గాబాన్ ప్రాంతంలోని ల్యాంబరిన్ లో వైద్య సేవలకు నోచుకోని కడుబీదుల కోసం అతిపెద్ద ఆసుపత్రిని నిర్మించారు. మనం కూడా ఆయనవలె వినయం, దర్శనం కలిగిన నాయకులవలె ఉండాలి. మన దేవుడు మనకు ఇచ్చిన పిలుపు ప్రకారం ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండేందుకు మనదైన ల్యాంబరిన్‌ను తప్పక కనుగొనాలి.
చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ మరియు డిస్కౌంట్ బోర్డు సభ్యునిగా పదవీ విరమణ చేసిన నేను, ఆసక్తి కలిగిన యవ్వన స్త్రీ పురుషులకు భారతదేశ పౌర సేవలకు ప్రవేశించేందుకు సన్నద్ధం చేసే ఉచిత శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తూ, నాదైన "ల్యాంబరిన్" ను కనుగొన్నాను. ష్వైట్జర్ వలె నేను కూడా నాదైన సేవా మార్గం ఏర్పాటు చేసుకున్నాను. మణిపూర్ రాష్ట్రానికి చెందిన కరోలిన్ కలెక్టర్ అవ్వాలని కలలు కంటూ ఉండేది. మేం ఆమెకు చక్కని శిక్షణ ఇచ్చాం. దానితో ఆమె తమ తెగలోనే మొట్టమొదటి ఐఏఎస్‌గా అవతరించింది. ఎవరి ల్యాంబరిన్ ని వారు కనుగొన్నప్పుడు, ఇటువంటి ఫలితాలు వస్తాయి.
నీ ల్యాంబరిన్ ఏమిటి? దాన్ని కనుక్కో. దానికై శ్రమించు.

## 5. "గొప్ప సంకేతాన్ని" అనుసరించండి.

యేసు చూపిన మాదిరి, అధికార స్థాయి, హోదా, పెత్తన వ్యవస్థలపై మనం ఉన్న, మనకున్న దృక్పథానికి సవాలు విసురుతుంది. తమలో ఎవరు గొప్పవారో అనే వాదన శిష్యుల మధ్య పుట్టినప్పుడు, యేసు ఎంతో స్పష్టంగా- "మీలో గొప్పవాడైయుండ తలచినవాడు అందరికీ సేవకునిగా ఉండవలెను. మీలో నాయకునిగా యుండతలచినవాడు అందరికీ బానిసగా ఉండాలి" అని చెప్పారు. ఈ ఉపమానాన్ని సరళంగా భాషలో చెప్పాలంటే, ప్రభావవంతంగా ఉంటూ, విధేయత కలిగి జీవించాలి.
మదర్ థెరిస్సా, తాను పొందిన పిలుపులోనే అంతర్లీనంగా మరొక పిలుపు పొందింది. 1946లో ఆమె కలకత్తా నుండి డార్జిలింగ్‌కు ప్రయాణిస్తున్నప్పుడు - "క్రీస్తుని సేవ చేసేందుకు, అట్టడుగు స్థాయి నిరుపేదలు జీవించే మురికివాడలకు వెళ్ళు" అనే పిలుపు ఆమెకు వినిపించింది. ఆమె ఎన్నో నెలలు సిద్ధపడి, కలకత్తాకు తిరిగి వచ్చి, అక్కడి మురికివాడల్లోని ప్రజలకు సేవ చేసేందుకు మిషనరీస్ ఆఫ్ చారిటీని స్థాపించింది. ఆ తర్వాత ఆమెకు నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న, టెంపుల్టన్ ప్రైజ్ లతో పాటు అనేక అవార్డులు వచ్చి చేరాయి అనడంలో ఆశ్చర్యమేమీ లేదు.

మదర్ థెరిసా ఒక సందర్భంలో , "ఇతరుల కోసం జీవించని జీవితం జీవితమే కాదు" అని అన్నారు. ఈ జీవితం నీది కాదు, ఇతరులకు చెందింది. ఈ దేశంలో మార్పు రావాలంటే, మనకు అనేకమంది మదర్ థెరిస్సాలు, సామ్ కమలేశన్ లు, ప్యాట్రిక్ జాషువాలు కావాలి.

ప్రభావాలుగా ఉండండి, అదే సమయంలో దీనత్వాన్నీ కలిగి ఉండండి. దైవరాజ్య విలువలు ప్రాపంచిక విలువలను తల క్రిందులు చేస్తాయి.

•అహంకారులు కాక అణకువగలవారిగా ఉండండి. •కఠినుడిగా కాక మృదువుగా ఉండండి. •అమర్యాదకరంగా కాక కృప కలిగి ఉండండి. •అబద్ధికునిగా కాక సత్యవంతునిగా ఉండండి. •దయాహీనులుగా కాక దయాభరితులుగా ఉండండి. • ద్వేషంతో కాక ప్రేమతో జీవించండి. • స్వలాభేక్షతో కాక ఉదారతతో జీవించండి.

అది మీలో ఉండకూడదు. దేవుని దృష్టిలో గొప్పతనం సేవ ద్వారానే కనిపిస్తుంది.

**– శ్రీ జాన్ సామ్యూల్**
ఎఫ్ఎంపిబి అధ్యక్షులు.




మన ప్రధాన కార్యదర్శి గారు, నేను, తిరునల్వేలికి చెందిన ఎఫ్ఎంపిబి నాయకులందరం తిరునల్వేలి బిషప్ ఘన రెవ డా. బర్నబాస్ గారిని పలాయంకొట్టైలో ఉన్నవారి ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ భేటీకి ఎఫ్ఎంపిబి ఉపాధ్యక్షుడైన శ్రీధర్మబాలన్ గారు కూడా విచ్చేశారు.

తిరునల్వేలి డయోసిస్ పరిధిలో ఆత్మీయ పునరుజ్జీవం తీసుకురావడానికి ఎఫ్ఎంపి నాయకులు, మిషనరీలు జరిపే పలు కార్యక్రమాలను ఆయన అభినందిస్తూ కొన్ని శుభ వచనాలు పలికారు. తిరునల్వేలి డయోసిస్ వారు చేసిన మిషన్ ప్రోత్సాహక గ్రామం కార్యక్రమాల్లో యవ్వన యువతి యువకులకు ఆత్మీయ పునరుజ్జీవానికి ఎఫ్ఎంపిబి వారి భాగస్వామ్యాన్ని ఆయన కోరుకున్నారు. అలాగే, తమ పరిధిలోని చర్చిలలో మిషను దర్శనం, అనుభవాలను ఎఫ్ఎంపిబి మిషనరీలు, నాయకులు పంచుకోవాలని ఆయన అభిలషించారు. తమ పరిధిలోని కొంత మంది పాస్టర్లను కొంత మేరకు మిషను ఫీల్డ్‌లకు పంపించి, మిషన్ అనుభవాన్ని వారు పొందేందుకు కృషి చేస్తానన్నారు.

తిరునల్వేలి ఎస్ఐ డయోసిస్ మరియు ఎఫ్ఎంపిబి మధ్య పరస్పర భాగస్వామ్యంతో పలాయంకొట్టైలోని వివిధ చర్చిలలో మిషన్ సండేలు నిర్వహించి ఎఫ్ఎంపిబి మిషన్ ఎక్స్‌పోను గురించిన కొన్ని విషయాలను వారితో చర్చించాం. తద్వారా తిరునల్వేలి డయోసిస్‌లో గుర్తించబడిన కొన్ని గ్రామాల్లోని యవ్వన స్త్రీపురుషులు ఆరైకూవల్ ద్వారా ఆత్మీయ పునరుజ్జీవం పొందగలరని కోరుకుంటాం.

అలాగే తిరునెల్వేలి డయోసిస్ పాఠశాల ఉపాధ్యాయుల సదస్సులో మాట్లాడేందుకు దేవుడు నాకు కృప చూపారు. ఈ కార్యక్రమంలో హాజరైన సుమారు 200 మంది ఉపాధ్యాయులు, పోటీతత్వం, సచ్ఛీలత లేక విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేసినప్పుడు దేశం తప్పక మార్పు చెందుతుంది.

**– శ్రీ జాన్ శామ్యూల్**, ఎఫ్ఎంపిబి అధ్యక్షులు

# రెవ విజయ్ పి ఐజాక్ గారి ప్రతిష్టాపన కూడిక

## స్నేహితుల సౌవార్తిక ప్రార్ధనా బృంద 11వ ప్రధాన కార్యదర్శి



రెవ విజయ్ పి ఐజాక్ గారి నియామక ప్రతిష్టాపనా కూడిక 2025 ఏప్రిల్ 1న ఇమ్మానుయేల్ మెథడిస్ట్ చర్చ్, వెపరీ చెన్నై-7 నందు ఎంతో గంభీరంగా మరియు దేవుని పట్ల లోతైన భక్తి కృతజ్ఞతా భావనలతో జరిగింది. ప్రభు కృపా మార్గదర్శకత్వంలో, నాయకత్వంలో వచ్చిన మార్పుల కారణంగా ఈ చారిత్రాత్మక సందర్భం ఏర్పడింది. ఇది ఎఫ్‌ఎంపిబి పరిచర్యా మిషను ప్రయాణంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయింది.

**కూడికలో ఆరంభం:**

ఈ ప్రతిష్టాపనా కూడిక ఎఫ్‌ఎంపిబి యవ్వన ఆరాధనా బృందం వారి నేతృత్వ దైవారాధనతో ప్రారంభమైంది. అది ఎంతో ఆనందకరమైన భయభక్తులతో కూడిన వాతావరణాన్ని సృష్టించింది. ఈ పవిత్ర సందర్భంలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుండి పరిచర్యా భాగస్వాములు, సిబ్బంది, అనుభవశీల నాయకులు, మిషనరీలు మరియు శ్రేయోభిలాషులు తరలి వచ్చారు. ఆరు దశాబ్దాలుగా ఎఫ్‌ఎంపిబి ప్రయాణాన్ని గూర్చిన సంక్షిప్త దృశ్య ప్రదర్శన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**స్వాగత వచనాలు మరియు అధ్యక్షుల ప్రసంగం:**

ఈ కూడికని ఎఫ్‌ఎంపిబి అధ్యక్షులు శ్రీ జాన్ శామ్యూల్ గారు అధికారికంగా ప్రారంభించి, విచ్చేసిన వారందరికీ సాదర స్వాగత శుభ సందేశాన్ని అందించారు. ఆయన, విచ్చేసిన ప్రత్యేక, ప్రముఖ సంఘాల నాయకులకు, మిషనరీ నాయకులను గుర్తించి, వారిని దేవుని నామంలో పేరు పేరునా పలకరించారు. వారు తన అధ్యక్షోపన్యాసంలో, మిషను పరిచర్యా నేపథ్యంలో ఆధ్యాత్మిక నాయకత్వంలో ఉన్నవారు ప్రతిబింబించవలసిన పిలుపు, బాధ్యతల గురించి తన వర్తమానం అందించారు.

లేఖన సహిత మాదిరికర జీవితం జీవించిన ఎఫ్‌ఎంపిబి పూర్వ నాయకుల జీవిత అనుభవాలను, వారి పిలుపు బాధ్యతలను ఉదాహరణలుగా చేసుకుని దర్శనం, విశ్వసనీయ పరిచారత్వం, గృహ నిర్వాహకత్వాల గురించి నొక్కి వక్కాణించారు. ఎఫ్‌ఎంపిబి క్రొత్త ప్రధాన కార్యదర్శిగా నియమితులైన విజయ్ పి ఐజాక్ గారిని పదవీ విరమణ చేసి వెళుతున్న రెవ జాన్ బెర్లిన్ ఎస్ గారు సభకు పరిచయం చేశారు.



**ప్రతిష్టాపనా సంస్కారం, వర్తమానం:**

తిరునల్వేలి డయోసిస్, సిఎస్ఐ బిషప్ ఘన రెవ. ఏ ఆర్ జి ఎస్ టి బర్నబాస్ గారు ఈ అధికారిక ప్రతిష్టాపనా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, సభికులందరి సమక్షంలో రెవ. విజయ్ పి ఐజాక్ గారిచే పదవీ ప్రమాణం చేయించారు. ఆ తర్వాత ప్రముఖ పాస్టర్లు మరియు మిషను నాయకులూ ఆయనపై చేతులుంచి ప్రార్ధనలు చేసి దైవకృప, మార్గదర్శకత్వాల కోసం ఆయన్ను దేవునికి అప్పగి

ంచారు. తర్వాత ఎఫ్ఎంపిబి , నవోదయ బృంద ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిష్టాపన గీతం ఆలపించబడింది. బిషప్ బర్నబాస్ గారు, నూతన ప్రధాన కార్యదర్శి గారిని మరియు కూడికను ఉద్దేశించి సమయానుకూల దైవ వర్తమానాన్ని అందించారు.

రెవ. విజయ్ పి ఐజాక్ గారి బాధ్యతా స్వీకార ప్రసంగం:

రెవ. విజయ్ పి ఐజాక్ గారు, వినమ్రంగా నాయకత్వ బాధ్యతలు స్వీకరించి, హృదయపూర్వకంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ– ముందుగా దేవునికి, కార్యనిర్వాహక కమిటీ వారికీ తన ముందు తర ఆత్మీయ నాయకులకు మరియు తన కుటుంబ సభ్యులకు, అచంచలమైన మద్దతు ఇచ్చిన వారందరికీ తన కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఆయన, తన నాయకత్వం ద్వారా సంస్థలో మరింత లోతైన ప్రార్థనా జీవితం, మిషనరీల సంరక్షణను బలోపేతం చేయడం, మిషన్ ఫీల్డ్‌లను మెరుగుపరచడం మరియు దేవుని పరిచర్యలో భవిష్యత్తు తరం చురుకుగా పాల్గొనేలా చేయడమే తన దర్శనాలుగా పేర్కొన్నారు.

**తన ప్రసంగంలో:**

"నన్ను పిలిచిన వాని పట్ల భయభక్తులతో, గత అనుభవశీల ఆత్మీయ నాయకుల విశ్వాస అడుగుజాడల్లో భక్తితో, వినయంగా నడవడానికి, త్యాగపూరితంగా సేవ చేయడానికి, మరియు ప్రార్థనలతో నడిపించడానికి నేను కట్టుబడి ఉన్నాను. ఆయన నామానికే మహిమ కలుగును గాక" అని అన్నారు.

**అభినందనలు, ప్రత్యేక ప్రార్థనలు మరియు ఆశీర్వాదాలు:**

పాస్టర్ మోహన్ గారు (న్యూ లైఫ్ అసెంబ్లీ గాడ్ ఆఫ్ చర్చ్, చెన్నై), బిషప్ ఘన కతిరోలి మాణికం (ఈసీఐ, చెన్నై), రెవ. ప్రేమ్ కుమార్ (మెథడిస్ట్ చర్చ్, పుత్తూరు), రెవ. క్రిస్టఫర్ సామ్యూల్, (అసిస్టెంట్ డయోసిస్ కార్యదర్శి, సిఎస్ఐ కర్ణాటక సెంట్రల్ డయోసిస్), సహెూ జిపిఎస్ రాబిన్ సన్, (జీసస్ మీట్స్ మినిస్ట్రీస్), డా. ఐజాక్ రాజు (ఐఎంఏ జనరల్ సెక్రటరీ), రెవ. గంజీ భాయ్, (సిఎన్ఐ, గుజరాత్ డయోసిస్) మరియు శ్రీ. కె.పి కనకరాజ్ (పిజి లీడర్, ఈసీ సభ్యులు) గార్లు నూతన ప్రధాన కార్యదర్శి గారికి ఆశీర్వాద అభినందనలు తెలిపారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

2025 మార్చి 8వ తారీఖున, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించబడిన రిట్రీట్‌ని బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాం. ఆ రోజున, ఎఫ్ఎంపిబికి చెందిన మేము బేతని చాపెల్, నరసాపూర్ నందు స్త్రీల రిట్రీట్ ను కలిగి ఉన్నాం. ఈ కార్యక్రమానికి 200 మందికి పైగా సహోదరిలు ప్రార్థనాపూర్వకంగా హాజరై, ఎఫ్ఎంపిబి కొరకు ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలు అందించడానికి ప్రేరేపించబడి దేవుని ఘనపరిచారు.

ఆహూతులకు ఎఫ్ఎంపిబి పరిచర్యని పరిచయం చేసి, మన పరిచర్య విశేషాలను శ్రీమతి జోస్లిన్ గారు వివరించారు. జార్ఖండ్ రాష్ట్ర మిషనరీ శ్రీమతి ప్రొఫిల బసుమతరి గారు తన సాక్ష్యాన్ని మరియు పరిచర్యలో ఎదురైన అనేక అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఎఫ్ఎంపిబి మిషనరీ శ్రీమతి కుమ్మరి రూప గారు ప్రేరణాత్మకమైన దైవ వర్తమానాన్ని అందించారు.

ఈ ప్రార్థనా సదస్సుకై అహర్నిశలు కృషి చేసిన నర్సాపూర్ బేతని చాపెల్ సభ్యులు మరియు నర్సాపూర్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చి తమ సేవలందించిన వివిధ సంఘాలకు చెందిన విశ్వాసులందరినీ బట్టి దేవుని స్తుతిస్తున్నాం.

– **రెవ. ప్రసాద్ మీసాల**, మొబిలైజేషన్ కార్యదర్శి, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్

# శ్రమల మధ్య సంతోషం

ప్రియమైన ఎఫ్ఎంపిబి కుటుంబ ప్రార్థనా యోధులకు, మన ప్రభువైన యేసు క్రీస్తు వారి నామంలో శుభాలు తెలియజేస్తున్నాం.

2025 జనవరి 13న మాకు ఝున్ఝూక్ నుండి బెండికి బదిలీ అయింది. మేము జనవరి 26వ తారీఖున చోటే లాల్పూర్ గ్రామం నందు ఆదివార ఆరాధన నిర్వహిస్తూ ఉండగా, ఒక అల్లరిమూక పోలీసులతో కలిసి వచ్చి మాపై మతమార్పిడి నేరారోపణ చేసి మమ్మల్ని పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. ఆ రోజు రాత్రంతా మమ్మల్ని పోలీస్ స్టేషన్‌లోనే ఉంచి, జనవరి 27వ తారీఖున మతమార్పిడి నేరాభియోగంపై మమ్మల్ని ఫతేపూర్ జైలుకు తీసుకువెళ్లడం జరిగింది. మేం ఫిబ్రవరి 15వ తారీకు వరకూ అక్కడనే ఉన్నాం.



మా శ్రమలలో దేవుని హస్తం

మా పిల్లలకు దూరంగా ఉండవలసి వస్తుందన్న లోతైన బాధను సహిస్తూ మేము మా జీవితాల్ని దేవుని చిత్తానికి సమర్పించుకున్నాం. యెహోషువ 1:6-7, కీర్తనలు 46, యెషయా 43లలోని వాక్యాల ద్వారా, క్రీస్తు అనుభవించిన శ్రమలను గుర్తు చేస్తూ, దేవుడు తన సన్నిధితో మమ్మల్ని భద్రపరిచారు. ఆ అల్లరిమూక నుండి గానీ, పోలీసుల నుండి గానీ మాకు ఎటువంటి అపాయం కలుగకుండా దేవుడు మమ్మల్ని భద్రపరిచారు.

జైలులో పరిచర్య

యవ్వనస్థుల మధ్య: జైలులో ఉన్న యవ్వన ఖైదీలకు నేను సువార్త పంచగా వాళ్ళలో 10 మంది పశ్చాత్తాపంతో క్రీస్తును అంగీకరించారు. నా భార్య, స్త్రీల జైలు విభాగంలో పరిచర్య చేసింది. అక్కడ 15 సంవత్సరాలుగా గర్భాశయ వ్యాధితో బాధపడుతున్న ఉమాదేవి అనే మహిళ స్వస్థత పొందింది.

ప్రార్థనా శక్తి

మీ ప్రార్థనలే మమ్మల్ని నిలబెట్టాయి. ఫిబ్రవరి 15వ తారీఖున విడుదలైన మమ్మల్ని స్వాగతించటానికి, కాన్పూర్ ప్రాదేశిక కార్యదర్శి గారు, ఇద్దరు సువార్తికులు, మా మామగారు- రెవ. ఫిలిఫ్ బిషోయ్ (మాజీ బివైయం మిషనరీ) గార్లు జైలు వద్దకు వచ్చారు. మీ అందరి ప్రేమ ప్రార్థనా సహాయ సహకారాలకై వందనాలు తెలియజేస్తున్నాం.

– రెవ సమరేంద్ర సింగ్ – శ్రీమతి సుస్మిత ఆరైలత

## సమావేశం

## బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి గారితో



మన అధ్యక్షులైన శ్రీ జాన్ శామ్యూల్ గారు బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శియైన రెవ డా. కవిటో జివెూ గారిని బెంగళూరులో ఉన్న బైబిల్ సొసైటీ ఆఫీస్ కార్యాలయం నందు కలవడం జరిగింది. ఎఫ్ఎంపిబి- బైబిల్ సొసైటీల వారి భాగస్వామ్యంలో వివిధ భాషల్లో జరుగుతున్న బైబిల్ అనువాదం, ముద్రణ, అనువాదకుల గురించిన అనేక విషయాల చర్చలతో ఈ సమావేశం ఎంతో ఫలభరితమయ్యింది. ఈ సమావేశం ద్వారా, భవిష్యత్తులో మన బైబిల్ అనువాద పరిచర్యలో మరింత పురోభి వృద్ధి సాధించగలుగునట్లు ప్రార్థించగలరు.

# రాలిపోయిన గోధుమ గింజ



## మిషన్ మాణిక్యాన్ని కోల్పోయాం

శ్రీమతి ఎం జయంతి గారు, తమిళనాడు రాష్ట్ర ధర్మపురి జిల్లా పాలక్కాడ్ తాలూకాలో 1982 జూన్ 1వ తారీఖున జన్మించారు. వీరి కుటుంబం అన్య విశ్వాస నేపథ్యంలోనిదైనప్పటికీ, మిషనరీల ద్వారా రక్షణ మార్గంలోకి ప్రవేశించింది. వీరి తాతగారైన శ్రీ ఇయ్యు స్వామి గారు దక్షిణ జోను, మల్లనూర్ ఫీల్డులో ఎఫ్ఎంపిబి సువార్తికులుగా పరిచర్య చేశారు. 5 సంవత్సరాల వయస్సున్నప్పుడే ఇంటి పెద్దయైన తండ్రిని కోల్పోవడంతో, జయంతి కుటుంబం అనేక ఆర్థిక, సామాజిక సమస్యల గుండా వెళ్ళవలసి వచ్చింది. ఆ పరిస్థితుల్లో సహోదరి జయంతి- ప్రేమ,శాంతి-సమాధానాల కోసం వెతుకుతూ ఉండేది. అప్పుడు ఆమె స్నేహితురాలు జయంతికి క్రీస్తు ప్రేమ గురించి తెలియజేసింది. మొదట్లో విముఖత చూపినా, ఆ తర్వాత ఆమె మెల్లగా తన మనస్సు మార్చుకుని బైబిల్‌ని చదువుతూ క్రీస్తు ప్రేమను అర్థం చేసుకుని, తన పాపాల్ని ఒప్పుకుని, రక్షణ బహుమానాన్ని పొందుకుంది.

కుటుంబ సభ్యుల నుండి ఒత్తిడి ఎదురవుతున్నా, ఆమె తన విశ్వాసంలో స్థిరంగా కొనసాగుతూ ప్రభువు కొరకు పరిచర్య చేయాలనే నిబద్ధత కలిగి జీవించేది. మొదట్లో 2 సంవత్సరాలు పాటు చెన్నైలో సెక్యూరిటీ విధులు నిర్వహించిన ఆమె, ఎఫ్ఎంపిబి కి చెందిన సహోదరుడు మార్టిన్ గారి ద్వారా పరిచర్యలోకి ఆహ్వానించబడింది. సహోదరి జయంతి, 3 సంవత్సరాల పాటు స్థానిక సువార్తికురాలిగా, 2 సంవత్సరాలు ధర్మపురిలోని నల్లంపల్లి మిషను ఫీల్డులో, ఒక సంవత్సరం ఎస్.ఆర్ ఆఫీసులోనూ పరిచర్య చేసింది.

సహోదరి జయంతి 1999 డిసెంబర్ 15వ తారీఖున శ్రీ ఎస్. కార్తికేయన్ గారితో వివాహంలో జత చేయబడ్డారు. మిషనరీ దంపతులుగా వీరు 2004వ సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లోని ఖచ్చాలో మిషనరీ శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఆ తరువాత 2005వ సంవత్సరం ఫిబ్రవరి నుండి ఎఫ్ఎంపిబి సంపూర్ణకాల మిషనరీలుగా తమ పరిచర్యను ప్రారంభించారు. దేవుడు వీరిని ఇద్దరు కుమార్తెలతో ఆశీర్వదించారు. వీరి పెద్ద కుమార్తె కుమారి ఇవాంజెలిన్ ఫిజీషియన్ అసిస్టెంట్ విభాగంలో బీఎస్సీ విద్యను పూర్తి చేయగా, వీరి రెండవ కుమార్తె కుమారి జాస్మిన్ సంతోష విద్యాలయంలో 12వ తరగతి పూర్తి చేసింది.

సహోదరి జయంతి చిన్ననాటి నుండే ప్రభువు పరిచర్య చేయాలని నిబద్ధత కలిగి ఉండేది. ఆమె తన భర్తతో కలిసి ఉత్తర భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్ర- సంగారియా, హనుమాన్‌ఘర్, శిఖర్ మిషను ఫీల్డ్‌లలోనూ, హర్యాణలోని బర్వాల, పిహోవాలో పరిచర్య చేసి ప్రస్తుతం రతియా మిషను ఫీల్డ్‌లో పరిచర్య చేస్తున్నారు.

మిషను ఫీల్డ్‌లలోని ప్రజల సాంప్రదాయాలను ఆమె ఎంతో త్వరగా అందిపుచ్చుకునేవారు. ఆమె, ఆయా సమాజ స్త్రీలలో ఒక వ్యక్తిగా ఇమిడిపోతూ పరిచర్య చేసేవారు. ఆమె అనేక స్త్రీల యవ్వనస్తుల కూడికలూ నిర్వహిస్తూ, ఎంతో ధైర్యంతో పెద్దపెద్ద సభలలో కూడా ప్రభువు వాక్యాన్ని ప్రకటించేవారు. ఎంతో వినయ విధేయతలు కలిగి, ప్రేమ-వాత్సల్యలతో విశ్వాసులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించేవారు. మిషను ఫీల్డ్‌లోని విశ్వాసులందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా తలంచి ఆదరించేవారు.

22 సంవత్సరాల పాటు ప్రభువు పరిచర్య చేసిన శ్రీమతి జయంతి గారు, 2025 ఏప్రిల్ 14వ తారీఖున ఆకస్మిక రోడ్డు ప్రమాదంలో ప్రభువు రాజ్యంలో ప్రవేశించారు. ఆమె తన తుదిశ్వాస విడిచే వరకూ ఎంతో మనస్ఫూర్తిగా ప్రభువు పరిచర్య చేశారు. శ్రద్ధ భక్తులు, కఠోర శ్రమతో చేసిన ఆమె పరిచర్య, ఆరని జ్యోతి వలె మా అందరి హృదయాలలో వెలుగుతూ, ఆమెను నిరంతరం జ్ఞాపకం చేస్తూనే ఉంటుంది. మన ప్రియతమ మిషనరీ శ్రీమతి జయంతి గారి పరిచర్యా జీవితాన్ని బట్టి దేవుని స్తుతిస్తూ, ఆమె విడిచి వెళ్లిన భర్త , పిల్లలు, ఇతర కుటుంబీకుల ఆదరణ కొరకు ప్రార్థిద్దాం.

# రాలిపోయిన గోధుమ గింజ



## విశ్వాస యాత్ర ముగింపు

1952 ఆగస్టు 6వ తారీఖున కన్యాకుమారి జిల్లా నెయ్యూర్ పట్టణంలో శ్రీమతి ఎస్తేర్ బేబి నతానియల్ గారు జన్మించారు. నర్సింగ్ విద్యాభ్యాసం ముగించిన తర్వాత, 1981 వ సంవత్సరంలో వీరు శ్రీ నతానియల్ లోగరాజ్ గారితో వివాహంలో ఐక్యపరచబడ్డారు. అప్పటికి లోగరాజు గారు ఉత్తర భారతదేశంలోని వివిధ మిషను ఫీల్డ్‌లలో ప్రభువు పనిని చురుకుగా చేస్తూ ఉండేవారు. దేవుడు వీరిని 1982వ సంవత్సరంలో , జాయ్ షాలోమ్ అనే బాబుతో ఆశీర్వదించారు.

నెయ్యూర్ పట్టణంలో, మన మిషనరీ పెద్దలు దేశంలో సువార్తను ప్రకటించడానికి మిషనరీల యొక్క ఆవశ్యకత గురించి తెలియజేస్తున్నప్పుడు, ఎస్తేర్ బేబి గారు మిషనరీ పిలుపు పొందుకున్నారు. కొంతకాలమైన తర్వాత, ఆమె సోదరి కి అగ్ని ప్రమాదం సంభవించింది. డాక్టర్లైతే ఆశలు వదులుకోమని చెప్పారు. అప్పుడు ఎస్తేరు గారు, తన సోదరి స్వస్థత పొందితే తాను తన జీవితాన్ని దైవ పరిచర్యకు అంకితం చేస్తానని ప్రార్థించారు. పై రెండు సంఘటనల ద్వారా ఆమె మిషను పరిచర్యలో ప్రవేశించడం జరిగింది. తన కుటుంబంలో వ్యతిరేకత ఉన్నప్పటికీ, 28 సంవత్సరాల వయస్సులో, 1980 ఆగస్టు 12 తారీఖున ఆమె ఎఫ్ఎంపిబిలో చేరారు.

మన సంస్థలో చేరినప్పుడు, ఆమె పశ్చిమోత్తర భారతదేశ ప్రాంతాలలో పరిచర్యను ప్రారంభించారు. వివాహానంతరం ఆమె తన భర్తతో కలిసి మహారాష్ట్రలోని అక్కలకువ, సేలంబ, కేవాడి, అంకలేశ్వర్ మరియు గుజరాత్‌లోని రాజ్‌పిప్ల, ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీ, తెలంగాణలోని పీపల్వాడ మిషన్ ఫీల్డ్‌లలో పరిచర్య చేశారు. వీరు బేతేలు బైబిల్ ఇన్స్టిట్యూట్ నందు కూడా కొంతకాలం పరిచర్య చేశారు. ఆ తర్వాత ఆరావళి, సహయాద్రి, భోపాల్ ప్రాంతాల్లోని మిషన్ ఫీల్డ్‌లలో పరిచర్యకు వెళ్లారు. 32 సంవత్సరాల పాటు దైవ పరిచర్య చేసిన శ్రీమతి ఎస్తేర్ గారు, 2012 జూన్ నెలలో పదవీ విరమణ చేశారు.

ఆ తర్వాతి సంవత్సరాల్లో శ్రీమతి ఎస్తేర్ గారు అనేక ఆరోగ్య సమస్యలతో పాటు క్యాన్సర్ వ్యాధి బారిన కూడా పడ్డారు. వైద్య చికిత్స నిమిత్తం ఆమె తన భర్తతో కలిసి చెన్నైకి తరలి వెళ్లడం జరిగింది. అక్కడి తాంబరం మొబిలైజేషన్ కార్యాలయంలో మానవ వనరుల అభివృద్ధి విభాగంలో పరిచర్య చేశారు. 2023 నవంబర్ నెలలో శ్రీ నతానియల్ గారు ప్రభువు పిలుపును అందుకున్న తర్వాత ఆమె ఆరోగ్యం మరింతగా క్షీణించింది. 2025 ఏప్రిల్ 8వ తారీఖున శ్రీమతి ఎస్తేర్ బేబి నతానియేల్ గారు కూడా ప్రభువు రాజ్యంలోనికి ప్రవేశించారు.

శ్రీమతి ఎస్తేర్ గారు, అన్ని సమయాల్లో ప్రతీ ఒక్కరితో కలగొలుపుగా ఉంటూ, దయతో జీవించేవారు. తన జీవితాన్ని ప్రభువు పరిచర్య కోసం అంకతం చేసిన ఆమె, ఇప్పుడు అనేకులకు సాక్షిగా నిలిచారు. ఆమె ప్రజల హృదయాలను మార్చి, రక్షణ మార్గంలోనికి వారిని తీసుకురావడం కోసం ఎంతో చురుకుగా పరిచర్య చేసేవారు. 2 తిమోతి 4:7లో పౌలు చెప్పినట్లు– "మంచి పోరాటం పోరాడితిని, నా పరుగు కడ ముట్టించితిని విశ్వాసమును కాపాడుకుంటిని" అన్నట్లు శ్రీమతి ఎస్తేరు గారు కూడా ఎంతో విశ్వాస్యతతో కూడిన సాక్ష్య జీవితాన్ని జీవించారు. వీరి కుటుంబ ఆదరణ కొరకు ప్రార్థించగలరు.

# ఖాజువాలా ఫీల్డు




రాజస్థాన్, భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్రం. 1800 సంవత్సరాలలో జార్జ్ థామస్ గారు దీనిని రాజ్ పుతనా అని పిలిచేవారు, ఆ తరువాత చరిత్రకారుడైన జేమ్స్ టాడ్ గారు ఈ ప్రాంతం రాజుల భూమి అని అర్థం వచ్చేటట్లు దీన్ని "రాజస్థాన్" అని పిలిచారు. చరిత్రపరంగా చూసినట్లైతే ఈ ప్రాంతమంతా రాజుల సంరక్షణలో ఉండేది. జైపూర్ ని రాజధానిగా కలిగిన ఈ రాష్ట్రం, పాకిస్తాన్ తో 1070 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దును కలిగి ఉంటుంది, దీన్నే రెడ్ క్లిఫ్ అని పిలుస్తారు. భౌగోళికంగా చూస్తే, రాజస్థాన్ కు ఉత్తరాన థార్ ఎడారి, ఘగ్గర్ నది మరియు పురాతన అరావళి శ్రేణులు హద్దులుగా ఉంటాయి. రాజస్థాన్ లో 41 జిల్లాలు ఉండగా, మౌంట్ అబూ ఈ రాష్ట్ర ఏకైక హిల్ స్టేషన్. మధ్యయుగ కాలంలో, రాజపుత్ర వంశ అధికారంలోకి రాకముందు, ఈ ప్రాంతం గిరిజన తెగలచే పరిపాలించబడింది. ఖాజువాలా ను గతంలో బెరియావాలి అని పిలిచేవారు. ఖాజువాలా, రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలోని ఒక పట్టణం. ఇది ఇండో-పాక్ సరిహద్దు నుండి 23 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. దాని పరిపాలన పరిధిలో 58 గ్రామాలు కలిగి, మధ్యతరహా పంచాయతీగా పనిచేస్తుంది. ఈ ప్రాంతం పొడి వాతావరణం, తీవ్రమైన ఉష్ణోగ్రత, తీవ్ర నీటి కొరతలను ఎదుర్కొంటూ ఉంటుంది, అందువలన ఈ ప్రాంతంలో పేదరికం, వలసలకు దారితీస్తూ ఉంటాయి. సవాళ్లు ఉన్నప్పటికీ, కాలువలూ నీటిపారుదలతో వ్యవసాయం వృద్ధి చెందుతూ ఉంది. ఈ ప్రాంతం ప్రధానంగా పత్తి మరియు గోధుమలను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాంతంలో ఆవాలు, నూనె మిల్లులు, పత్తి స్పిన్నింగ్ మిల్లులు, ఇటుక బట్టీలు మరియు జిప్సం ప్లాంట్లు కూడా ఉన్నాయి. సిక్కులు, మెగ్వాల్, బగారి, ప్రోహిత్, చౌదరి, భిల్ నాయక్, ముస్లింలు మరియు ఇతర జనాభాతో ఈ ప్రాంతం నిండి ఉంటుంది. వీరు మాట్లాడే భాషలు ముఖ్యంగా హిందీ, భగరి మరియు పంజాబీ.



2021లో శ్రీ. వి కుమార్ మరియు శ్రీ బోధర్ అమృత్ గార్లు చేసిన సర్వే తర్వాత ఖాజువాలాలో స్నేహితుల సావార్త్రిక ప్రార్థనా బృందం తన పరిచర్యను ప్రారంభించింది. శ్రీ వి కుమార్ మరియు శ్రీమతి ప్యాట్రీషియా కుమార్ గార్లు 04-04-2022 న భిల్నాయక్ మెగ్వాల్ మరియు భగారి ప్రజా సమూహాలపై దృష్టి సారించి పరిచర్య ప్రారంభించారు. ఈద్ రాందేవ్ మేళా మరియు కుల ఎసిర్ వంటి పండుగలు నిర్వహించే ఈ ప్రాంతంలో మసీదులు మరియు గురుద్వారాలు ఉంటాయి. ఖాజువాలా జనాభాలో అత్యధిక

శాతం మంది రైతులు లేదా దినసరి కూలీలు. ఖాజువాలాలో పురుషుల అక్షరాస్యతా శాతం 33.84% ఉండగా స్త్రీల అక్షరాస్యత శాతం 28.83 శాతంగా ఉంది. అంటే, భారతదేశ అక్షరాస్యతా శాతంతో పోల్చుకుంటే ఇది చాలా చాలా తక్కువ. అయితే, ఇక్కడి ప్రతీ గ్రామంలో ఒక పాఠశాల ఉంది, పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతారు. గతంలో ఏ మిషనరీలూ ఈ ప్రాంతాన్ని సువార్తతో చేరుకోలేదు, ఇప్పుడు కొంతమంది స్వతంత్ర పాస్టర్లు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారు. ప్రభావశీల ఔట్రీచ్‌లలో భాగంగా భజన్, సత్సంగ్ లు వ్యక్తిగత సువార్త నిర్వహించబడతాయి మరి యు దేవుని అద్భుత స్వస్థతల కారణంగా సువార్త పరిచర్య జరుగుతుంది. మజ్బి, పబ్రి మరియు సిక్కు తెగలలో నుండి అనేకులు విశ్వాసులయ్యారు.

గురు ఉద్యమాలు, మందిరాలు మరియు మసీదులే ఇక్కడి వారు క్రీస్తును అంగీకరించడానికి ఉన్న అడ్డంకులు. క్రైస్తవ మతం, విదేశీ మతం మరియు క్రైస్తవులు డబ్బు కోసం ప్రజలను మతం మారుస్తున్నారనే ఆలోచన కూడా అదనపు అడ్డంకుగా మారుతోంది. సమాజం మరియు బంధువుల కారణంగా చాలామంది యేసుపై ఉన్న తమ విశ్వాసాన్ని బహిరంగపరచడానికి ఇష్టపడరు. డబ్బు పై ఆశ కలిగిన పంజాబ్ కు చెందిన కొందరు స్వతంత్ర పాస్టర్లు తప్పుడు బోధలు చేస్తున్నారు.

అనుప్‌ఘర్ జిల్లా రవ్ల గ్రామానికి చెందిన శ్రీమతి మన్దీప్ కౌర్ గారే ఖాజువాల ఫీల్డ్ మొదటి విశ్వాసి. సంగారియా ఫీల్డు నుకేరా గ్రామానికి చెందిన శ్రీమతి పరంజిత్ కౌర్ ద్వారా పరిచయమైన ఈమె కుటుంబం 2022 సంవత్సరంలో సువార్తను అందుకుంది. అదే రోజు సాయంత్రం 7 గురు వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు మరియు 5గురు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు. వారికి ప్రాథమిక బైబిల్ సత్యాలు మరియు ప్రార్థనలు బోధించబడ్డాయి . శ్వాసలో తీవ్రమైన గురకతో బాధపడిన మన్దీప్, తీవ్ర అనారోగ్యానికి గురై మరణించింది. అయితే ఆమె కోడలు శ్రీమతి కుల్విందర్ కౌర్ మరియు ఆమె భర్తల ఎడతెగని ప్రార్థనల తర్వాత దేవుని హస్త స్పర్శతో ఆమె స్వస్థత పొందింది తద్వారా ఆమె హృదయం రక్షణకై తెరవడానికి సహాయం చేశాడు, సర్వశక్తివంతుడైన దేవుని నుండి కొత్త జీవితం పొందింది. ఆ కుటుంబం ఇప్పుడు తమ గ్రామంలో చురుకుగా సాక్ష్యమిస్తూ, విశ్వాసంలో కొనసాగుతుంది. రవ్ల లో ఆదివారం ఆరాధన క్రమం తప్పకుండా జరుగుతుంది. దయచేసి ఈ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.

ప్రార్థనాంశాలు

1. స్వతెగలలో నండి విశ్వాసులైన సువార్తికుల్ని పొందుటకు.
2. అంక్రేజ్ కౌర్ రక్షణార్థం.
3. 29 కె వై డి గ్రామానికి చెందిన సుక్‌ప్రీత్ కౌర్ మానసిక స్వస్థత కొరకు.
4. రవ్ల గ్రామానికి చెందిన కుల్విందర్ కౌర్ బ్రెయిన్ ట్యూమర్ నుండి స్వస్థత కొరకు
5. 2 కె వై డి ధని గ్రామానికి చెందిన సర్వన్ సింగ్ ఎడమ చేయి పక్షవాతం నుండి స్వస్థత కొరకు.
6. సందీప్ సింగ్ మరియు అతని కుటుంబమంతా క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించి, తమ విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగపరుచుట కొరకు.
7. సువార్త మరియు మిషనరీ యొక్క సాక్ష్యం వారి మధ్య ప్రచురించబడుతున్నప్పటికీ సువార్త వ్యాప్తికి అడ్డంకి గా ఉన్న సురేష్ చౌదరి, రమేష్, బాబుసింగ్, ప్రోహిత్ గణేష్ మారు మనస్సు కొరకు.
8. ఆరాధనా సమూహాలు చర్చిలుగా రూపాంతరం చెందేందుకు.
9. విశ్వాసులు దేవుని వాక్యంలో వృద్ధి పొందుటకు మరియు ప్రభువు నందు బలపడుటకు.
10. శ్రీ కుమార్ గారు, వారి భార్య శ్రీమతి ప్యాట్రీషియా తమిళ సెల్వి మరియు ఇద్దరు పిల్లలు మర్సియా మరియు గ్రేసియాలను మన ప్రార్థనలో గుర్తు చేసుకుందాం.






### పుట్టిన రోజు

బాబు బెంజమెన్, శ్రీమతి సిప్పోరా జీవరత్న జీరో, శ్రీమతి ప్రసోంసిత ఎఫ్రాయిం మల్లి, శ్రీమతి కొంకణి సుమిత్రాబెన్ క్రిస్టియన్, జె. జాన్ పెనిన్, పి.జె. మనోజ్, ఆర్. కింగ్లే లివింగ్‌స్టన్

## జమ్ము

### రాంఘర్

### జాన్ ఎజంగ్ & లిబెని ఎజంగ్

రాంనగర్ గ్రామానికి చెందిన బిట్టు గొంతు క్యాన్సర్ నుండి పొందిన స్వస్థతను బట్టి. గీత మరియు సంజయ్ కుమారుడు రత్లలై కడుపు నొప్పి నుండి స్వస్థత పొందారు. గత ఆర్థిక సంవత్సరంలో నాలుగు ఆరాధన సమూహాలు స్థాపించబడ్డాయి. దేవుని కృపతో స్థాపించబడిన బైబిల్ అధ్యయన సమూహాలను బట్టి.

పుర్మండల్, సిమిలియాల్ మరియు స్వాంక గ్రామాల ప్రజలు వారి మూఢ నమ్మకాల నుండి విముక్తి పొంది, నిజమైన ప్రభువును తెలుసుకోవడానికి. క్రైస్తవ పరిచర్యను తీవ్రంగా వ్యతిరేకించే సమూహాలు దేవుని శక్తితో నిరోధించబడటానికి. క్రైస్తవులు తమ సాక్ష్య జీవితం ద్వారా ఇతరులకు క్రీస్తును ప్రతిబింబించేలా చేయడానికి.

## జమ్ము

### బిద్యుత్ కుమార్ సింగ్

సువార్త ప్రకటనకు 4 గ్రామాలలో అనుకూల పరిస్థితులు ఉన్నాయి. కేశవ్ కుమార్ యేసుక్రీస్తు సువార్తను వినడానికి చాలా ఆసక్తిని చూపిస్తున్నాడు. రాత్రి సమావేశాలు 15 ప్రదేశాలలో మరియు సత్సంగ్ 12 ప్రదేశాలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించబడ్డాయి. బిస్నా గ్రామానికి చెందిన ఆర్తి దేవికి మరియు కువల్ గ్రామానికి చెందిన ఆర్తికి ప్రార్థనల ద్వారా ప్రభువు సురక్షితమైన ప్రసవన్నా దయచేశారు. మానసికరుగ్మతతో బాధపడుతున్న రిషవ్ కుమార్, హృదయపూర్వక ప్రార్థనల ద్వారా విముక్తిని పొందాడు.

పర్వీన్ దేవి తనకు తానుగా మంచి ఉద్యోగం పొందగలగాలి. బోస్బెంధార కుటుంబం దుష్టశక్తుల భయం నుండి విముక్తి పొందాలి. బజల్టా మరియు కరమధన గ్రామాలలో సువార్తకు ప్రభువు ద్వారాలు తెరవాలని. అనితా దేవి, గీతా దేవి, ప్రవీణ్ దేవి, పసిగల మరియు దీపక్ కుమార్ కుటుంబాలు తమ వెనుకబాటుతనం నుండి పశ్చాత్తాపపడి ప్రభువు వైపు తిరిగి రావాలని. సెబాని కుమారి మరియు కుషి కుమారి, విశ్వజీత్ కుమార్ లకు ప్రభువు మంచి క్రైస్తవ జీవిత భాగస్వాములను ఇవ్వాలని. కరణ్ కుమార్ ను ఇటుక బట్టీలో పనికి నియమించి, అతని నెల వారీ జీతాలను మోసం చేసిన ఏజెంట్ పశ్చాత్తాపం కోసం. కార్మికులు దోపిడీకి గురికాకుండా వారికి తగిన వేతనాలు పొందాలని ప్రార్థించండి.

మే
2
శుక్రవారం

***పుట్టిన రోజు***

శ్రీమతి లీసా పీటర్ అరులనందం, గాడ్విన్ కిరుబాకరన్, సునీల్ కుమార్, సుశీల్ హెబ్రోమ్, లతాబాయి కవపావ్రా

## రీసి

### అయ్యనార్ డేవిడ్ & మన్‌ప్రీత్ కౌర్

దేవుని కృపతో బౌని మరియు కేరళ గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. తల్వార్ గ్రామానికి చెందిన గుజ్జర్ సమాజ ప్రజలు సువార్త పట్ల ఆసక్తి చూపుతున్నారు.

మన మిషనరీ డేవిడ్ తల్లి ఎస్తేర్ కాంతమ్మకు రొమ్ము క్యాన్సర్‌కు శస్త్రచికిత్స చేయించుకుని ఇప్పుడు కీమోథెరపీ చేయించుకుంటున్నందున ఆమె పూర్తిగా కోలుకోవాలని. మన మిషనరీ మన్‌ప్రీత్ కౌర్ మైగ్రేన్ మరియు వెన్నుముక సమస్యల నుండి కోలుకోవాలని. పరిచర్యను వ్యతిరేకిస్తున్న వారి కొరకు. ఈ ప్రాంతంలోని ప్రజలు యేసుక్రీస్తు సువార్తను విని రక్షణ పొందునట్లు.

## నౌషేరా

### సాయిక్ శుబానీ ఎమి బ్యాక్యా

తరియాల గ్రామానికి చెందిన కలారాం మద్యానికి బానిసై మానసిక ఆరోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రి పాలయ్యాడు, ప్రార్థనల ఫలితంగా ఇప్పుడు తన వ్యసనం నుండి విముక్తి పొందాడు మరియు ఇప్పుడు తన కుటుంబంతో ప్రశాంతంగా జీవిస్తున్నాడు. పింకీ దేవి తన బంగారు చెవిపోగును పోగొట్టుకున్నప్పుడు ప్రార్థనల ద్వారా దానిని తిరిగి పొందగలిగింది.

తంగిరి గ్రామానికి చెందిన సాని మరియు సంజీవ్ సుమిత్ వారి మద్యవ్యసనం నుండి విముక్తి పొందాలని మరియు వారి కుటుంబంలో శాంతి కోసం. అగ్ని ప్రమాదంలో 80% కాలిన గాయాలు మరియు పేగు సమస్యలతో బాధపడుతున్న బోల్సాయ్‌కు దేవుడు అద్భుత స్వస్థత చేకూర్చాలని. కై గ్రామంలో చర్చి నిర్మించడానికి భూమిని త్వరలో రిజిస్టర్ చేయడానిక మరియు ఎటువంటి అడ్డంకులు లేకుండా బ్యాంకు ఖాతా తెరవాలని. సాతాను దుష్ట కార్యాలు మరియు ఈ ప్రాంతంలో ప్రబలంగా ఉన్న మూఢనమ్మకాలు తొలగి పోవాలని మరియు ఈ ప్రాంత అధికారుల కోసం ప్రార్థించండి.

## కృప మరియు కృప మాత్రమే

బోరాడి ఫీల్డ్‌లోని అంపాడు గ్రామానికి చెందిన ఆశారాం భాయ్ వ్యవసాయ భూమిలో పనిచేస్తుండగా, ఒక వ్యక్తి అతని దగ్గర ట్రాక్టర్ దున్నుతున్నాడు. ఆ సమయంలో, అకస్మాత్తుగా ట్రాక్టర్ ఇంజిన్‌కు అవసరమైన నీటి పైపు విరిగి పోయి వేడి నీరు అతని వైపుకు దూసుకు వచ్చింది. దేవుని దయవల్ల, వేడి నీరు అతని ముఖం మీద కాకుండా అతని శరీరం మీద చిమ్మింది మరియు అతను కొన్ని కాలిన గాయాలతో బయటపడ్డాడు. దేవునికి మహిమ కలుగుగాక!

## మే 3 శనివారం

### పుట్టిన రోజు

వి.పి. జెబరాజ్ శామ్యూల్, శ్రీమతి షీలా షణ్ముగం, సి. విక్టర్ జయశీలన్, ఎం. విను, శ్రీమతి వై. సరల్ ఝూన్సీరాణి జస్టిన్, శ్రీమతి ఎం. ఆనంది శంకర్

# హిమాచల్

## రాంపూర్

### డా జపావో గైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

3 కొత్త గ్రామాలలో సువార్తను పంచుకున్నాము. జగదీష్ తనపై భారంగా ఉన్న కుటుంబ సమస్యల నుండి విముక్తి పొందాడు. విశ్వాసులు దేవుని మహిమ కోసం లెంటెన్ ఉపవాస ప్రార్థనలలో ఆసక్తిగా పాల్గొన్నారు.

తమ దారిలో వచ్చే ఏవైనా అడ్డంకులను అధిగమించడానికి బహిరంగ విశ్వాస ఒప్పుకోలకు సిద్ధంగా ఉన్న వ్యక్తుల కోసం. మన విశ్వాసి రుంజ పిల్లలు తమ జీవితాల్లో మన ప్రభువు ప్రేమను రుచి చూడటానికి చర్చికి వెళ్లకుండా ఆమెను నిరోధించకుండునట్లు. కాళ్ళలో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న సంగీ దేవి స్వస్థత పొందడం కోసం. తన భార్యను కోల్పోయిన నోరురామ్ పై దైవిక ఓదార్పు కోసం. పోలీసు శాఖలో చేరాలని కోరుకునే లక్కీ మరియు సూరజ్ వారి కోరికలు నెరవేరడానికి ప్రభువు సహాయం చేయునట్లు. దుష్టశక్తుల బానిసత్వం నుండి విమల విముక్తి కోసం.

## రోప్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

తియుని ప్రాంతంలో ఆరాధన నిర్వహించడానికి మాకు ఒక స్థలాన్ని ఇచ్చినందుకు. మాతృదేవికి అకస్మాత్తుగా వచ్చిన ఛాతీ నొప్పి నుండి ప్రభువు స్వస్థత చేకూర్చాడు. ప్రార్థనల ఫలితంగా కడుపులోని కణితిని దేవుడు అదృశ్యం చేసాడు. ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలినప్పటికీ, దేవుడు అద్భుతంగా పప్పు మరియు ఆమె ఇంటివారిని అద్భుతంగా రక్షించాడు. పొలాట్ మరియు కౌని ప్రదేశాలలో రాత్రంతా ఉపవాస ప్రార్థన నిర్వహించాము. ప్రస్తుతం తెఖ్లి ప్రాంతంలో ప్రభువును ఆరాధిస్తున్న 3 కుటుంబాలను బట్టి.

అనిత, అంజలి మరియు సునీతలకు సాధారణ ప్రసవం కొరకు. న్యారు రాముక్ కడుపులో క్యాన్సర్ నుండి అద్భుతమైన స్వస్థత పొందాలని. రోమా ప్రాంతంలో ఆరాధన నిర్వహించడానికి సరైన స్థలం కోసం. నిర్మల దురాత్మబారి నుండి విముక్తి పొందాలని. గత సంవత్సరం నుండి చర్మ అలెర్జీలతో బాధపడుతున్న మన మిషనరీ సందీప్ ప్రభువు నుండి స్వస్థత పొందాలని.

**మే**

**4**

**ఆదివారం**

### పుట్టిన రోజు

శ్రీమతి హెప్సిబా సైరస్ శామ్యూల్, శ్రీమతి లీగర్ల్ మేరి గోల్డెన్ ఇన్బరాజ్, శ్రీమతి ఆర్. సీత ఐజక్, పి. జెబకుమార్, శ్రీమతి రౌత్ జెషోదాబెన్ ప్రమోద్ కుమార్, శ్రీమతి జెబశీలి డానియేల్ మార్వెల్‌రాజ్, శ్రీమతి ఏంజెలిన్ విఘ్నేశ్వరన్, అనిల్ కుమార్, నిరంజన్ కుమార్

# పంజాబ్

## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ & షకేనా

రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్న అవీకి చికిత్స చేసిన వైద్యులు అతని మనుగడకు ఎటువంటి ఆశను ఇవ్వలేదు. విశ్వాసులు చేరి అతని కోసం ప్రార్థించగా అద్భుతమైన స్వస్థతను పొందాడు మరియు ఈ రోజు అతను చర్చి ఆరాధనకు హాజరవుతున్నాడు. సువార్త ద్వారా బుధార్కేరా మరియు కుక్రానా గ్రామాలను చేరుకోగలిగాము. దేవుని మహిమ కోసం ఎటువంటి అడ్డంకులు లేకుండా విశ్వాసి కుమార్తె వివాహం జరిగేలా ప్రభువు సహాయం చేశాడు.

మన మిషనరీ యొక్క అత్తగారిని రక్త క్యాన్సర్ నుండి స్వస్థపరచునట్లు. మన విశ్వాసి సాజన్ విడిచిపెట్టి వెళ్ళిపోయిన భార్య పశ్చాత్తాపపడి తిరిగి కలుసుకోవాలని కోరుతున్నాడు. సామాజిక పరిణామాలకు భయపడి క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి భయపడే వ్యక్తుల కోసం. రైగట్ గ్రామంలోని విశ్వాసుల ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం. మన మిషనరీ చిన్న కుమార్తె ముఖంలోని తెల్లటి మచ్చలు నయం కావాలని.

## మాన్సా

### దేబబ్రత బిశ్వాస్ & మన్నా సింగ్

రెండు గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. దాదాపు 42 కుటుంబాలు ఉపవాసం ఉండి ప్రార్థనలు చేశాయి. దేవుని కృపతో మా ఇంటి పిల్లలందరూ వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. దుష్టాత్మ ఆధీనంలో ఉన్న సారంగిత్ స్వస్థత కోసం విశ్వాసులు కలిసి ప్రార్థించినప్పుడు, ప్రభువు విమోచనను అనుగ్రహించాడు. అతని కుటుంబం మొత్తం ఇప్పుడు యేసుక్రీస్తును వారి వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించింది. వివాహం కోసం తీవ్రంగా ప్రార్థిస్తున్న మాన్సాకు ప్రభువు మంచి జీవిత భాగస్వామిని అందించాడు. గత ఆర్థిక సంవత్సరంలో, పరిచర్యలో అనేక ప్రదేశాలలో ప్రభువు పురోగతిని ప్రసాదించాడు.

జందూగే, జీనీర్ మరియు కై గ్రామాలలో నిర్వహించిన సత్సంగ్‌లో మంచి ఆధ్యాత్మిక ఫలితాల కోసం. మాండ్రో, షార్కా, మెహాహార్ మరియు బోహా గ్రామాలలో జీసస్ ఫిల్మ్ చూసిన ప్రజలు తమ జీవితాల్లో క్రీస్తు ప్రేమను అనుభవించడానికి. మన్‌ప్రీత్ కిడ్నీ వ్యాధి మరియు మూత్రపిండాలలో రాళ్ల నుండి స్వస్థత పొందటానికి. మా మిషనరీ తల్లి కాంధారి గుండె వ్యాధి నుండి స్వస్థత పొందటానికి. మా మిషనరీ మన్నా సింగ్‌కు ప్రభువు సురక్షితమైన సుఖప్రసవాన్ని దయచేయునట్లు.

మే 5 సోమవారం

### పుట్టిన రోజు

బి. స్టీఫెన్ జయశీలన్, శ్రీమతి జెస్సీ జీవప్రభ డేవిడ్, ఆర్. పుష్పరాజ్, శ్రీమతి మాబెల్ వసంత కుమారి బాబురాజ్, ఎస్. భరణిధరన్

## అమృతార్

### చిత్తరంజన్ టాండీ & తేజస్వితా తాండీ

ప్రభువు మాకు 3 కొత్త పరిచయాలను అందించాడు. చాలా సంవత్సరాలుగా తల నొప్పితో బాధపడుతున్న కాసా గ్రామానికి చెందిన విశ్వాసి నిమో కౌర్ అద్భుతమైన స్వస్థతను పొందాడు. చర్చికి వెళ్లే మార్గంలో ప్రమాదంలో గాయపడిన పరమ్‌జీత్ కౌర్‌ను అద్భుతంగా రక్షించారు. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, సువార్తను పంచుకోవడానికి ప్రభువు అనేక అవకాశాలను ఇచ్చాడు. హెూసియార్ నగర్ ప్రాంతంలో పరిచర్య చేయడానికి జస్పాల్ సింగ్ సముఖతను వ్యక్తం చేస్తున్నాడు.

గత 20 సంవత్సరాలుగా మద్యానికి బానిసైన నరేంద్ర సింగ్, రోషన్ సింగ్, బోలా సింగ్ మరియు సోను సింగ్ దాని నుండి విముక్తి లభించాలని. హెర్నియాతో బాధపడుతున్న రాణి కౌర్ కు వైద్యం లభించాలని. చిన్న గ్రామంలో ఒక ఆరాధన బృందాన్ని స్థాపించడానికి తీసుకున్న ప్రయత్నాల కోసం. బహిరంగ విశ్వాస ఒప్పుకోలుకు సిద్ధమైన వారి ఆత్మీయ ఎదుగుదల కోసం. కాసా ప్రాంతంలో పరిచర్య చేయడానికి ప్రభువు నిబద్ధత కలిగిన వ్యక్తిని లేవనెత్తాలని. రాజా సాన్సి, ముల్లంగంగల్ చర్చిలలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని ప్రభువు దయచేయునట్లు.

## ఉత్తరాఖండ్

## మల్ధన్‌చూర్

### శిశు పాల్ & అనిత

థానోరి మరియు నబాయిపురా గ్రామాలలో సువార్తను పంచుకోవడానికి ప్రభువు సహాయాన్ని బట్టి. మోహన్ నగర్ గ్రామంలో మహిళా సమావేశం సమర్థవంతంగా నిర్వహించినందుకు. దురాత్మ బానిసత్వం నుండి అజయ్ మరియు కుల్వంద్ సింగ్ విముక్తి కోసం.

లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న మా మిషనరీ భార్య అనితకు అద్భుతమైన స్వస్థత లభించాలని. పారుమదార్ మరియు పామ్ నగర్ ప్రాంతాలలో పరిచర్య విస్తరణ కోసం. ప్రతాపూర్, బాగ్పూర్, దారి మరియు హల్దువా గ్రామాలలో ప్రభువు మాకు కొత్త పరిచయాలను అందించాలని. రాబోయే పిల్లలు మరియు యువత సమావేశాలు ఆధ్యాత్మిక ఆశీర్వాదంగా ఉండటానికి. మీనాక్షి, దర్మేంధర్, అనురాధ మరియు షేర్ సింగ్ క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. క్రైస్తవ పరిచర్యను వ్యతిరేకించే అనిల్రాజ్, గోపాల్, మల్గిత్ సింగ్ మరియు ప్రతాప్ సింగ్ మన ప్రభువు ప్రేమను రుచి చూడటానికి.

**మే 6**
**మంగళవారం**

**పుట్టిన రోజు**

ఎస్. రాజేంద్రన్, శ్రీమతి ఇ. క్రిస్టీ రాజన్, సంధ్యా నాయక్, డి. సామ్‌రాజ్, శ్రీమతి విమల డైసీ జాన్ పాల్ హారిస్, మెర్సీ నెమలియాన్‌మవి

# హర్యాన

## జీవన్ నగర్

### అలియాకిమ్ జెనా & దీపికా

షుగర్ లెవల్స్ అధికంగా ఉండటం వలన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కిరణ్ కౌర్ ప్రార్థనల ద్వారా అద్భుతంగా కోలుకున్నారు. లాంపి, అప్పుసేకర్, షేర్మార్గ్ మరియు దబావలి గ్రామాలలో 1000 గంటల గొలుసు ప్రార్థన విజయవంతంగా నిర్వహించబడింది. లోగర్ గ్రామానికి చెందిన రామన్ చేసిన ప్రార్థనలను ప్రభువు ఆలకించి, ఆయన కృపతో సొంత ట్రాక్టర్ కొనడానికి అవకాశం కల్పించాడు. ఈ ప్రాంతంలో ప్రబలంగా ఉన్న వైరల్ జ్వరం నుండి మిషనరీ కుటుంబాలను, స్థానిక సువార్తికుల కుటుంబాలకు ప్రభువు అనుగ్రహించిన రక్షణను బట్టి.

విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. ఈ ఫీల్డ్‌లో ఒక ఉపకేంద్రాన్ని స్థాపించడానికి తీసుకున్న ప్రయత్నాల ఫలించి తద్వారా పరిచర్య విస్తరించునట్లు. ప్రణాళికాబద్ధమైన సత్సంగ్ సమావేశాలు, బైబిల్ అధ్యయన బృందాలు, ప్రార్థన సమావేశాలు మరియు యేసు చలనచిత్ర ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మిషనరీ కుమారుడు యెహోయాకీమ్ మూలవ్యాధి నుండి స్వస్థత పొందాలని. ఈ ప్రాంతంలోని 22 ప్రజా సమూహాల మధ్య సువార్త పంచుకోబడుతున్నందున, ప్రభువు మా శ్రమను ఫలాలతో పరిచర్యను ఆశీర్వదించాలని.

# రాజస్థాన్

## హనుమాన్‌ఘర్

### ముధవతు రాజు & భూక్య ఝాన్సీ

సునీత ప్రార్థనల ద్వారా ఆమె సోదరుడికి కొత్త జీవితాన్ని పొందుకున్నాడు. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న జాక్సర్‌సింగ్ మరియు జ్వరంతో బాధపడుతున్న కిరణ్ కౌన్ ప్రార్థనల ద్వారా ప్రభువు నుండి స్వస్థత పొందుకున్నారు. అధిక రక్తపోటు మరియు మధుమేహం కారణంగా మరణశయ్యపై ఉన్న పరమసింగ్ ప్రార్థనల ద్వారా పూర్తిగా స్వస్థత పొందాడు.

పరిచర్యకు ఉన్న వ్యతిరేకతలు, ప్రతిఘటనలు తగ్గడానికి. గర్భిణీ స్త్రీ శారీరక బలహీనత నయమవడానికి. మరణించిన విశ్వాసి బోలారాం కుటుంబానికి ఆదరణ కొరకు. సామాజిక ప్రతిఘటన కారణంగా విశ్వాస మార్గం నుండి తమను తాము ఉపసంహరించుకునే ప్రజల కోసం. విశ్వాసులు ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు. శస్త్రచికిత్స చేయించుకున్న సోముని పూర్తి స్వస్థత కోసం. రంజిత్‌కు దేవుడు తగిన జీవిత భాగస్వామిని దయచేయునట్లు.

మే
7
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి గుణసెల్వి ఫ్లోరెన్స్ సుధహరన్, సమరేంద్ర సింగ్, జె. డానియేల్ అరుల్‌మణి, శ్రీమతి మేనగ గోపికృష్ణన్, ఎస్. కుమారవెల్, శ్రీమతి నహోమి రాజం సా భునియా

## టపుకర

### డేనియల్ మార్వెల్ రాజ్ & జెబసీలి

మరణశయ్యపై ఉన్న షహబాత్ గ్రామానికి చెందిన నవ్య మామ కోసం అందరు ప్రార్థించగా ప్రభువు అద్భుతంగా స్వస్థపరిచారు. బైబిల్ తరగతుల్లో చురుకుగా పాల్గొని ప్రార్థన చేసి, దేవుని కృపతో మంచి జీతంతో ఉద్యోగం పొందిన దిరియావాస్ గ్రామానికి చెందిన బవన్‌ను బట్టి. విడాకుల కోసం కోర్టుకు వెళ్లిన ప్రీతి, విశ్వాసుల ప్రార్థనల కారణంగా తన మనసు మార్చుకుని ఇప్పుడు తన భర్తతో నివసిస్తోంది. లాక్‌డౌన్ తర్వాత గతంలో తన వ్యాపారాన్ని తిరిగి ప్రారంభించలేకపోయిన సరిత తన దుకాణాన్ని తిరిగి తెరవడానికి ప్రభువు సహాయం చేశాడు. ప్రార్థనల ద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది నుండి స్వస్థత పొందిన పూజ.

ప్రభుత్వ పరీక్షలకు హాజరైన మన విశ్వాసులైన విజయ్, అను మరియు రామకన్యలకు మంచి ఉద్యోగ అవకాశాలు రావాలని. విశ్వాసులైన రేఖకు సాధారణ ప్రసవం జరగాలని. ఇస్రోతా గ్రామంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి తర్వాత ఒకరు మరణించడంతో నిరాశకు గురైన పూనమ్, మనీషా, సంగీత మరియు రేష్మకు ఓదార్పు కొరకు. ఈ నెలలో పంటలు కోయబోతున్న విశ్వాసులకు మంచి దిగుబడి రావాలని అలాగే పంటకు సరైన వాతావరణ పరిస్థితులను దేవుడు అనుగ్రహించునట్లు. రాయ్ సిక్కు సమాజ విశ్వాసులు మరియు మిషనరీలు ఎదుర్కొంటున్న సామాజిక వ్యతిరేకతల కొరకు.

# ఉత్తరప్రదేశ్

## జలౌన్

### రాకేష్ రతీలాల్ గావిత్ & ఇర్గార్ రేష్మా మారుతి

రాత్రి సమావేశాలు, సువార్త సమావేశాలు, చిన్న ప్రార్థనా బృందాలు మరియు విశ్వాసుల ప్రార్థనా బృందాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా నిర్వహించబడుతున్నాయి. దేవుని సహాయంతో ప్రారంభించబడిన కొత్త ప్రార్థనా మందిరాలను బట్టి. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన కొత్త విశ్వాసులకు మరియు వారి కుటుంబాలను బట్టి.

సంతానం కొరకు చూస్తున్న హేమలత-దినేష్ లను ప్రభువు ఆశీర్వదించాలని. గుండె జబ్బు నుండి రాంబహదూర్ మరియు శారీరక వ్యాధి నుండి రాంగాంధీ స్వస్థత కోసం. జ్వరంతో బాధపడుతున్న ఒక సంవత్సరం వయసున్న శిశువు జాన్వి మరియు టిబితో బాధపడుతున్న పిడోలి స్వస్థత పొందాలని. గ్రామాలలో సువార్త ప్రకటన కొరకు. సువార్తను తీవ్రంగా వ్యతిరేకించే వారి పశ్చాత్తాపం కోసం.

**మే**
**8**
**గురువారం**

*పుట్టిన రోజు*

వై. జస్టిన్, శ్రీమతి నిరుపమ ఖోస్లా నాథన్ కుమార్

## భర్తన

### ఎస్ రాజన్ & జెబ మలర్

కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న జాన్వికి మరియు డెంగ్యూతో బాధపడుతున్న మనీషాకు వైద్యం లభించినందుకు. ఒక ప్రమాదం నుండి విశ్వాసి సంజీవ్ అద్భుతంగా రక్షించబడ్డాడు. దేవుని దయతో దుష్టశక్తుల బారి నుండి విముక్తి పొందిన అనిత, రాంవీర్ మరియు విల్మా. ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ ప్రోగ్రాం మంచిగా నిర్వహించబడింది.

మేఘన చర్చి మరియు సువార్తికులు విజయ్ కుమార్, జయకరణ్, శ్యాంసుందర్ మరియు చర్చి నాయకుడు తులసీరాంపై నమోదైన కేసులు త్వరలో మూసివేయబడాలని. పక్షవాతంతో బాధపడుతున్న రాంపెడిసింగ్ స్వస్థపరచబడాలని. గీత, అనిల్ దురాత్మ నుండి విముక్తి పొందాలని. సంధ్యకు తగిన జీవిత భాగస్వామి కొరకు. సర్వేష్ మరియు కుటుంబం కూడా చర్చి కార్యకలాపాలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. దేవుడు వారిని తన మహిమ కోసం ఉపయోగించుకోవాలని.

# మధ్యప్రదేశ్

## ధరిణి: ఖండ్వా బాయ్స్, గర్ల్స్ హాస్టల్

### ఎగలైవన్ జేమ్స్ & బెరిల్

దేవుని కృపతో షక్పురా గ్రామంలో కొత్త ఆరాధన బృందం ఏర్పాటు చేసినందుకు. జిల్పివర్ మరియు జమాపాలియా గ్రామాలలో సువార్త ప్రకటనకు ద్వారాలు తెరిచినందుకు. పట్టోండ గ్రామంలో రెండు నెలల వయసున్న చిన్నారికి మూత్రపిండాలలో వాపు ఉన్నట్లు నిర్ధారణ అయినప్పుడు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా శస్త్రచికిత్స లేకుండా మిషనరీలు మరియు విశ్వాసుల ప్రార్థనల ద్వారా పూర్తిగా నయం అయినందుకు. జోతి యాదవ్ చర్మ వ్యాధి మరియు కాళ్ళ గాయాల నుండి ప్రార్థనలు మరియు దేవుని కృప ద్వారా స్వస్థత పొందినందుకు. ప్రార్థనల ద్వారా తన మూత్రపిండాల వ్యాధి నుండి స్వస్థత పొందిన 5 సంవత్సరాల కార్తీక్.

ఆహార నాళంలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న లీలాబాయి స్వస్థత కోసం. వివిధ వ్యాధులతో బాధపడుతున్న షోబాయి కోసం. రుమాటిజంతో బాధపడుతున్న వత్సలాబాయి కోసం. ఒక సంవత్సరం వయసున్న పుతన్ నోటి ఇన్ఫెక్షన్ నుండి స్వస్థత కొరకు. నాగత్ మరియు ముకేట్ గ్రామాలలో మిషనరీ పనిని వ్యతిరేకించే వారి కొరకు. సంజయ్ మార్షల్ ఒక దురాత్మబారి నుండి విముక్తి పొందాలని.

**మే**

**9**

**శుక్రవారం**

### పుట్టిన రోజు

శ్రీమతి ముత్తు సెల్వి సెంథిల్ కుమార్, వఘేరా
ప్రమోద్‌కుమార్ ధర్మాభాయ్

# అస్సాం

## లఖింపూర్

### అరోన్సింగ్ నర్జారీ & రీనా

దేవుని కృప ద్వారా కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. రాత్రి సమావేశాల ద్వారా ప్రోత్సహించబడిన విశ్వాసులను బట్టి. మన స్థానిక సువార్తికుడి భార్య అనారోగ్యం నుండి దైవిక స్వస్థతను బట్టి. గత నెలలో ప్రణాళిక చేయబడిన అన్ని సమావేశాలు ప్రభువు సహాయంతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

కొత్త విశ్వాసుల ఆత్మీయ ఎదుగుల కొరకు. 7 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య ఎటువంటి అడ్డంకులు లేకుండా జరగడానికి. కొత్త ప్రార్థనా బృందాలను స్థాపించడానికి తీసుకున్న ప్రయత్నాలు ఫలించునట్లు. మద్యానికి బానిసైన పెపుల్ మరియు బాబుల్ సుంగ్రాంగ్ విముక్తి పొందటానికి. మన స్థానిక సువార్తికుడి భార్య ఆధ్యాత్మిక వృద్ధికి మరియు ఆమె పరిచర్యలో ఆసక్తిగా పాల్గొనడానికి. నరేన్ షిండే మరియు సురభి షిండే తమ చుట్టూ ఉన్న హింసల మధ్య కూడా తమ విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి.

## గోగముఖ్ ధాఖువాకనా (కొత్త)

### డెన్సింగ్ ఆర్ & కవిత

మూర్ఛ మరియు నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న లోకీ నోరాక్, విశ్వాసుల ఉపవాసం మరియు ప్రార్థన ద్వారా పూర్తిగా స్వస్థత పొందాడు మరియు ఇప్పుడు యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. గోలిగన్, పాలి చపోరి, కమాన్ చపోరి మరియు రెహూం చపోరి అనే కొత్త గ్రామాలలో సువార్తను ప్రకటించడానికి దేవుడు తలుపులు తెరిచాడు. కడుపులో తిత్తి కారణంగా తినలేకపోవడం, తీవ్రమైన నొప్పులతో బాధపడుతున్న జయపాధిని దేవుడు అద్భుతంగా స్వస్థపరిచాడు. ఓకోనకాంగ్ సంక్రాన్ మరియు కుటుంబం ఇతర ఆచారాలు పాటిస్తూ జీవనోపాధిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులలో యేసుక్రీస్తును అంగీకరించిన తర్వాత, వారి కుటుంబ పరిస్థితిని ప్రభువు మెరుగుపర్చారు.

మాదకద్రవ్య వ్యసనం కారణంగా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిబుతేయికి కొరకు. కాంబోతికి ప్రభువు సంతానాన్ని అనుగ్రహించునట్లు. మెమోరికమన్‌ను కంటి సమస్యలు మరియు కాళ్ళ నొప్పుల నుండి దేవుడు స్వస్థపరచాలని. హాధియుమోరా గ్రామంలో ఆరాధనకు కూడుకోవడానికి ఉన్న వ్యతిరేకతలు తొలగిపోవునట్లు. చెంగలినుట్టి గ్రామంలో వెదురుతో చేసిన చర్చి పైకప్పు తుఫానుల కారణంగా ధ్వంసమైనందున కొత్త చర్చి త్వరలో నిర్మించబడాలని.

మే
10
శనివారం

**పుట్టిన రోజు**

కెన్నెత్ కరియప్ప, శ్రీమతి రత్నమ్మ, సంధ్యా నాయక్, శ్రీమతి జయగౌరి సిబి సెల్విన్, శ్రీమతి శాంతమ్మల్ జాన్సన్, వుంబియాక్ లాల, శ్రీమతి చరణి దిహే, శ్రీమతి షీబా పుష్పరాణి జాన్ పెనిన్, జి. హెన్రీ సోలోమోన్, బంగారు నాయుడు, శ్రీమతి రష్మి ప్రవ ప్రతాప్ రహాంగ్, శ్రీమతి ఎస్. సంగీత జెసింత ఇమ్మానుయేల్, ఎస్. డానియేల్ ధనసింగ్

# జార్ఖండ్

## గంగుపడ చిల్డ్రన్ హోం

### ఎవెలిన్ పకియా & ఎస్తేర్ సావిత్రి

వార్షిక పరీక్షలు విజయవంతంగా రాసిన మా ఇంటి విద్యార్థులందరిని బట్టి. మా ప్రాంగణంలో ఆడుకోవడానికి ఆట స్థలం లేకపోయినా, వారు పాల్గొన్న క్రీడా పోటీలలో దాదాపు 15 బహుమతులు గెలుచుకునేలా ప్రభువు మా విద్యార్థులకు సహాయం చేశాడు. మా కొత్త భవనంలో నిర్మాణ పనులు బాగా జరుగుతున్నాయి.

మా ఇంటి పిల్లలు ప్రిసిల్లా (7వ తరగతి), మరియం(5వ తరగతి) వారి తల్లి అనారోగ్యం కారణంగా మరణించగా వారి ఆదరణ కొరకు. వేసవి నెలల్లో నెలకొన్న నీటి కొరతను అధిగమించడానికి. ఈ వేడి వాతావరణంలో ప్రబలంగా ఉన్న గవదబిళ్ళలు, చికెన్ పాక్స్ మరియు మలేరియా నుండి పిల్లల భద్రత కొరకు. సెలవుల కోసం తమ ఇళ్లకు తిరిగి వచ్చిన మా పిల్లల ఆధ్యాత్మిక మరియు శారీరక ఆరోగ్యం కోసం. ఫీజుల పెంపు కారణంగా పిల్లల విద్యకు ఆటంకం కలగకుండునట్లు. పాఠశాల పిల్లలకు ఆహారం, యూనిఫాంలు మరియు పుస్తకాల ఏర్పాటు కోసం.

## ఆయన రెక్కల నీడలో

హనుమాన్‌ఘర్ ఫీల్డ్‌లో పనిచేస్తున్న మన మిషనరీ రాజు నాయక్ అనారోగ్యంతో ఉన్న తన తల్లిని సందర్శించి తిరిగి వస్తుండగా, హనుమాన్‌ఘర్ పోలీస్ ఆఫీసర్ డిఎస్పీ అతనికి మూడుసార్లు ఫోన్ చేసి చర్చి రిజిస్టర్, విశ్వాసుల వివరాలు మొదలైనవి అడిగారు. అప్పుడు అతను తన మిషన్ ఫీల్డ్‌లో ఏదో తప్పు జరిగిందని గ్రహించాడు. అదే సమయంలో, వారు రిజర్వేషన్ లేకుండా తమ అనారోగ్య పిల్లలతో ప్రయాణిస్తున్నారు. కాబట్టి, వారు ఈలోగా వారి తల్లి ఇంటికి తిరిగి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. పిల్లలు వారి తల్లి ఇంట్లో ఒంటరిగా ఉన్నారు. అప్పుడు అక్కడి విశ్వాసులు అతనికి ఫోన్ చేసి, పోలీసులు తమ దాఖలును దర్యాప్తు చేస్తున్నారని మరియు మూడు రోజులుగా మిషనరీ ఎక్కడ ఉన్నారో మరియు అతని కాంటాక్ట్ నంబర్ల గురించి విచారిస్తున్నారని మరియు అందువల్ల అతన్ని అడిగారని చెప్పారు. కొన్ని రోజుల తర్వాత తిరిగి రండి. ఈ ఉద్రిక్త పరిస్థితి మారాలని మరియు మన మిషనరీ స్వేచ్ఛగా పరిచర్య చేయ గలుగునట్లు ప్రార్థిద్దాం !

**మే 11**
**ఆదివారం**

*పుట్టిన రోజు*

శ్రీమతి జోన్స్ స్వీట్లిన్ పాల్ డానియేల్, అగస్టస్ పుష్పరాజ్,
వి. ఆనంద కుమార్ సెల్వరాజ్,
శ్రీమతి జె. జెన్సి శాంతకుమార్

## నోనిహాట్

### ఎం బెన్‌పర్ & మేరీ ఝాన్సీరాణి

చెట్టు మీద నుండి కిందపడి తన రహస్య భాగంలో నరాల గాయంతో ధేలాల్ ముర్ము మరణానికి చేరువలో ఉన్నప్పటికీ, ప్రార్థనల ద్వారా అద్భుతంగా తిరిగి స్వస్థత పొందాడు. కాందిని మరాండి యొక్క గర్భాశయంలో ఉన్న కణితి శస్త్రచికిత్స ద్వారా సురక్షితంగా తొలగించబడింది. కామెర్లు నుండి బహాముని హాంసధా ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. 9 ప్రదేశాలలో ఆధ్యాత్మిక పునరుజ్జీవన శిబిరాలు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. పక్షవాతం వలన మంచం పట్టిన దలామై ప్రార్థనల కారణంగా స్వస్థత పొందాడు మరియు ఇప్పుడు చర్చికి నడవగలుగుతున్నాడు.

జీత్‌లాల్ టుడు, దివాసి సోరెన్ మరియు బుత్లాల్ సోరెన్ నిరాశ నుండి విముక్తి కోసం. పక్షవాతం మరియు మూర్ఛ నుండి మన కొత్త విశ్వాసి బాబాయ్ ముర్ము, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ నుండి సోనాలాల్ కిస్కు, మూర్ఛ నుండి బాబులు హన్స్‌డా, మూత్రపిండాల వ్యాధి నుండి దోర్బారి ముర్ము స్వస్థత కోసం. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బక్కు హెంబ్రోమ్ కుటుంబ ఓదార్పు కోసం. దమ్కా మరియు పరమాసియా సంఘాల చర్చి పెద్దలు దేవుని వాక్యంతో తమను తాము కాపాడుకోవడానికి.

## కైరబాని చిల్డ్రన్ హోం

### మనోజ్ కుమార్ పానీ & సంధాని పానీ

మా హోం పిల్లలకు బైబిల్ తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించబడుతున్నాయి. విబిఎస్‌లో నిర్వహించిన బైబిల్ పోటీలో మా పిల్లలు మొదటి స్థానంలో నిలిచారు. నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో సుమారు 70 మంది పాల్గొన్నారు. మా హోం పిల్లలకు ఉన్న అవకాశాల పట్ల అవగాహన పెంచడానికి ఉన్నత విద్య కోసం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించబడింది.

12వ తరగతి పూర్తి చేసిన 7గురు విద్యార్థులు దేవుని చిత్తానికి అనుగుణంగా తమ కళాశాల మరియు కోర్సులను జాగ్రత్తగా ఎంచుకోవడానికి. ఇంగ్లీష్ సబ్జెక్టుతో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల కొరకు. వేసవి నెలల్లో నీటి కొరతను అధిగమించడానికి. ప్రభువు మా పిల్లలపై ప్రోత్సాహకరమైన స్ఫూర్తిని కుమ్మరించాలని, తద్వారా వారు ఆసక్తిగా మా హోం లో ఉండి తమ చదువులను కొనసాగించాలని. కాలు విరిగిన కారణంగా బాధపడుతున్న ధోరం దేవ్ హెంబ్రోమ్ స్వస్థత కోసం. మా హోంలోని స్టాఫ్ ఉత్సాహంగా సేవ చేయడానికి మరియు వారిని మంచి ఆరోగ్యంతో కాపాడటానికి.

మే
12
సోమవారం

**పుట్టిన రోజు**

కె. కుమార్ పాల్, శ్రీమతి మిథిలేష్ దీపార్తన

## టెలో

### అరులానందం & లిసా పీటర్

ఒక పెద్ద ప్రమాదం నుండి తొండి గ్రామానికి చెందిన రమేష్ సోరెన్‌ను ప్రభువు అద్భుతంగా రక్షించారు. గత ఒక సంవత్సరం నుండి తన సొంత ఇంటి కోసం ప్రార్థిస్తున్న మార్తా హెమ్బ్రోమ్‌కు దేవుని దయతో ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయబడింది. విషపూరిత పాము కాటు నుండి దేవుడు అక్నేషిష్‌ను రక్షించారు. 3800 మందికి పైగా హాజరై ఆశీర్వదించబడిన కుట్టిపెర గ్రామంలో నిర్వహించిన మేళా. మానసికంగా బాధపడుతున్న పాల్ గ్రామానికి చెందిన మోసెస్ హన్స్‌డా కోసం, గ్రామంలోని విశ్వాసులు ప్రతిరోజూ అతని కోసం ప్రార్థించడంతో పూర్తిగా కోలుకున్నాడు.

కొత్త విశ్వాసులు క్రీస్తు జ్ఞానంలో ఎదగడానికి. కొండలలో నిర్వహించబడే రాత్రి ప్రార్థన సమావేశాలలో ఎక్కువ మంది పాల్గొనడానికి. మూట్లీ, రోన్సారా మరియు పాథోర్కటా ఆరాధన బృందాలలో పాల్గొనే ప్రజలు ఆత్మీయ ఎదుగుదల కొరకు. రోజెన్ ప్రాంతంలో డే కేర్ సెంటర్‌ను నడపడానికి దేవుడు తగిన స్థలాన్ని అనుగ్రహించునట్లు. రంగా చర్చిలోని పెద్దలు పప్పు బాస్కి, బర్నబాస్ హన్స్‌డక్, ప్రిస్సిల్లా బాస్కి మరియు రాజోన్ చర్చిలోని శాంతి ముర్ము క్షయవ్యాధి నుండి స్వస్థత పొందాలని. త్వరలో చర్చిలు నిర్మించబడాలని, మిషనరీ పని విస్తరించాలని మరియు రాజోన్, కెరాసోల్, ముర్గబాని మరియు కల్డా గ్రామాలలో దేవుడు మరిన్ని మిషనరీ స్వచ్ఛంద సేవకులను తీసుకువచ్చునట్లు.

## అమలగాచి

### గజెన్ చంప్‌మరీ & రోషిలా మోచాహ్రీ

సిల్కావన్ చర్చికి చెందిన 30 మంది విశ్వాసులు గుమిగూడి ప్రార్థన చేస్తున్నప్పుడు, పైకప్పు నుండి జారిపోతున్న విషపు పాము విశ్వాసుల పై పడినప్పుడు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రభువు కాపాడారు. విశ్వాసుల ఆధ్యాత్మిక మేళా సమర్థవంతంగా నిర్వహించబడింది. సుమన్ బహారియా అనే చిన్నారి తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పుడు, ప్రార్థనలకు ప్రతిస్పందనగా ప్రభువు ఆమెను అద్భుతంగా స్వస్థపరిచాడు.

జిర్లి గ్రామంలో విశ్వాసులపై ప్రబలంగా ఉన్న వ్యతిరేకత ఆగిపోవడానికి. విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండడానికి. విబిఎస్ మరియు యువజన శిబిరం ఒక ఆశీర్వాదంగా ఉండటానికి. ప్రస్తుతం ఉన్న కరువు పరిస్థితులు తగ్గడానికి. వయోజన అక్షరాస్యత కార్యక్రమం రాబోయే రోజుల్లో ప్రభావవంతంగా ఉండటానికి. సామ్యూల్ బహారియా మరియు లూక్ బహారియా కుటుంబాలకు ప్రభువు పిల్లలను అనుగ్రహించునట్లు. సంబహార్ గ్రామంలో ఆరాధన బృందాన్ని నడిపించడానికి ప్రభువు స్వచ్ఛంద సువార్తికులను నడిపించునట్లు. పరిచర్యకు ఆటంకాలు కలిగించే మాంత్రికులు జామా, డోకోలా, సిబు, లెంటో, కాంప్లా, పాబోమ్, జిర్కో మరియు సునీల్ కోసం.

**మే 13**
**మంగళవారం**

### *పుట్టిన రోజు*

టి. ఆల్బిన్, ఇ. మిత్రన్, ఎ. రమేష్ వేల్‌రాజ్, నెహెమ్యా యు. ముత్తయ్య శామ్యూల్, శ్రీమతి పంకజం హరిబాబు గుండ్ర, శ్రీమతి హన్నా మేరి ప్లెస్సర్ రాజేంద్రన్

## రాజమహల్ కమ్యూనిటీ కళాశాల

### స్టాలిన్ జీవా & సెల్వ రాణి

మన మిషనరీలను, కళాశాల సిబ్బందిని మరియు విద్యార్థులను విషపూరిత కీటకాలు, పాములు మరియు ఎలాంటి ప్రమాదాలు లేకుండా ప్రభువు కాపాడారు. విద్యార్థులు చదువులలో మరియు ఆటలలో రాణిస్తున్నారు. కమ్యూనిటీ కళాశాల యొక్క అన్ని అవసరాలు ప్రభువు కృపలో తీర్చబడుతున్నాయి.

రాబోయే విద్యా సంవత్సరంలో కంప్యూటర్, నర్సింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు వెల్డింగ్ వంటి శిక్షణా కోర్సులలో మరిన్ని ప్రవేశాలు పొందడానికి. కంప్యూటర్ మరియు నర్సింగ్ కోర్సులను బోధించడానికి దేవుడు మరింత అంకితభావంతో కూడిన ఉపాధ్యాయులను తీసుకువచ్చునట్లు. కొత్త విద్యార్థుల విద్య మరియు రక్షణ కోసం. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న స్టాలిన్ జీవా మరియు సెల్వా స్టాలిన్ పూర్తి స్వస్థత కోసం. ప్రార్థనా మందిరం పైకప్పు పునరుద్ధరణకు అవసరతలు కొరకు. కాంపౌండ్ గోడలు మరియు బాయ్స్ హాస్టల్ నిర్మించడానికి అనుమతి మంజూరు కొరకు

## బర్హర్వా పత్నా చిల్డ్రన్ హోం

### పీటర్ ప్రభాకరన్ & విమల

దేవుని కృప వలన, 3 చోట్ల లెంటెన్ ఉపవాస ప్రార్థన, 3 చోట్ల చర్చి పెద్దల సమావేశం, విశ్వాసులు మరియు విబిఎస్ ఉపాధ్యాయుల శిక్షణ, మరియు విశ్వాసుల పిల్లలకు నిర్ధారణ తరగతులు జరిగాయి. వ్యాధులతో బాధపడుతున్న బాబుధన్ సోరెన్, సోనా కిస్కు మరియం ముర్ము, సోహాకిని హన్స్‌డా మరియు సీమోన్ కిస్కులకు దేవుడు ఇచ్చిన స్వస్థతను బట్టి.

ప్రస్తుతం మద్యం వ్యాపారం చేస్తున్న కొంతమంది విశ్వాసులకు ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలను కల్పించడం ద్వారా దేవుడు ఆర్థిక అవసరాలను తీర్చాలని. బర్మాసియా మరియు జిదియా ఆరాధన బృందాలను పునరుద్ధరించాలని. గెస్ట్రో చర్చిని పునర్నిర్మించాలని. సిముల్తాప్, కువార్‌పూర్, జుమూర్, సూచి మరియు కోకారా గ్రామాలలో చర్చిలను నిర్మించడానికి తగిన భూమి కొరకు. సోకాని ముర్ము, గెస్ట్రో మరియు కలసర్ ఆరోగ్య బలహీనతల నుండి స్వస్థత కొరకు. హాస్టల్‌లోని 210 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఫీజు చెల్లించాలని.

మే
14
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

పుట్టిన రోజు

శ్రీమతి జ్ఞానపుష్పం అరుల్‌రాజ్, వినోద్ కుమార్ సింగ్, కె. రవి, శ్రీమతి మమత తిమ్మన్న

## మహారో

### ఇమ్మాన్యుయేల్ కార్తీ & జ్యోతిలక్ష్మి

శివకోల్ గ్రామానికి చెందిన శివలాల్ పూజార్ కుమార్తె విషపూరిత పాము కాటుకు గురైనప్పుడు ప్రార్థనల ద్వారా రక్షించబడింది. తన విశ్వాసంలో వెనకకు జారి తల్లిదండ్రులను చర్చికి వెళ్లకుండా నిషేధించిన పమాండియా గ్రామానికి చెందిన రంజిత్ పూజార్ కోసం విశ్వాసులు తీవ్రంగా ప్రార్థించగా ప్రభువు అతని హృదయాన్ని మార్చారు. సువార్త పట్ల ఆసక్తి చూపే ప్రజలు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. పస్థిరా గ్రామానికి చెందిన చంద్రకాంతికి కిడ్నీల సమస్య నుండి స్వస్థత కొరకు. ఉన్నత విద్యను అభ్యసించబోయే విద్యార్థులు దేవుని చిత్తానికి అనుగుణంగా కోర్సును ఎంచుకోవాలని. యువత వివిధ వ్యసనాల నుండి విముక్తి పొంది రక్షణ పొందుకునేటట్లు ప్రార్థిద్దాం.

## పశ్చిమ బెంగాల్

## తపన్

### హరమోహన్ ప్రభుదాస్ నాయక్ & సుసమా పానీ

గత ఆర్థిక సంవత్సరంలో అనేక గ్రామాలలో సువార్త ప్రకటన జరిగినందుకు. ముక్కులో పండు నుండి జైదీప్ ముర్ము మరియు పక్షవాతం నుండి బజయ్ సోరెన్ స్వస్థత పొందారు. పరుల్ టుడు సుఖప్రసవాన్ని బట్టి.

చర్చికి హాజరు కావడం మానేసిన శ్రీమోల్ మరియు జతిన్ కిస్కు వారి పాత కార్యకలాపాలను విడిచిపెట్టి తిరిగి విశ్వాసంలోకి రావాలని. తపన్ ఫీల్డ్‌లో పరిచర్య చేయడానికి ప్రభువు నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులను లేవనెత్తాలని. ఛాతీ నొప్పి నుండి సబీనా హెంబ్రోమ్, చేతుల్లో బాధాకరమైన నొప్పి నుండి లక్కీ టుడు, మూర్ఛ నుండి అందలాల్ టుడు మరియు 4 నెలలుగా కాళ్ళ నొప్పితో బాధపడుతున్న మైకా టుడు స్వస్థత కోసం. దేదుల్ముడ గ్రామానికి చెందిన ఫిలేమోన్ ముర్ము మరియు పరమేశ్వర్ ముర్ము యొక్క రక్షణ కోసం.

### శత్రువు ముందు మనల్ని పైకి లేపు దేవుడు!

కర్ణాటకలోని నిడగుండికి చెందిన విశ్వాసి విజయలక్ష్మి తన గ్రామంలోని బల్వాడిలో పనిచేసేది. అయితే ఒక క్రైస్తవురాలిగా, సువార్తను వ్యతిరేకించే వారు పిల్లలకు సరిగ్గా ఆహారం పెట్టడం లేదా పాఠాలు చెప్పడం లేదని తప్పుడు ఆరోపణలు చేయడంతో ఆమె ఉద్యోగం కోల్పోయింది. దీనికి నిరుత్సాహంగా, విజయలక్ష్మి రోజూ ప్రార్థన చేస్తూనే ఉండి, చట్టపరమైన చర్య తీసుకుని, కోర్టులో కేసు వేసింది. విజయవంతమైన మలుపులో, ఆమె పనిలో ఎవరూ జోక్యం చేసుకోకూడదని కోర్టు తీర్పు ఇచ్చింది. గ్రామంలో దేవుని నామం మహిమపరచబడింది. హల్లెలూయా!

**మే**

**15**

గురువారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఝాన్సీ రాజేంద్రన్, థామస్ మాథ్యూ, డి. బాబు పుష్పరాజ్, శ్రీమతి శాంతి జ్ఞానపండితన్, శ్రీమతి సెల్వరాణి భరణిధరన్, శ్రీమతి లక్ష్మి వేదియప్పన్, బిజు లాల్, భగీరథి బిసోయ్, గింభల్ దిలిప్‌భాయ్ రగుభాయ్, ఎస్. సురేష్ మాల్టో, దేబాషిష్ హెబ్రోమ్, అజయ్ బర్లో, మెలిటెక్, శ్రీమతి. డా. ఎల్. విల్సెట్ క్రిస్

## మాల్డా

### హరమోహన్ ప్రభుదాస్ నాయక్ & కుమారి సుసమా పానీ

శీతల్‌పూర్ మరియు నాగ్రాం ప్రాంతాలలో ఆరాధన సేవలు పునఃప్రారంభించబడ్డాయి. చాలా మంది కొత్త వ్యక్తులు ఈ ఆరాధన సేవలకు హాజరు కావడం ప్రారంభించారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్టో ప్రజా సమూహం మధ్య సువార్తకు అనుకూల పరిస్థితులను బట్టి. మిషనరీలు, స్థానిక సువార్తికులు మరియు స్వచ్ఛంద సేవకులకు దైవిక రక్షణ మరియు ప్రయాణాలలో భద్రత కొరకు.

సిత్తల్‌పూర్ గ్రామంలోని విశ్వాసులు సాక్ష్య జీవితాలను గడపడానికి మరియు పశ్చిమ బెంగాల్‌లోని సుడానీ, కేలారి, సూరియేల్ మరియు ఇతర గ్రామాలలో నివసిస్తున్న అనేక మంది మాల్టో ప్రజలను ప్రభువు వైపు నడిపించడానికి. సునిరాం, సుక్కు మరియు లోడిలా కుటుంబాలు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. అరిత బహారీ వేళ్లలోని కణితి నుండి మరియు పుధిన్ బహారీ మోకాలి నొప్పి నుండి స్వస్థత కోసం.

## గంగారాంపూర్

### దిహే జేమ్స్ & చరణి

16 గ్రామాలలో సువార్త సమావేశాలను విజయవంతంగా నిర్వహించడానికి, 7 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించడానికి మరియు కొత్త విశ్వాసుల కోసం సమావేశాన్ని నిర్వహించడానికి దేవుడు సహాయం చేశాడు. పాల్టన్ సైరన్ తన మద్యపాన అలవాట్ల కారణంగా తరచుగా తన భార్యతో గొడవ పడేవాడు. చర్చి విశ్వాసుల ప్రార్థనల ద్వారా అతను ఇప్పుడు తన కుటుంబంతో శాంతియుతంగా జీవిస్తున్నాడు.

రాబోయే సమావేశాలన్నీ అడ్డంకులు లేకుండా జరగాలని. ప్రజల హృదయాల్లో దేవుడు పనిచేయాలని. విశ్వాసులు ఈ సమావేశాలలో ఆసక్తిగా పాల్గొనాలని. మన విశ్వాసులు మరియు పెద్దలు ఆధ్యాత్మిక మరియు సాక్ష్య జీవితాన్ని గడపాలని ప్రార్థించండి.

## పరమ వైద్యుడు

టపుకర ఫీల్డ్‌లో ఉన్న లావెండర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ పిచ్చివాడిగా ప్రవర్తిస్తుండగా చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. కానీ ఏ మందులూ అతన్ని నయం చేయలేవని వైద్యులు చెప్పడంతో అతన్ని ఇంటికి తీసుకువచ్చారు. మా విశ్వాసి సీమ మిషనరీని ఈశ్వర్ కోసం ప్రార్థించమని మరియు నిరుత్సాహంతో ఉన్న కుటుంబానికి శుభవార్త పంచుకోవాలని ఆహ్వానించారు. మా మిషనరీ అతని ఇంటికి వెళ్లి ప్రార్థించినప్పుడు, అతను వెంటనే కోలుకున్నాడు. ప్రభువు మహిమపరచబడును గాక !

## మే 16 శుక్రవారం

### పుట్టిన రోజు

ఎబినేజర్. జి. సామ్, డి. విల్సన్, శ్రీమతి స్నిగ్ధ ఎం. దేవి జీవన్ రంజన్, శ్రీమతి క్రిష్టీ జయంతి సతీష్ కుమార్

## కరండిగై

### కైతెఇగిన్వైఫే & మెలోడీ

సువార్త ప్రకటనలో దేవుని సహాయాన్ని బట్టి మరియు రాత్రి ప్రార్థన సమావేశాలను నిర్వహించినందుకు. ప్రార్థనల ద్వారా శరీర నొప్పులు మరియు వాపుల నుండి అద్భుతమైన స్వస్థతను పొందిన మన విశ్వాసి పట్టాయు టుడు. విశ్వాసులు చేసిన అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ సాగు పనులను బట్టి.

జరగనున్న పరిచర్య కార్యక్రమాల కొరకు. దేవుని నుండి వైదొలిగిన హోపాన్ హన్స్డా మరియు సిపు పాస్కి కుటుంబాలు తిరిగి విశ్వాసంలోకి రావాలని. మిషనరీ పనిని వ్యతిరేకించే వారి హృదయాల్లో మార్పు కొరకు. ఉల్కుట్ మరియు సత్నికుట్ గ్రామాలలో ఆదివారం ఆరాధన త్వరగా ప్రారంభం కావాలని. క్రైస్తవులు తమ విశ్వాసం కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలలో స్థిరంగా ఉండునట్లు. శారీరక బలహీనత కారణంగా నడవలేని సుదీప్ ముర్ముసు దేవుడు అద్భుతంగా స్వస్థపరచాలని. ప్రభువు మరింత మంది స్థానిక సువార్తికులను లేవనెత్తాలని.

## బాలూర్ఘాట్

### కింగ్స్లీ లివింగ్స్టన్ & డెల్ఫిన్

బహిరంగ పరిచర్యలో ఉత్సాహంగా పనిచేస్తున్న మిలన్ ముర్ము. యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన కొద్దిమందిని బట్టి. తమ పొరుగువారి రక్షణ మరియు శాంతి కోసం శ్రద్ధగా ప్రార్థిస్తున్న విశ్వాసులు. విశ్వాసులందరూ సమావేశమై దేవుణ్ణి ఆరాధించడానికి చర్చి నిర్మాణానికి భూమిని కానుకగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన పోన్‌హాట్ గ్రామానికి చెందిన విశ్వాసిని బట్టి. దేవుడు అమోల్ కిస్కును అధిక రక్తపోటు నుండి, కజోలి సోరెన్‌ను ఫంగస్ వ్యాధి నుండి, సరోజిని తల మరియు చెవి నొప్పి నుండి, సుమిత టుడును లో బిపి నుండి స్వస్థపరిచాడు.

ఈ ఆర్థిక సంవత్సరంలో పరిచర్య మంచి ఫలితాన్ని ఇవ్వాలని. అనేక గ్రామాలతో కూడిన ఈ పంచాయతీలో దేవుని ప్రేమను ప్రకటించడానికి. అనేక మంది ప్రజలు రక్షణను పొందాలని. పక్షవాతం నుండి సైమన్ మార్టికి, చర్మ వ్యాధి నుండి జోహన్ ముర్ముకు, టైఫాయిడ్ మరియు కామెర్లు నుండి అరోతి మరియు సుసానాకు స్వస్థత కొరకు. టైఫాయిడ్ నుండి రూపా హెమ్బ్రోమ్‌కు స్వస్థత కొరకు. అలో ముర్ము దురాత్మ నుండి విముక్తి పొందాలని. మన విశ్వాసుల పిల్లలు ఆదివారం సేవలు, ఆదివారం తరగతులు మరియు బైబిల్ అధ్యయనంలో తప్పకుండా పాల్గొనాలని. జరగనున్న పరిచర్య కార్యక్రమాల కొరకు.

మే
17
శనివారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఉజ్వల్ మగీ ఎస్తేర్ థామస్. ఎస్.కె., శ్రీమతి వసంతి జెబకుమార్, అసిర్. టి.వై.పి., శ్రీమతి జ్ఞాన జెబ షీలా డానియేల్ అరుల్‌మణి, ముధవత్తు రాజు నాయక్

## రాణిగంజ్

### ధృబరాజ్ బెబర్తా & పుష్పాంజలి

హసిమాసి గ్రామానికి చెందిన ఎలినా ముర్ము మరియు సత్కేరా గ్రామానికి చెందిన ముంగ్లిసోరెన్ విరేచనాల నుండి స్వస్థపరిచాడు. దేవుడు 8 కొత్త గ్రామాలలో ఎటువంటి ఆటంకాలు లేకుండా 14 రాత్రి ఆరాధన సేవలను నిర్వహించడానికి సహాయం చేశారు. జీసస్ ఫిల్మ్ 2 కొత్త ప్రదేశాలలో ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రదర్శించబడింది. చర్చి సేవలలో పాల్గొనని సునిరాం టుడు కుటుంబం ఇప్పుడు చర్చి ప్రార్థనల తర్వాత చర్చికి తిరిగి వచ్చింది. నిర్వహించిన ఉపవాస ప్రార్థనకు ఇష్టపూర్వకంగా హాజరు కావడానికి దేవుడు చాలామంది యువతను నడిపించాడ. అందరి ఇళ్లను సందర్శిస్తున్న మరియు ఈ లెంట్ రోజుల్లో ఉపవాసం మరియు ప్రార్థనలు చేస్తున్న మన విశ్వాసులను బట్టి. రాణిగంజ్ మైదానంలో నిర్వహించిన ప్రాంతీయ మేళాను బట్టి మరియు అనేక మంది పాల్గొని ఆశీర్వదించబడ్డారు. మేళా నిర్వహించడానికి ఫుట్‌బాల్ మైదానానికి అనుమతి మంజూరు చేసిన అధికారులు.

రాబోయే సమావేశాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా జరగాలని. ఉన్నత విద్యకు సంబంధించి పరీక్షలకు హాజరయ్యే విశ్వాసుల పిల్లలు మంచి ఫలితాలు సాధించాలని. కాండోర్ గ్రామ నాయకులు దేవుని ప్రేమతో హత్తుకోబడాలి. స్థానిక సువార్తికులకు దేవుడు మంచి ఆరోగ్యాన్నిచ్చునట్లు. విశ్వాసులు సువార్త ప్రచారంలో ఆసక్తిగా పాల్గొనాలని. విశ్వాసాన్ని విడిచిపెట్టిన ప్రజలు పునరుద్ధరించబడాలని. యువకులు మరియు పెద్దలు ఆరాధన మరియు ఆదివారం సేవలలో తప్పకుండా పాల్గొనాలని.

## ఒక మాంత్రికుడి ప్రయాణం

ఒరిస్సాలోని జాషిపూర్‌లోని బుడిగౌన్ గ్రామంలో ఒకప్పుడు శక్తివంతమైన మాంత్రికుడైన కందాయ్-భూతవైద్యం మరియు వైద్యం చేసే పద్ధతులకు ప్రసిద్ధి చెందాడు, ఇందులో త్యాగాలు చేసే ఆచారాలు ఉన్నాయి. అయితే, ఎవరూ నయం చేయలేని తెలియని వ్యాధితో అతను అనారోగ్యానికి గురైనప్పుడు , సహాయం కోసం సియాలినై గ్రామంలోని క్రైస్తవులను ఆశ్రయించగా విశ్వాసుల అతని కొరకు ప్రార్థించగా స్వస్థత పొందాడు. కేవలం ఒక వారంలోనే, అతను పూర్తిగా స్వస్థత పొందాడు. ఫలితంగా, అతను యేసుక్రీస్తును తన రక్షకుడిగా అంగీకరించాడు. ఇప్పుడు కందాయ్ తన గ్రామానికి సువార్తను ప్రకటించడం ప్రారంభించాడు. అతని కొత్త విశ్వాసానికి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అతని మతమార్పిడితో ఆగ్రహించిన గ్రామస్తులు అతన్ని కొట్టారు, అతనికి నీటి సరఫరాను నిలిపివేశారు మరియు అతన్ని ఒక సంచిలో కట్టి నదిలో పడవేసి చంపడానికి కూడా ప్రయత్నించారు. సహాయం కోరినప్పటికీ స్థానిక పోలీసులు కూడా జోక్యం చేసుకోలేదు. జిల్లా డిప్యూటీ కలెక్టర్ విశ్వాసుల ప్రార్థనలకు స్పందించడంతో హింస ఆగిపోయింది. దేవునికే మహిమ !

## మే 18 ఆదివారం

### పుట్టిన రోజు

రాజమ్మల్ జాన్సన్, శ్రీమతి ఎలిజబెత్ సోలోమోన్ జ్ఞానశేఖర్, కొంకణి చంద్రికాబెన్ ఛగన్‌భాయ్, ఆర్. స్టీఫెన్, శ్రీమతి పార్‌సెల్వి ఫెలిక్స్ కమలియేల్, శ్రీమతి రితాలంజలి కరాడ హముయేల్ లిమ్మా, ఎం. ముత్తు కుమార్, గవిట్ రాకేష్ రతిలాల్, శ్రీమతి షీబా వెంకటేష్ వడ్డర్, శ్రీమతి ఛింగ్ ఖాన్ మవి తాంగ్‌వాన్‌సాంగ్, శ్రీమతి ఝాన్సీ రాణి యువనేష్

## పకువాహాట్

### రామకృష్ణ & అంజలి దేవి బంటుమిల్లి

విశ్వాసి మరియం టుడు భర్త పని కోసం బెంగళూరుకు వలస వెళ్లి, జ్ఞాపకశక్తిని కోల్పోయి, తోటి కార్మికుల నుండి విడిపోయి, తప్పిపోయినప్పుడు హృదయపూర్వక ప్రార్థనల తర్వాత కనుగొనబడి సురక్షితంగా తిరిగి వచ్చాడు. నరేష్ కుటుంబం అప్పుల నుండి విడుదల పొందింది. సుశీల పెస్రా, విశ్వనాథ్ టుడు మరియు రాజన్ ముర్ములను శారీరక రుగ్మతల నుండి దేవుడు స్వస్థపరిచాడు. వారి విశ్వాసం కారణంగా కుట్కు గ్రామం నుండి బహిష్కరించబడినప్పటికీ విశ్వాసంలో దృఢంగా ఉన్న సునీల్ మరాండి మరియు అతనికి కుటుంబాన్ని బట్టి.

నీందంగా మరియు సిల్తానీ ప్రాంతాలలో చర్చిలు నిర్మించడానికి సరైన స్థలం కొరకు. విశ్వంత్ టుడు మరియు కరుహస్త క్రమం తప్పకుండా చర్చి సేవలలో పాల్గొనడానికి. పెద్దలకు విద్య త్వరలో ప్రారంభం కావడానికి. మాణిక్‌పూర్ చర్చికి చెందిన కోమలి హస్త పక్షవాతం నుండి స్వస్థత పొందటానికి. మాల్టోపాడ, పడటియా మరియు గోపాల్‌పూర్ వంటి ఆరాధన సమూహాలు చర్చిలుగా ఎదగడానికి. తన కుటుంబాన్ని కానుకలు ఇవ్వకుండా అడ్డగిస్తున్న సుజోన్ హెమ్బ్రోమ్ కోసం, పశ్చాత్తాపపడి రక్షణ పొందునట్లు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న అబద్ధ ప్రవక్తల నుండి దేవుడు విశ్వాసులను రక్షించడానికి. సిల్తానీ ప్రాంతానికి చెందిన ఫిలిప్ మరియు మాలిన్ టుడు వారి మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందటానికి మరియు ఈ ప్రాంత ప్రజలు దేవుని ప్రేమ ద్వారా రక్షణ పొందటానికి. దేవుడు చర్చిల నుండి అంకితభావంతో ఉన్న నాయకులను బయటకు తీసుకురావడానికి.

## దేవుడు మన ఆశ్రయం మరియు బలం

టప్పుకర ఫీల్డ్‌లోని లావెండర్ గ్రామంలో ఈశ్వర్ కోసం ప్రార్థన చేసి ఇంటికి తిరిగి వస్తుండగా, మిషనరీ మిటియాబాస్ గ్రామం గుండా వెళ్ళవలసి వచ్చింది. ఆ సమయంలో గ్రామంలోని గురుద్వారా కమిటీ సభ్యులు మా వెంట వచ్చారు మరియు మా మిషనరీని మరియు అతని భార్యను కొట్టారు. దేవుని దయవల్ల, వారు అక్కడి నుండి తప్పించుకుని ఇంటికి తిరిగి వచ్చారు. అప్పటి నుండి మన రాయ్ సిక్కు విశ్వాసులను బెదిరిస్తున్నారు. పాత విశ్వాసంలోకి తిరిగి రావడానికి ఒక నెల సమయం ఇచ్చారు. రెండు కుటుంబాలు తమ విశ్వాసం నుండి వెనక్కి తగ్గాయి. మన రాయ్ సిక్కు విశ్వాసుల భద్రత కోసం మరియు మన మిషనరీల భద్రత కోసం మనం ప్రార్థిస్తూనే ఉందాం!

మే 19 సోమవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి ఝాన్సీ బాలాజి. జి., హేమంత్ కుమార్ సబర్

# ఛత్తీస్‌ఘర్

## లుడెగ్

### కె కరుణాకరన్ & ఎలిజబెత్

స్త్రీ జననేంద్రియ సమస్యతో బాధపడుతున్న 16 ఏళ్ల అంజలికి స్వస్థతను బట్టి. 14 ఏళ్ల రోషిన్ మింజ్ చాలా నెలలుగా మాట్లాడలేకపోయింది, కానీ ఇప్పుడు ఆమె స్వస్థత పొంది మాట్లాడగల ుగుతోంది. నోగర్సాయి ప్రార్థనల కారణంగా ఆమె భూమిని విడిపించుకోవడానికి మరియు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభువు సహాయం చేశాడు. మన స్థానిక సువార్తికులు సంజయ్ ఎక్కా మరి యు అమృత వారు ప్రయాణిస్తున్న వాహనంలో ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు అద్భుతంగా రక్షించబడ్డారు.

కోకియాగర్ గ్రామానికి చెందిన జెయా రొమ్ము క్యాన్సర్ నుండి స్వస్థత కొరకు. పంజాబీ క్షీణిస్తున్న దృష్టిని తిరిగి పొందాలని. అనిష్, బసంతి, అమిత్ మరియు సంతోష్ కుటుంబాలకు ప్రభువు పిల్లలను అనగ్రహించునట్లు. మన విశ్వాసి జెంటోవర్ పక్షవాతం నుండి స్వస్థత పొందాలని.

# గుజరాత్

## అహ్వా పిపాల్వాడ

### విఘ్నేశ్వరన్ &ఏంజెలిన్ ఎం

కోక్లి గ్రామానికి చెందిన సుమన్ బెన్ కిడ్నీలో రాళ్ల సమస్య నుండి స్వస్థత పొందాడు. మల్కదేవ్ గ్రామంలోని కొత్త కుటుంబాలు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాయి. అభిషేక్ రోడ్డు ప్రమాదం నుండి అద్భుతమైన రక్షణ పొందాడు. 20 ఏళ్ల యువకుడు సంజయ్ బాయి దురాత్మ ప్రభావం నుండి మూడు రోజుల ప్రార్థనల ఫలితంగా విముక్తిని పొందాడు.

ఆడపిల్లల కోసం ఒక హోం అందుబాటులో లేకపోవడం వల్ల, వారి విద్యకు ఆటంకం కల ుగుతోంది. అహ్వా ఫీల్డ్‌లో త్వరలో ఒక బాలికల వైకా టుడు నిర్మించబడునట్లు. అమ్దావా గ్రామానికి చెందిన ఆనంది బెన్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందేందుకు. 8 ప్రదేశాలలో జరుగుతున్న చర్చి నిర్మాణం విజయవంతంగా పూర్తి కావడానికి. అహ్వా ఫీల్డ్‌లో చర్చి నిర్మాణం కోసం ప్రభువు ఒక భూమిని అందించాడు, కానీ ఆ ప్రాంతంలో ఒక ఆలయం నిర్మాణం కొనసాగుతున్నందున, చర్చి నిర్మాణానికి తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ పరిస్థితుల్లో ప్రభువు జోక్యం కొరకు మరియు ఇక్కడ గ్రామ ప్రజల రక్షణ కొరకు.

## మే 20 మంగళవారం

### పుట్టిన రోజు

స్టాన్లీ జార్జ్, శ్రీమతి ఎస్తేర్ ఎజకియా, శ్రీమతి జ్ఞానలిన్ సెల్వి విజిల సుందర్‌సింగ్, మరియో కిస్కు ఎస్. ఎలంగోవన్, ఆర్. ఎడ్వర్డ్ రాజదురై

## సిల్వాస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి పరిమళం

షైలి గ్రామానికి చెందిన టక్కులుబెన్ నడుపుతున్న హోటల్‌లో, గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎవరికి హాని జరగకుండా ప్రభువు రక్షించారు. పాము కాటుకు గురైన మన విశ్వాసులను ప్రభువు స్వస్థపరచడం కోసం. వెయ్యి గంటల ఉపవాస ప్రార్థన, యువజన శిబిరం, బహిరంగ విశ్వాస ఒప్పుకోలు కార్యక్రమం ఎటువంటి అడ్డంకులు లేకుండా జరిగాయి.

కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న నలీం, పక్షవాతంతో బాధపడుతున్న పావని బెన్ మరియు రాధే బెన్ కొరకు, నాడీ రుగ్మతతో బాధపడుతున్న కాకడు బెన్ స్వస్థత కోసం. విబిఎస్ , యువజన కార్యక్రమాల నిర్వహణ కోసం. పిల్లలు మరియు యువత ఎటువంటి అడ్డంకులు లేకుండా సమావేశాలకు హాజరగునట్లు. మాంధా బాయి, సోమల్ బాయి, సమర్బాస్ మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి పొందటానికి. 14 ఏళ్ల బాలిక ఎలిసా బెన్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందటానికి.

## మోటపొండా

### మార్కస్ మాల్టో & సారా మాల్టో

అన్ని చర్చి ఆరాధన సమూహాలు ఆదివారం సేవలు, యువజన శిబిరాలు, మహిళల సమావేశాలను ఎటువంటి అడ్డంకులు లేకుండా నిర్వహించ గలుగుతున్నాయి. పంట పండుగ ఆదివారాలను విశ్వాసులు ఆసక్తిగా జరుపుకున్నారు. కొంతమంది కొత్త వ్యక్తులు చర్చి ఆదివారం సేవలకు రావడం ప్రారంభించారు. నిర్వహించిన వివిధ సమావేశాల ఫలితంగా, ఇద్దరు యువకులు పూర్తికాల పరిచర్య కోసం తమ జీవితాలను అంకితం చేసుకున్నారు. విశ్వాసంలో వెనక్కి తగ్గిన కుటుంబాలను సందర్శించడానికి, వారిని ప్రోత్సహించడానికి ప్రభువు మాకు సహాయం చేశారు.

చర్చి సమావేశాలకు హాజరు కావడం ప్రారంభించిన కొత్తగా వచ్చినవారు తమ విశ్వాసంలో వృద్ధి చెందడానికి మరియు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. మన విశ్వాసుల యువ పిల్లలకు ప్రభువు మంచి క్రైస్తవ జీవిత భాగస్వాములను అనుగ్రహించడానికి. నిరుద్యోగంతో బాధపడుతున్న మన విశ్వాసులు మంచి పనిని కనుగొనగలిగేలా చేయడానికి. చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికులు సువార్త పరిచర్యలో ఉత్సాహంగా పాల్గొనడానికి.

## మే 21 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*

శ్రీమతి టి. విజయారణి అల్బిన్

## సూరత్

### మాధవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

అనేక కుటుంబ సమస్యల కారణంగా విడాకులకు దరఖాస్తు చేసుకునే దశలో ఉన్న సమీర్ బాయి-మోనిషా కుటుంబం ప్రార్థనల ద్వారా ఒకరితో ఒకరు రాజీ పడ్డారు. కుల్దీప్ రాయ్ మరియు మాధవరాయ్ ప్రమాదంలో చిక్కుకుని స్వల్ప గాయాలతో తప్పించబడ్డారు. దేవుని దయ ద్వారా విద్యుత్ షాక్ సమయంలో రక్షించబడిన పుష్పబెన్ మరియు దీపక్ బాయి. రక్తస్రావ వాంతులు మరియు టిబితో బాధపడుతున్న గుడియా అనుభవించిన స్వస్థతను బట్టి. విశ్వాసపాత్రమైన ప్రార్థనల కారణంగా వివిధ వ్యాధుల నుండి మన విశ్వాసులు స్వస్థత పొందుకున్నారు.

పింకీ బెన్ సురక్షిత ప్రసవం కొరకు. సంజయ్ బాయి మద్యవ్యసనం నుండి విముక్తి కోసం. రోహిత్ మరియు హన్సిహా చదువులో ఆసక్తి చూపడం కోసం. శరీరమంతా దురద నుండి గణేష్ బాయి స్వస్థత కోసం. ఊర్మిళ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది నుండి, సుజిత్ కాలు వాపు మరియు నొప్పి నుండి స్వస్థత కొరకు.

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

మహుదబరి మరియు కదమడి గ్రామాలలో చర్చిల నిర్మాణ పనులను ప్రారంభించడానికి దేవుడు సహాయాన్ని బట్టి. 7 నెలలుగా తల నొప్పితో బాధపడుతూ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందిన గజలిబెన్. దురాత్మబారి నుండి విముక్తి పొందిన కొత్త విశ్వాసి గీతాబెన్ కుటుంబం.

తన భర్త నుండి విడిపోయిన కొత్త విశ్వాసి రషీలాబెన్ తన భర్త కుమార్‌భాయ్‌తో సమాధానపడునట్లు మరియు ఇద్దరు పిల్లలు కొరకు. రీటాబెన్‌ను ఛాతీ నొప్పి మరియు తలనొప్పి నుండి, తుతిబెన్‌ను దృష్టి లోపం నుండి, రాగాబెన్‌ను రొమ్ము కణితి నుండి స్వస్థత కొరకు. యేసుక్రీస్తును అంగీకరించి బైబిల్ చదివినందుకు థోరాలిబెన్ భర్త ఆమెను శారీరకంగా వేధిస్తున్నందున అతనిలో పశ్చాత్తాపం కొరకు.

## మే 22 గురువారం

***పుట్టిన రోజు***

పి.టి. జయశేఖర్, సునీల్ డాటాకారా, బిపిన్ బిహారి ప్రధాన్

## నిజార్ & సెల్లాంబ

### యువనేష్ & ఝాన్సీ రాణి

దేవుని కృపతో ఏర్పడిన కొత్త ప్రార్థన సమూహాల ను బట్టి. విశ్వాసుల పిల్లలు తమ పరీక్షల ను బాగా రాయగలిగారు. చెవి నొప్పి నుండి బధునై స్వస్థతను బట్టి. మిషనరీలకు ప్రయాణాల సమయంలో ఆరోగ్యం, బలం మరియు రక్షణను అందించినందుకు.

విశ్వాసుల పిల్లలకు ఉన్నత విద్య అవకాశాలను దేవుడు అనుగ్రహించునట్లు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న అనిషాబెన్ మరియు మాదకద్రవ్యాలకు బానిసైన ముండియాబాయిని దేవుడు విడిపించాలని. రాబోయే విబిఎస్‌లో చాలామంది పిల్లలు పాల్గొని యేసుపై విశ్వాసం ఉంచాలని. రాబోయే మహిళా ఫెలోషిప్ సమావేశం ద్వారా మహిళలలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం.

## చోరంబా ఖాడోడ్

### పుష్పరాజ్ & జోతి నిర్మల

హెర్నియాతో బాధపడుతున్న అజిత్‌సింగ్‌భాయ్ ప్రార్థనల ద్వారా శస్త్రచికిత్స లేకుండానే పూర్తిగా స్వస్థత పొందారు. ప్రభువు నామ మహిమార్థం జాంగ్రావ్ చర్చి ప్రతిష్టావన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. చెరకును తీసుకెళ్తున్న వాహనం ప్రమాదానికి గురైనప్పుడు సుమన్‌బాయి మరియు కార్మికులెవరూ గాయపడకుండా ప్రభువు కాపాడారు.

మాట్లాడటంలో ఇబ్బంది పడుతున్న ఆయుష్ అనే చిన్నారి కోసం, దురాత్మ ప్రభావం నుండి సంగుబెన్ మరియు రంసిబాయి విడుదల కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న కనిబెన్ కోసం. స్త్రీ జననేంద్రియ సమస్యలతో బాధపడుతున్న హేమెన్సిబాయి కోసం. మరణించిన అరవిందబాయి కుటుంబ ఓదార్పు కోసం. విశ్వాసులను అడ్డుకునే వ్యక్తుల పశ్చాత్తాపం కోసం. కొత్త విశ్వాసులు ధైర్యంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకోవాలని.

# మహారాష్ట్ర

## చోప్డా

### వసావ భంగ్‌సింగ్ & యెమెన్‌బెన్

మన కొత్త విశ్వాసులైన సునీల్ మరియు బబిత ఆదర్శప్రాయమైన జీవితాల కారణంగా, వారి తల్లిదండ్రులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి ఎంతో ఆసక్తిని కనబరిచారు. ప్రార్థనల ద్వారా అజయ్ కాలులోని కురుపు నయమైంది. పిల్లల కోసం మూడు రోజుల విబిఎస్ నిర్వహించబడింది. రోహిత్ అనే యువకుడు పూర్తికాల పరిచర్యకు తనను తాను అంకితం చేసుకున్నాడు.

చొప్డా గ్రామంలో ఉన్న వ్యతిరేకత కారణంగా తాత్కాలికంగా ఆగిపోయిన ఆరాధన సేవ తిరిగి ప్రారంభించబడాలని. ఈ వేసవిలో నెలకొన్న వేడి వాతావరణ పరిస్థితుల నుండి పిల్లల ఆరోగ్యాన్ని ప్రభువు కాపాడాలని. కలంగి గ్రామానికి చెందిన రాకేష్ కుటుంబం యొక్క రక్షణ కొరకు

## మే 23 శుక్రవారం

### పుట్టిన రోజు

కన్నుసామి థామస్, ఎస్. విజయ్‌బాబు, ఎం. గోపికృష్ణన్, జె. ఎస్తేర్ నిషోని

## ఇగత్‌పురి

### నాగరాజ్ & తిలగవతి

చాలా సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతున్న అంబికావతి ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థత పొందింది. మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందిన కలు కంగుర్దేవ్. ప్రార్థన చేస్తున్నప్పుడు వారి అనారోగ్యం నుండి స్వస్థత పొందిన దమ్ని గ్రామానికి చెందిన జయ బాయి కుటుంబం. దమ్ని గ్రామ పెద్ద క్రైస్తవ ఆరాధన జరగకుండా నిరోధించడమే కాకుండా, ఆరాధనకు హాజరుకావద్దని విశ్వాసులను బెదిరించిన పరిస్థితుల నుండి ప్రభువు మమ్మల్ని విడిపించాడు. కరోల్ గ్రామానికి చెందిన లీలా విష్ణు కట్టెలు సేకరిస్తున్నప్పుడు మూడు తలల పామును ఎదుర్కొన్నప్పుడు ప్రభువు ఆమెకు రక్షణ కల్పించాడు.

అధిక రక్తపోటు మరియు మధుమేహంతో బాధపడుతున్న టకోగావ్ గ్రామానికి చెందిన నందా బాయి పూర్తిగా స్వస్థత పొందాలని. గొంతు వాపుతో బాధపడుతున్న కిషన్ మరియు మీరా స్వస్థత కొరకు. విషాదకరంగా ప్రాణాలు కోల్పోయిన విశ్వాసి కీర్తి భర్త మరియు పిల్లల ఓదార్పు కోసం. అంగీత కుటుంబం క్రీస్తులో రక్షణ పొందాలని. మన విశ్వాసుల పిల్లలకు ప్రభువు తగిన క్రైస్తవ జీవిత భాగస్వాములను అందించాలని. సంపత్ మరియు సోనాలి కుటుంబాలలో ఉన్న అపార్థాలు పరిష్కరించబడాలని. మోకాలికి గాయమైన సీత స్వస్థత పొందాలని.

## పెయింట్

### అలెక్స్ ప్రభు & ప్రియహెత్జీ

అరుణ్‌ను ఒక పెద్ద ప్రమాదం నుండి రక్షించినందుకు మరియు అతనికి కొత్త జీవితం ప్రసాదించినందుకు. అనేక మంది ప్రార్థనల ఫలితంగా నకోపాడ గ్రామానికి చెందిన షియామ్‌పై విజయవంతమైన ఎండోస్కోపిక్ చిన్న ప్రేగు శస్త్రచికిత్స జరిగింది. నల్షేత్ గ్రామానికి చెందిన కమలా బాయి మరియు సాక్షిని విషపూరిత పాము కాటు నుండి ప్రభువు రక్షించాడు.

వంగుల్గర్ గ్రామానికి చెందిన ఏడాది వయసున్న స్థవను మరియు పల్లవి మూర్ఛ వ్యాధితో నుండి స్వస్థత కొరకు. గర్భాశయంలో వాపుతో బాధపడుతున్న కల్పన, తలలో పుండ్లు ఉన్న సరళ, ఛాతీ నొప్పితో బాధపడుతున్న తారాబాయి, జ్వరంతో బాధపడుతున్న మనోహర్ కొరకు. అంజనా తన గత జీవిత భయాలను విడిచిపెట్టి, క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాలని. 15 సంవత్సరాలుగా తమ వివాహ జీవితంలో బిడ్డ కోసం ఎదురుచూస్తున్న శంకర్-పతిబాయి కుటుంబం కొరకు.

## మే 24
శనివారం

**పుట్టిన రోజు**

ఎస్. వెంకటమాణిక్యం అప్పదురై

# నెర్

## మూర్తి & భారతి

చాలామంది కొత్త వ్యక్తులు చర్చి సేవలకు హాజరవుతున్నారు. 5 ప్రదేశాలలో ఎటువంటి అడ్డంకులు లేకుండా గొలుసు ప్రార్థనలు మరియు రాత్రి ప్రార్థనలు నిర్వహించడానికి దేవుడు సహాయం చేశాడు. మహిళల సమావేశం మరియు పిల్లల తరగతులు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయి.

భిల్ సమాజంలోని ప్రజలందరూ యేసుక్రీస్తు గురించి తెలుసుకోవాలని. జీసస్ ఫిల్మ్ చూసిన వారు యేసుక్రీస్తు నిజమైన దేవుడని విశ్వసించాలని. వరాహు దాదా తన నిర్ధారణ కాని వ్యాధి నుండి పూర్తిగా స్వస్థత పొందాలని. జరగబోయే చర్చి కార్యక్రమాలన్నీ ఆశీర్వాదకరంగా ఉండాలని ప్రార్థిద్దాం.

# సుర్గాణ

## టి. మయిల్‌సామి & యేసుమణి

గత నెలలో సువార్త పరిచర్య ద్వారా దేవుడు కొత్త వ్యక్తులను ఇచ్చాడు. ప్రార్థనల ద్వారా, తమ విశ్వాసంలో వెనుకకు వెళ్ళిన వారు తిరిగి ఇప్పుడు చర్చి సేవలకు హాజరవుతున్నారు. ప్రారంభించబడిన కొత్త ఆరాధన సమూహాన్ని బట్టి. దేవుడు రోజినిని సాతాను బంధకాల నుండి విడిపించాడు.

కొత్తగా వచ్చేవారు చర్చి సేవలలో ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరం పాల్గొనేలా. విశ్వాసులు తమ విశ్వాసాన్ని ప్రకటించడంలో ఆటంకంగా ఉన్న సామాజిక వ్యతిరేకతను తొలగించేలా. సోమనాథ్-మంథ బాయి కుటుంబానికి సంతానం కొరకు.

# బోరాడి

## ఓంప్రకాష్ & సప్న

మహిళల సమావేశం, యువకుల సమావేశం, సత్సంగ్ సమావేశం మరియు ఉపవాస ప్రార్థన ప్రభువు నామ మహిమార్థం జరుగుతున్నాయి. ప్రమాదానికి గురై చిన్న గాయాలతో రక్షించబడిన మన విశ్వాసి ఆశారాం. వివిధ కార్యక్రమాలకు హాజరయ్యే కొత్త వ్యక్తుల కోసం మరియు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నవారి కోసం.

మూత్రపిండాల్లో రాళ్లతో బాధపడుతున్న సునీల్ బాయి, ఛాతీ నొప్పితో బాధపడుతున్న తరంసింగ్ బాయి, మధుమేహంతో బాధపడుతున్న దుషాబాయి, సుభిబాయి కొరకు. తలలో కణితితో బాధపడుతున్న మేనకాబాయి పూర్తి స్వస్థత కొరకు. పక్షవాతంతో బాధపడుతున్న కాంగిబాయి, సగుబాయి, సుక్లాల్ బాయి, మంగిల కొరకు. మాట్లాడే మరియు వినికిడి సామర్థ్యం కోల్పోయిన మీనాబాయి, దీపక్ మరియు బిందుబాయిలను దేవుడు స్వస్థపరచాలని. జెనుబాయి మరియు కవితాబాయి దుష్టశక్తుల నుండి విముక్తి పొందాలని.

మే 25 ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి ఫ్రీడా బేబి ఎడ్వర్డ్ సామ్, శ్రీమతి రాజారత్నం అబ్రహాం, శ్రీమతి క్రిస్టా రవి కుమార్, ఎ.ఆర్. కిన్లి, టి. జమ్మిలున్, విజయ్ కుమార్, శ్రీమతి షైలా కుప్పుస్వామి

## చాలిస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

బాటోంటా గ్రామంలో మూత్రపిండాల వాపు మరియు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న రెండు నెలల శిశువుకు, వైద్యులు శస్త్రచికిత్సను సిఫార్సు చేసినప్పటికీ మిషనరీ మరియు విశ్వాసులు సమావేశమై ప్రార్థన చేసినప్పుడు దేవుడు అతన్ని పరిపూర్ణంగా స్వస్థపరిచాడు. చర్మ ఇన్ఫెక్షన్ మరియు కాళ్ళ నొప్పితో బాధపడుతున్న జ్యోతి యాదవ్‌ను దేవుడు స్వస్థపరిచాడు. ప్రార్థన ద్వారా 5 ఏళ్ల కార్తీక్‌ను మూత్రపిండాల ఇన్ఫెక్షన్ నుండి స్వస్థపరిచినందుకు దేవుడిని స్తుతించండి.

అన్నవాహిక ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న లీలాభాయి, వివిధ వ్యాధులతో బాధపడుతున్న షోబాయిని, రుమాటిజంతో బాధపడుతున్న వత్సలాబాయి స్వస్థత కొరకు. ఒక సంవత్సరం వయసున్న పుతన్ నోటి పుండు నుండి స్వస్థత పొందాలని. నాగత్ మరియు ముకేట్ గ్రామాల నుండి పరిచర్యను వ్యతిరేకించే వారి కొరకు. సంజయ్ మార్షల్ దుష్టాత్మ నుండి విముక్తి పొందాలని.

## గడ్చందూర్

### పాల్ ఆల్బర్ట్ & రాణి జెస్సిలెట్

అగుర్కాడ గ్రామంలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించడానికి అనుమతి లభించింది. రాగేపల్లి మరియు నిరాల గ్రామస్తులు సువార్త ప్రకటనపై ఆసక్తి చూపుతున్నారు. 46 బైబిల్ తరగతులు, మేళాలు మరియు స్వస్థత సమావేశాలు అడ్డంకులు లేకుండా సజావుగా సాగినందుకు.

నూతన విశ్వాసి రాధాభాయి క్రీస్తులో ఎదుగునట్లు. సువార్తను వ్యతిరేకించే కామత్కుండ గ్రామస్తులు పశ్చాత్తాపపడి యేసు ప్రేమతో తాకబడాలని. శ్రీకాంత భవన్ మరియు గౌతమ్ కాళ్ళను దేవుడు బలోపేతం చేసి నడిచే సామర్థ్యాన్ని ప్రసాదించాలని. నిర్ధారణ కాని వ్యాధులతో బాధపడుతున్న కిషన్, జ్యోతి మరియు మంజుల స్వస్థత కొరకు.

## విడుదల చేయబడింది

కల్వా ఫీల్డ్‌లో ఉన్న సేజాపత్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల పార్వతి, తన తండ్రి అంత్యక్రియల సమయంలో ఆమె బంధువు  శవంపై ఉంచిన కొబ్బరికాయను తీసుకొని పార్వతికి ఇచ్చింది. అప్పటి నుండి, ఆమె ఆరు నెలలుగా అపవిత్రాత్మ పట్టి బాధపడుతూ మానసికంగా కలత చెందింది. అందువల్ల, ఆమె బంధువు మరియు మన విశ్వాసి ఫుల్లె ఆమెకు సువార్తను పంచుకుని, ఆమెను ఆరాధనకు తీసుకువచ్చాడు. మన విశ్వాసులందరూ ప్రార్థించినప్పుడు, ఆమె స్వేచ్ఛగా ఉండి ప్రార్థన చేయడం ప్రారంభించింది మరియు ఆమె యేసును అంగీకరించింది. హల్లెలూయా !

**మే**

**26**

**సోమవారం**

### పుట్టిన రోజు

శ్రీమతి సిసిల్లి జ్ఞానం రాజకుమారి అరుమైనాయగం, కె. బాబురాజ్, శ్రీమతి మైకేల్ జాన్ శామ్యుల్, శ్రీమతి జెబల విజయ్‌కుమార్, ఎస్. డానియేల్ రాజమణి, శ్రీమతి హెప్సి సెల్వం తవమణి, శ్రీమతి తుంబడ రసిలాబెన్ రాముభాయ్

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజ్యలక్ష్మి

భట్గార్పాడ మరియు వార్వేద్ గ్రామాలలో బహిరంగ పరిచర్యలు మరియు రాత్రి ప్రార్థనలు సజావుగా సాగడానికి దేవుడు సహాయం చేసాడు. ఒసెర్వీరా మరియు సారీ చర్చిలను ప్రార్థనా బృంద నాయకుడు సందర్శించి విశ్వాసుల ను ప్రోత్సహించాడు. విశ్వాసి కాకడుదేవాల్ సింగ్దాను భారీ ప్రమాదం నుండి అద్భుతంగా రక్షించినందుకు.

రాబోయే గోదావరి వేళా అవనరాలన్నీ తీర్చబడాలని. 14 సంవత్సరాలుగా పిల్లలు లేని గుండ దిలీప్-సునీత మరియు సంజన కుటుంబాలకు పిల్లలు కొరకు. బైబిల్ తరగతులు మరియు మహిళా ప్రార్థన సమూహాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని ప్రార్థిద్దాం.

## కర్ణాటక

## షిగ్గోన్

### నరేంద్ర కుమార్

గత ఒక సంవత్సరం నుండి కణితితో బాధ పడుతున్న ఫాతిమాకు ప్రార్థనల ద్వారా వైద్యం లభించింది. పుష్పకు చేతిలోని తిత్తి ప్రార్థనల ద్వారా అద్భుతంగా నయమైంది. మూత్రపిండాల వ్యాధితో ఆసుపత్రిలో చేరిన గిరిజమ్మ కోసం విశ్వాసులు ప్రార్థించినప్పుడు, ప్రభువు ఆమెకు పూర్తి స్వస్థతను అనుగ్రహించాడు.

క్రైస్తవులకు స్మశానవాటిక కోసం భూమిని కేటాయించడానికి స్థానిక నాయకులు, తహసిల్దార్ మరియు ఇతర ప్రభుత్వ అధికారుల హృదయాలను ప్రభువు కదిలించాలని. కొత్త విశ్వాసులు ప్రభువు పట్ల విశ్వాసం మరియు భక్తిలో ఎదగాలని. సాతాను బానిసత్వంలో మరి యు మాట్లాడలేని లేదా నడవలేని స్థితిలో ఉన్న మల్లవ విముక్తి కోసం.

## ముద్గొండ్

### కొంక గిరి బాబు &లూర్ద్ మేరీ

వాసకొప్ప, హనగుండ, మంజుకేరి మరియు పంగాపుర గ్రామాలలో ప్రకటించిన సువార్తను విన్న ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తును విశ్వసించాల నే ఆసక్తిని బట్టి.

గర్భస్రావం కారణంగా బిడ్డను కోల్పోయినందుకు దుఃఖిస్తున్న రేష్మ-సురేష్ దంపతులకు దైవిక ఓదార్పు కోసం. క్రమం తప్పకుండా చర్చికి హాజరవుతున్నప్పటికీ, తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి, భయాన్ని అధిగమించడానికి మరియు ప్రభువు తరపున నిలబడటానికి చాలా భయపడే 20 మంది వ్యక్తుల కోసం.

మే
27
మంగళవారం

*పుట్టిన రోజు*

పి. జోసఫ్ రాజ్, శ్రీమతి రెబెకల్ జ్ఞానం చార్లెస్ చెల్లకుమార్, శ్రీమతి అరుల్‌మేరి అన్బయ్య, ఎ. శామ్యుల్ జెబకుమార్, శ్రీమతి కె. మాయ సూసన్ సునీల్ మాథ్యూ, ఎలీషా ధైమి, ఆర్. డేవిడ్

## షిరాహట్టి

### ఆశా ప్రాప్త పాల్ & దీనా బాబోర్తా

విశ్వాసులు ఉపవాసముండి ప్రార్థించినప్పుడు, దేవుడు మంజులకు దుష్టశక్తుల బానిసత్వం నుండి విముక్తిని ప్రసాదించాడు. తన వివాహ జీవితంలో 4 సంవత్సరాలుగా వంధ్యత్వాన్ని అనుభవించిన లక్ష్మి ప్రార్థనలలో తీవ్రంగా ప్రభువును వెతికినప్పుడు, ప్రభువు ఆమెకు ఒక బిడ్డను ప్రసాదించాడు.

గత రెండు సంవత్సరాలుగా తప్పిపోయిన మా విశ్వాసి కుమారుడు ముత్తు సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని. మా విశ్వాసులు మౌనేష్, ప్రకాష్, మంజు, ధర్మ, రమేష్, దీప మరియు మంజు ప్రభువు పట్ల భయంతో నడిచే మంచి క్రైస్తవ జీవిత భాగస్వాములను పొందుకొనేటట్లు.

## గజేంద్రగడ

### లుబిన్ ముర్ము & సలోమి హన్స్‌డా

గత సంవత్సరం నుండి బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 10 ఏళ్ల చిన్నారి పార్థిబ ప్రార్థనలకు ప్రతిస్పందనగా స్వస్థత పొందింది. సువార్తకు వ్యతిరేకత ఉన్న ప్రాంతాలలో జీసస్ ఫిల్మ్‌ను బాహ్యంగా ప్రదర్శించగలిగాము.

కుర్బా, వాల్మీగి మరియు కొంజికోరి ప్రజా సమూహాలలో సువార్తను పంచుకోవడానికి తీసుకున్న ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని. థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న భరత్ పూర్తి స్వస్థత పొందాలని.

## హలియాల్

### తంగ్లాల్ జూ & నెమ్జావా

మన విశ్వాసి శోభా మారుతి తాలూకా కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించినందుకు. ఈశ్వరన్ రాత్రి తన ఇంటి నుండి బయటకు అడుగుపెట్టినప్పుడు, అతని కాళ్ళ మధ్య నుండి ఒక పాము వెళ్ళినప్పటికీ అతన్ని కాటు వేయలేదు.

నూతన విశ్వాసులు క్రీస్తులో ఎదుగునట్లు. అప్పుల ఊబిలో చిక్కుకున్న గీత కుటుంబానికి ప్రభువు ఒక మార్గాన్ని అందించడానికి. నూతన విశ్వాసి నామ్‌దేవ్ భార్యను సాతాను బానిసత్వం నుండి విడిపించడానికి. మంజుల, ప్రేమ మరియు పార్వతిలను ప్రభువు బిడ్డలతో ఆశీర్వదించడానికి. నంద్‌కట్ ప్రాంతంలో చర్చి నిర్మాణానికి మరియు నిర్మాణం ప్రారంభించడానికి తగిన భూమి కోసం.

మే 28 బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి జయసెల్వి మణిమారన్

## ముందర్గి

### సామ్యూల్ బెబర్తా

సువార్త పట్ల ఆసక్తి చూపే వాల్మికి ప్రజల సమూహాన్ని బట్టి. దేవుని కృపతో కోపాల్ ప్రాంతంలో సువార్తను ప్రకటించాము. సన్నదాసర్ సమాజానికి చెందిన దుర్గప్ప వివిధ శారీరక వ్యాధుల నుండి స్వస్థత పొందాడు. చర్చిలో ఆరాధన సేవలకు కొత్తగా వచ్చిన అనేక మంది.

పంజామి తన పంచాయతీ పెద్ద దృష్టిలో అనుగ్రహం పొందాలని, పేదల కోసం ప్రభుత్వ గృహనిర్మాణ ప్రాజెక్టు నుండి నిధులు మంజూరు చేయాలని, పంజామికి ఇల్లు కట్టాలని. దాదాపు మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న చట్టపరమైన కేసులో చిక్కుకున్న మా స్థానిక సువార్తికుడు సంతోష్ కోసం, కేసు ముగింపుకు దారితీసే అనుకూలమైన తీర్పును పొందాలని. జీసస్ ఫిల్మ్ మినిస్ట్రీకి ప్రభువు వివిధ వనరుల ను అందించాలని. మాగిర్షిన్ బెబర్తా తన మూత్రపిండాల వ్యాధికి స్వస్థత పొందాలని.

## నిడగుండి

### మంజ్యా నాయక్ ఎల్. & రత్న

గత రెండు సంవత్సరాలుగా శారీరక వ్యాధులతో బాధపడుతున్న నేత్రకు అద్భుత స్వస్థత లభించింది. 4 ఏళ్ల సరికా తలలోని కణితిని శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు.

రక్తహీనత కారణంగా ప్రతి నెలా రక్త మార్పిడి చేయించుకోవాల్సిన 15 ఏళ్ల శిల్ప ప్రభువు నుండి దయ మరియు స్వస్థత పొందాలని. ప్రణాళిక చేయబడిన పరిచర్య ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా జరగాలని, ఆధ్యాత్మిక ఆశీర్వాదానికి దారితీయాలని.

## యేసు పాదాలకు యొద్దకు తిరిగి రండి

ఉత్తరాఖండ్‌లోని దేవిపురా గ్రామానికి చెందిన చందూరి విశ్వాసంలో వెనక్కి తగ్గి తన పాత జీవితానికి వెళ్ళడమే కాకుండా ఇతర విశ్వాసుల ను కూడా అలాగే చేయమని బలవంతం చేస్తోంది. బంఖేడాలో ఆదివారం సేవలను నిలిపివేయాలని ఆమె పట్టుబడుతోంది. గ్రామంలో అకస్మాత్తుగా ఒకరోజు ఆమె సోదరి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరింది. ఆమె కాలులో సగం తొలగి ంచాలని డాక్టర్ చెప్పారు, కాబట్టి వారు శస్త్రచికిత్స ద్వారా సగం తొలగించారు. ఆమె తన గ్రామానికి తిరిగి వచ్చినప్పుడు, గ్రామస్తులందరూ తనకు వ్యతిరేకంగా తిరిగారని గ్రహించింది మరియు ఆమె వెనుకబడిన జీవితాన్ని గ్రహించి ఏడ్చింది, తన పాపాన్ని ఒప్పుకుంది మరియు తన విశ్వాసాన్ని పునరుద్ధరించింది. ఆమె తన సోదరి కోసం ప్రార్థన మద్దతు కోరింది.

మే 29 గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి షెకీనా కృపా రక్షణ బ్రరె, ఎస్. ఇమ్మానుయేల్

# ఆంధ్రప్రదేశ్

## పలమనేరు

### పాల్ కుప్పుసామి & శైల

గురుస్వామి మరియు అతని భార్యకు ప్రమాదం నుండి అద్భుతమైన రక్షణ కల్పించినందుకు. తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్న విశ్వాసులైన సామియా, మదుమట్టి, విక్కీ మరియు సర్వేశ్వరి. చాలా సంవత్సరాలుగా నడవలేకపోతున్న జయరాజ్ తన ప్రార్థనల ఫలితంగా ఇప్పుడు వాకింగ్ స్టిక్ సహాయంతో నడవగలుగుతున్నాడు.

గొంతులో కణితితో ఇబ్బంది పడుతున్న మన విశ్వాసి వెంకటలక్ష్మికి దైవిక స్వస్థత కోసం. బస్వరాజకందరగ గ్రామంలో చర్చి నిర్మాణానికి తగిన భూమిని సేకరించాలని. రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్న దియాకు స్వస్థత చేకూరాలని. చిత్తూరు ప్రాంతంలోని మా సంస్థ ఆధ్వర్యంలోని అన్ని చర్చిలకు స్థానిక పరిపాలన నుండి పట్టా పత్రం అందాలని. గత 6 నెలలుగా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయని గంగులమ్మ త్వరలో పెన్షన్ పొందగలగాలి. కాలిలో పగులుతో బాధపడుతున్న ఆమె మనవడు కోలుకోవాలని.

## కొత్తచెరువు

### దేశాయ్ దిలీప్ భాయ్ & రంధే లక్ష్మీబెన్ నవశు భాయ్

బహిరంగ పరిచర్య ద్వారా సువార్త ప్రకటించబడిన 3 కొత్త గ్రామాలు. సాయినగర్‌లో జరిగిన మహిళా సమావేశం ఒక ఆశీర్వాదంగా మారునట్లు. 2 గ్రామాలలో ఏర్పడిన కొత్త ఆరాధన బృందాలు. మూర్ఛ నుండి ఇమ్మాన్యుయేల్ పొందిన స్వస్థతను బట్టి. ఛాతీ నొప్పి నుండి అజయ్ పొందిన స్వస్థతను బట్టి. శరీర బలహీనత నుండి ఓపులమ్మ పొందిన స్వస్థతను బట్టి.

అజయ్ మరియు తనుజా అనే విశ్వాసులకు దేవుడు తగిన ఉద్యోగ అవకాశాలను ప్రసాదించాలని. శరీర బలహీనతతో బాధపడుతున్న ఇమ్మాన్యుయేల్ ఉపేంధర్ మరియు కాళ్ళ మరియు మోకాలి నొప్పితో బాధపడుతున్న మరియమ్మకు దేవుడు పూర్తి స్వస్థతను ప్రసాదించాలని. ముత్తైయలమ్మ మరియు శశికళలకు మంచి ఉద్యోగం లభించాలని మరియు తగిన జీవిత భాగస్వాములు కావాలని. క్రైస్తవ విశ్వాసాన్ని విడిచిపెట్టిన నరసింహ మరియు గంగాద్రి కుటుంబాలు తిరిగి విశ్వాసంలోకి రావాలని. ప్రభావతి తన జ్వరం నుండి స్వస్థత పొందాలని మరియు ఆమె కుటుంబ ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవాలని.

మే
30
శుక్రవారం

### పుట్టిన రోజు

శ్రీమతి మెర్లిన్ జనెత్ ఫ్రాంక్లిన్, శ్రీమతి గ్లాడీ బ్యూలా శామ్యూల్ జెబకుమార్, ఇశ్రాయేల్ నతానియేల్ ఎడ్వర్డ్. ఎస్., రూబెన్ రవి. ఎం., వచన్.ఎం.పి., శ్రీమతి అంజలి దేవి బంటుమిల్లి అగ్గిబడ, శ్రీమతి ఉషా యేసుబాబు

## సదుం

### అనిల్ మహలి & దిగుమర్తి ప్రశాంతి

మొదటిసారిగా సువార్త ప్రకటించబడిన మారుధివారిపల్లి, మోతవారిపల్లి, మదుతరపల్లి మరియు కంధలపల్లి గ్రామాలను బట్టి. దేవుని కృప వలన, వ్యక్తిగతంగా వ్యక్తులను సంప్రదించి సువార్త ప్రకటించబడింది. రాత్రంతా ప్రార్థనలు మరియు ఆదివారం సేవలలో చురుకుగా పాల్గొంటున్న దామలచెరువు విశ్వాసులను బట్టి. దేవుని కృప వలన ఆరోగ్యకరమైన మగబిడ్డను ప్రసవించిన రాంపురం గ్రామానికి చెందిన ఎన్రమ్మ.

ఎంబిఎ పూర్తి చేసిన కేమంత్రరాజు మంచి ఉద్యోగం పొందాలని. శ్రీకాంత్ తన మద్యవ్యసనం నుండి విముక్తి పొందాలని మరియు రక్షణ కొరకు. సుబ్రమణియన్, అమృత, సుగన్య, గురునాథన్, సౌమతి, విజయ్ కుమార్, యోకేష్, సంధిరమ్మ, అరుణ, శోభన, లోకనాథన్, ఓలమ్మ, కుమారి మరియు కిరిత ఎదుర్కొన్న వ్యతిరేకతలు తొలగిపోయి యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ప్రకటించడానికి. లక్ష్మి మరియు సోరుబ కుటుంబాలకు ప్రభువు పిల్లలను అనుగ్రహించాలని.

# తమిళనాడు

## వేటవలం

### బ్రైట్ జయకుమార్ & బ్యూలా

తంగరాజ్ పెరియ ఓలపాడి చర్చి సముదాయాన్ని సజావుగా నిర్వహిస్తున్నాడు. దేవుడు తంగరాజ్ మరియు క్రిష్ లకు సువార్త ప్రకటించే అవకాశాన్ని ఇచ్చాడు. కలయేసోరత్తూర్ మరియు పెరియ ఓలప్పడి చర్చిలలో జరిగే పిల్లల తరగతుల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శరణ్య మరియు ఆమె కుమారుడు లోకేష్‌ను వారి భయంకరమైన కలల నుండి మరియు దురాత్మ ప్రభావం నుండి దేవుడు విడిపించాడు. మరియు ఆమె భర్త అన్బరసు మద్యపానం నుండి విముక్తి పొంది కుటుంబంతో శాంతియుతంగా జీవిస్తున్నందుకు దేవుడిని స్తుతిద్దాం.

సండే స్కూల్‌కు ఉత్సాహంగా హాజరయ్యే పిల్లలు రక్షణ పొందాలని మరియు వారి కుటుంబాలు యేసు ప్రేమను తెలుసుకోవాలని. ఓలప్పడి గ్రామానికి చెందిన వేల్ మురుగన్ మద్యపానం నుండి విముక్తి పొందాలని మరియు రాహుల్‌కు తగిన జీవిత భాగస్వామి లభించాలని ప్రార్థిద్దాం.

## మే 31
శనివారం

### పుట్టిన రోజు

చంద్రన్.కె.వి., విజయన్.టి., శ్రీమతి శాంతని బర్ధన్ మనోజ్ కుమార్ పాని, శ్రీమతి స్వాతి శర్మ జగ్మోహన్ సింగ్, డి. అరుల్ అసిర్

## పావ్రి బైబిల్ అనువాదం

### జేన్ అమృత & కిరుబాయి

కీర్తనలు మరియు ఎస్తేరు పుస్తకాల అనువాద సంబంధిత పనిని విజయవంతంగా పూర్తి చేసినందుకు. దేవుని కృపతో నిర్గమకాండములోని 10 అధ్యాయాలు మరియు సామెతల పుస్తకం అనువాదాన్ని పూర్తి చేసినందుకు.

విబిఎస్ మరియు సండే స్కూల్ కోసం పావ్రి భాషలో పుస్తకాల అనువాదం కోసం మరియు దేవుని నుండి అవసరమైన జ్ఞానం మరియు కృప కోసం. అనువాద పనిలో పాల్గొన్న మిషనరీ తన కుడి చేతి నొప్పి నుండి ఉపశమనం పొందేందుకు అలాగే ఆమె గర్భాశయంలోని తిత్తులు నయం కావడానికి. విశ్వాసులందరూ ఆడియో బైబిల్‌ను స్వీకరించడానికి మరియు వారు దేవుని వాక్యాన్ని వింటూ మరింతగా నేర్చుకోవడానికి. పావ్రి భాషలో కొత్త నిబంధన అన్ని చర్చిలలో ప్రజలు చదవడానికి, పాటించడానికి మరియు దేవుని వాక్యం ప్రకారం జీవించడం నేర్చుకోవడానికి. మిషనరీ రెండవ కుమార్తె నలతం ఉన్నత విద్య కోసం.

## ఉపవాసం యొక్క శక్తి

మహారాష్ట్రలోని దర్గన్ ఫీల్డ్‌లోని గడికియా గ్రామానికి చెందిన కరుణ ఎంబిబిఎస్ పూర్తి చేసిన తర్వాత శాశ్వత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూస్తోంది. ఆమె కరోనా కాలంలో తాత్కాలిక ఉద్యోగంలో చేరింది. తరువాత ఆమె ప్రభుత్వ పరీక్షలు రాసి వాటిలో ఉత్తీర్ణురాలైంది. ఆ తర్వాత, కరుణ మరియు ఆమె కుటుంబం మొత్తం తొమ్మిది నెలలు ఉపవాసం ఉండి ప్రార్థించారు. తరువాత ఆమెను ఇంటర్వ్యూకి పిలిచారు, ప్రార్థనతో ఇంటర్వ్యూలో పాల్గొని విజయం సాధించారు మరియు మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాశ్వతంగా వైద్య అధికారిగా నియమించబడ్డారు. హల్లెలూయా!

## దేవుని మందిరం దోపిడీకి గురైంది

ఉత్తరప్రదేశ్‌లోని బర్హాన ఫీల్డ్‌లో వ్యతిరేకత కారణంగా మేఘనా చర్చి మూసివేయబడింది. అటువంటి పరిస్థితిలో, పంచాయతీ అధికారి రాణా (వ్యతిరేకి మరియు రాజకీయ నాయకుడు) మన స్థానిక సువార్తికుడు విజయకుమార్‌కు ఫోన్ చేసి మేఘనా చర్చి తాళం కోసం అడిగారు. ప్రభుత్వ గోశాల నిర్మాణానికి ఉపయోగించే నిర్మాణ సామగ్రిని నిల్వ చేయడానికి చర్చిని తెరవమని వారు అతనిని కోరారు. చర్చికి తాళం ఇవ్వడానికి అతను నిరాకరించినప్పుడు, వారు తాళం పగలగొట్టి అన్ని నిర్మాణ సామగ్రిని చర్చి లోపల ఉంచారు. ఈ దారుణమైన చర్యలో పాల్గొన్న ప్రతి అధికారి పశ్చాత్తాపపడి యేసును అంగీకరించాలని మనం ప్రార్థిద్దాం!

404



# సహో. డెన్సింగ్ & జాస్మిన్ కవిత రాణి కుటుంబం

సహో. డెన్సింగ్ 1979 ఏప్రిల్ 16వ తారీఖున శ్రీ రత్న రాజ్-శ్రీ గ్రేస్ దంపతులకు తమిళనాడు రాష్ట్ర తూతుక్కుడి జిల్లాలోని వెల్లలాన్ విల్లై అనే చిన్న గ్రామంలో జన్మించారు. భక్తి గల క్రైస్తవ దంపతులైన వీరు, డెన్సింగ్ ని క్రైస్తవ క్రమశిక్షణలో పెంచి పెద్ద చేశారు. చిన్నతనంలోనే క్రీస్తు కొరకు రక్తం చిందించిన అనేకమంది మిషనరీ గాధలు డెన్సింగ్ హృదయాన్ని లోతుగా తాకాయి. తాను సైతం క్రీస్తు కొరకు హతసాక్షిగా మారుతానని అతను తరచూ అంటూ ఉండేవాడు. అయితే అప్పటికి అతను రక్షణ పొందియుండలేదు. అందువలన అతని తల్లి, “ముందుగా నువ్వు రక్షణ అనుభవాన్ని పొందు, ఆ తర్వాత క్రీస్తు కొరకు హతసాక్షిగా మరణించడం గురించి మాట్లాడవచ్చు” అని జ్ఞానయుక్తంగా అతనికి హితబోధ చేసేది. పెరిగి పెద్దవాడవుతున్న కొద్ది అతను లోకాశలకు పాపానికి చేరువవుతూ, దేవునికి దూరమవ్వసాగాడు. అయితే, కొన్ని సంవత్సరాలకు తీవ్ర నిరాశలో కూరుకుపోయిన అతను ఒక రోజు క్రీస్తు సహాయం కోసం విలపించాడు. ఆ సమయంలో దేవుడు మత్తయి 11:28 లోని- “ప్రయాసపడి భారము మోసుకునుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును” అను వాక్యం ద్వారా దేవుడు అతనితో మాట్లాడగా అతను తన సమస్త పాపాలను క్రీస్తు రక్తంలో కడుగుకొని, పాపవిమోచన పొందాడు. దేవుని పిలుపుకు ప్రతిగా అతను తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించి, కర్ణాటక రాష్ట్రంలో 2 సంవత్సరాల మిషను పరిచర్య చేశాడు. సువార్త శక్తి ద్వారా అనేకుల జీవితాల్ని మారుస్తూ, వారికి సాక్షిగా నిలిచాడు. బైబిల్ బోధనలో సన్నద్ధం చేసుకుని పరిచర్య చేయడం నిమిత్తం, అతను 3 సంవత్సరాల వేదాంత విద్యను అభ్యసించాడు. డెన్సింగ్ 2010లో స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా బృందం (ఎఫ్ఎంపిబి) లో చేరారు.

సహోదరి జాస్మిన్ కవితా రాణి, న్యాయమూర్తి శ్రీ మారియప్పన్ దేవ ఆశీర్వాదం- ప్రొఫెసర్ శ్రీమతి జయ తమిళరసి దంపతులకు 1982 సెప్టెంబర్ 23 వ తారీఖున జన్మించారు. నోటి మాంద్యం కారణంగా, ఆమె చదువులో వెనుకబడి ఉండేవారు. దానితో పాఠశాల యాజమాన్యం వారు ఆమెను విద్యాభ్యాసం నుంచి విరమించుకోవలసినదిగా కోరినప్పుడు, ఆమె తాను ఎంతో పనికిరానిదానని తలుస్తూ 8వ తరగతిలోనే ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. ఆ సమయంలో ఆమెకు, “కుమారీ, నేను నిన్ను ఎంతో ప్రేమిస్తున్నాను, బైబిల్ని చదువు” అనే దేవుని స్వరం వినపడింది. ఆ సమయంలో ఆమెకు దర్శనరూపంగా కనపడిన నరకం, తనని తాను క్రీస్తుకు సమర్పించుకునేటట్లు చేసింది మరియు ఆమెలో విశ్వాసాన్ని ప్రజ్వలింపచేసింది. దేవుడు ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చివేయడంతో, ఆమె గొప్ప క్రీడాకారిణిగా మారి తమిళనాడు రాష్ట్ర హాకీ బృంద కెప్టెన్ గాను, జాతీయ హాకీ క్రీడాకారిణి గాను రాణించారు. ఆ తర్వాత దేవుని పిలుపుకు విధేయత చూపుతూ 2007వ సంవత్సరంలో ఎఫ్ఎంపిబిలో చేరి అస్సాంలోని మిషింగ్ తెగల మధ్య పరిచర్య చేశారు.

సహో. డెన్సింగ్-జాస్మిన్ వివాహం 2010 మే 15న జరిగింది. వివాహనంతరం దంపతులుగా మిషనరీ శిక్షణ తీసుకున్న వీరిని దేవుడు అస్సాం రాష్ట్రంలోని మజులీ ద్వీపంలో సంపూర్ణకాల పరిచర్యకు నడిపించారు. 6సంవత్సరాల పాటు వీరికి సొంత పిల్లలు లేకపోయినప్పటికీ, దేవుడు వందలాది మంది ఆత్మీయ పిల్లలతో వీరిని ఆశీర్వదించారు. ఆ తర్వాత దేవుడు, 2017 జూలై 7వ తారీఖున లీసా మిరాక్లిన్ అనే కుమార్తెతోను, 2017 అక్టోబర్ 12న లియా ప్రెయ్సిలిన్ అనే మరో కుమార్తెతోనూ ఆశీర్వదించారు. వీరి విశ్వాసాన్ని పరీక్షించడం కోసం లీసాకు లుకేమియా (రక్త క్యాన్సర్) వ్యాధి సోకింది. అయితే ప్రార్థనలు వైద్య సహాయంతో ఆమె అద్భుతంగా స్వస్థత పొందింది. ప్రస్తుతం ఈ బాలిక దేవునికి, ప్రార్థన శక్తికీ సజీవ సాక్షిగా నిలిచి దేవుని సన్నిధిలో జీవిస్తూ ఉంది. మీ ప్రార్థనలో ఈ కుటుంబాన్ని ఎత్తి పట్టుకోగలరు.

GO INTO ALL THE WORLD AND PREACH THE GOSPEL TO ALL CREATION

# friends missionary prayer band

Go or Send

## To tend the olive shoots- the second generation believers

# WANTED

## Teachers, Medical professionals



# WE ARE HIRING

**PASSIONATE AND QUALIFIED**

Teachers and Medical professionals

**School at Jharkhand (Pandeni)**

Mathematics / Science / History / PET

**School at Gujarat (Jhawda)**

Mathematics / Physics / Biology / Chemistry

**Hospital at Jharkhand**

Nurses / X-ray Technician / Pharmacist / Anaesthesiologist / Pediatrician


## WHY JOIN US?

- It is an opportunity to serve our Lord through your profession for a few years in your lifetime
- This is an investment for The Lord's Kingdom's sake in the life of young believers.
- An opportunity to transform communties by giving good education or medical services.

## WHO CAN APPLY

- A candidate who is bornagain and with a Missionary heart who are willing to stay on campus
- A candidate with good knowledge of the subject
- A candidate with a good communication skill in English

Join our team as we are involved in shaping the future of the children from the marginalised society!



**Salary for Teachers**

Any UG degree with BEd. - Rs.25000/-
Any PG degree with BEd - Rs. 27000/-

Send your Resume to the HRD **hrd@fmpb.org**

*For further details please contact:*
**FMPB,** 29, High School Road,
Ambattur, Chennai 53. 8073130527
☎ 044-26570404 / 26573353

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***